# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

*Ôèý${MæüÐéÆæÿ…, Ðèþ*Ça 30, 2001*

వాల్యూం -- **V** నంబరు -- **5**

శకసంవత్సరము - **1923,** చైత్రం **-9**

***FRIDAY, THE 30TH MARCH, 2001***

VOL-- V No. 5
**9 - CHAITRA , 1923 - S.E.**

**#**

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః ఇరవై తొమ్మిదవరోజు )
## శుక్రవారము, మార్చి 30, 2001
## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
5. అనుగత చట్ట నిర్మాణ సమితి నివేదిక సమర్పణ
6. 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
   గ్రాంట్ల కొరకు అభ్యర్థన
   అభ్యర్థన నెం. II – గవర్నరు, మంత్రి మండలి

అభ్యర్థన నెం. IV – ఎన్నికలు

అభ్యర్థన నెం. XI – ప్రధాన పరిపాలన

అభ్యర్థన నెం. LV – ఇనఫర్మేషన్ టెక్నాలజీ

అభ్యర్థన నెం. I – రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. XXVIII – సమాచారం, ప్రచారం

అభ్యర్థన నెం. LII – టూరిజం

7. సభా కార్యక్రమము
8. జీరో అవర్
9. 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXXIII - అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమం

అభ్యర్థన నెం. XXX - సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. XXXV - మహిళ, శిశు సంక్షేమం

అభ్యర్థన నెం. XXXI - గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. XXXIV - వికలాంగుల సంక్షేమం

అభ్యర్థన నెం. XXXII - వెనుకబడిన సంక్షేమం

అభ్యర్థన నెం. LI – శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం పర్యావరణములు

అభ్యర్థన నెం. XLVIII – చిన్నతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. XLIX – విద్యుచ్ఛక్తి, అభివృద్ధి

అభ్యర్థన నెం. XLIV – పెద్దతరహా నీటిపారుదల, మురుగు నీటిపారుదల, వరద నియంత్రణ

అభ్యర్థన నెం. XLVII – మధ్య తరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. V – రెవిన్యూ జిల్లా పరిపాలన

అభ్యర్థన నెం. VI – స్టాంపులు, రిజిస్ట్రేషన్

అభ్యర్థన నెం. XXXVI – ప్రకృతి వైపరిత్యాల కారణంగా సహాయం

అభ్యర్థన నెం. LIII – ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు

అభ్యర్థన నెం. VIII – వాణిజ్య పన్నుల నిర్వహణ

అభ్యర్థన నెం. VII – ఆబ్కారీ పరిపాలన

అభ్యర్థన నెం. XXXVII – మత సంబంధగదేవాదాయముల నిర్వహణ

అభ్యర్థన నెం. XVI – ఇంటర్మీడియట్ విద్య

అభ్యర్థన నెం. XVII – కళాశాల విద్య

అభ్యర్థన నెం. XVIII – ఉన్నత విద్య

అభ్యర్థన నెం. XX – క్రీడలు, కళలు, సంస్కృతి

అభ్యర్థన నెం. XV – పాఠశాల విద్య

అభ్యర్థన నెం. XIX – సాంకేతిక విద్య

అభ్యర్థన నెం. XII – హోం శాఖ

అభ్యర్థన నెం. XIII – జైళ్ల నిర్వహణ

అభ్యర్థన నెం. X – విత్తపాలన

అభ్యర్థన నెం. III – న్యాయపాలన
అభ్యర్థన నెం. XXIV – ప్రజారోగ్యం
అభ్యర్థన నెం. XXVI – పట్టణాభివృద్ధి
అభ్యర్థన నెం. XXVII – పురపాలన
అభ్యర్థన నెం. XLIV – పంచాయత్ రాజ్
అభ్యర్థన నెం. XLV – గ్రామీణాభివృద్ధి
అభ్యర్థన నెం. XXV – గృహనిర్మాణం
అభ్యర్థన నెం. XXI – వైద్యం, ఆరోగ్యం
అభ్యర్థన నెం. XXII – ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం
అభ్యర్థన నెం. XXIII – వైద్య విద్య
అభ్యర్థన నెం. L – పరిశ్రమలు
అభ్యర్థన నెం. LVI –ప్రభుత్వ రంగ సంస్థలు
అభ్యర్థన నెం. XXIX – కార్మిక , ఉపాధికల్పన
అభ్యర్థన నెం. II – గవర్నరు, మంత్రి మండలి
అభ్యర్థన నెం. IV – ఎన్నికలు
అభ్యర్థన నెం. XI – ప్రధాన పరిపాలన
అభ్యర్థన నెం. LV – ఇనఫర్మేషన్ టెక్నాలజీ
అభ్యర్థన నెం. I – రాష్ట్ర శాసన మండలి
అభ్యర్థన నెం. XXVIII – సమాచారం, ప్రచారం
అభ్యర్థన నెం. LII – టూరిజం

10. 2000 – 2002 సంవత్సరమునకు వ్యయపు అనుబంధ అంచనాలు
11. 1990 – 91 నుండి 1996 – 97 సంవత్సరములకు అధిక వ్యయపు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

## సభ కార్యక్రమము

## వాయిదా తీర్మానము అనుమతి గురించి

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) ః మేడమ్ స్పీకర్, ఈరోజు మేము ఎడ్జోర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం . అవినీతిపరులైన మంత్రుల మీద ఆరు మాసాలలో చర్యలు తీసుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రిగారే చెప్పారు. ఇప్పటికే నాలుగు మాసాలు గడిచిపోయింది, ఏమి చర్యలు తీసుకున్నారు? ఏమి చేశారు? ఆవిషయం గురించి చెప్పాలి .

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Dr. Y.S.Rajasekhar Reddy and others regarding rampant corruption by Ministers and some officials of the State Government has been dis-allowed.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు తమ తమ సీట్లలోంచి లేచి నిలబడ్డారు.)

డా .వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి (పులివెందల) ః స్పీకర్ మేడమ్, ఇది సాధారణ విషయం కాదు. అవినీతిపరులైన మంత్రులకు ఆరు నెలల సమయం ఇచ్చారు ముఖ్యమంత్రిగారు. ఇప్పటికే నాలుగు నెలలు పూర్తి అయింది. మళ్లీ ఆరు నెలలు ఎక్స్‌టెండ్ చేస్తున్నారా? లేకపోతే ఆరునెలల లోపు చర్యలు తీసుకుంటారా? ఇప్పటికి ఏమేరకు దండుకున్నారు? ఇంకా ఏమేరకు దండుకుంటారు, లిమిటేషన్స్ ఏమైనా వున్నాయా? దీనిపై ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి. శ్రీహరిగారు స్టేట్‌మెంటు ఇస్తారా? ఎవరో ఒకరు ఇవ్వాలి కదా, ఏదో ఒకటి కావాలి కదా . లేకపోతే ఆరు నెలల సమయం ఇవ్వలేదని చెప్పండి . మనం సమావేశాలకు సంబంధించి చివరి రెండు రోజుల్లో వున్నాం . ఏదో ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి. దానిపై ఈ సభలో చర్చ జరుగదు అంటే ఎలా?

MADAM SPEAKER: It has been dis-allowed.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా,'' అవినీతి మంత్రులకు ఆరు నెలల గడువు, ఇది ఒక మహామంత్రిగారి సామ్రాజ్యం, చీప్ లిక్కర్ వ్యాపారంలో సీమ మంత్రులు, ఎంఎల్‌ఏలు, కర్నూలు జిల్లాలో అక్రమంగా ఇసుక వ్యాపారం – ఒక మంత్రికి రూ.6లక్షలు, ప్రాణాలు బలి తీసుకున్న కల్తీ కల్లు – మంత్రుల, ఎంఎల్‌ఏ ల అండదండలు, దక్కిందే ఛాన్స్–దండుకుందాం,

ఎర్రచందనం స్మగ్లర్స్‌తో మంత్రి పద్దే కు సంబంధాలు, అవినీతి అధికారులకు మంత్రుల అండదండలు''  ఈవిధంగా అవినీతి గురించి పేపర్లలో వార్తలు వస్తున్నాయి.  వీటికి సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారు?

MADAM SPEAKER: It has been dis-allowed.  Let us go to Question Hour.

డా .వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః  అదిలాబాదుకు సంబంధించిన  భూమన్నగారు అవినీతిని బయటపెట్టి ఇబ్బందులపాలైన మంత్రి.   చెక్‌పోస్టుల్లో జరుగుతున్న అవినీతి గురించి చెప్పి ఇబ్బందులు పడుతున్నారు.  అవినీతి అధి కారులకు మంత్రుల అండదండలు వున్నాయని తెలుస్తోంది.  అప్పుడప్పుడు ముఖ్యమంత్రిగారు  'corrupt must be hanged'  అని చెబుతారు.  అవినీతి మంత్రులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.  ''సచివాలయం అవినీతికి సంస్కరణలు, దీనికి రీఫార్మ్స్ కావాలట,  నిలదీస్తే నీళ్ల నములుతున్న చిన్నసార్లు,  సి.ఎం . రియాక్షనే గాని యాక్షన్ వుండదు,  నెలవారీ అడ్వాన్సులకు చిట్టా తయారు,  సి.ఎస్.ఇంట్లో సి.ఎం . సెల్‌ఫోన్,  ఐఎఎస్ అవినీతిపరులు పది మంది –  కూర్చోబెట్టి జీతాలు ఇవ్వాలని  సర్కారు నిర్ణయం, ప్రశాసన్ నగర్‌లో శాసనాలు బేఖాతర్'' ఈవిధంగా అవినీతి గురించి దినపత్రికలలో కట్టలు కట్టలుగా వార్తలు వచ్చాయి.

SRI D. NAGENDER (Asifnagar) : Please allow half-an-hour discussion.  Today being the last but one day, you give us opportunity.

శ్రీ ఎస్. విజయరామరాజుః  మేడమ్, ఈవిషయానికి సంబంధించి మీరు ఒక రూలింగ్ ఇవ్వండి.

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా, దీని మీద డిస్‌కషన్ పెట్టండి.   అలా కాకపోతే ఒక పని చేద్దాం .  మా 90 మంది సభ్యులకు సంబంధించి స్పెషల్ మెన్షన్ కొరకు టైమ్ ఇస్తారు కదా, ఆ టైములో స్పెషల్ మెన్షన్స్‌కు బదులు అవినీతి మీద మాట్లాడుదాం, ఏదో ఒకటి చేయండి.

శ్రీ డి. నాగేందర్ః  మేడమ్, మాకు స్పెషల్ మెన్షన్ క్రింద ఇచ్చే టైము దాదాపు రెండు గంటలు వుంటుంది.  స్పెషల్ మెన్షన్స్‌కు బదులు ఈ అవినీతి మీద డిస్‌కస్ చేద్దాం .

MADAM SPEAKER: I will not allow.

డా .వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః  అధ్యక్షా, గ్రామాలలో  త్రాగడానికి మంచినీళ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వీళ్లేమో కోట్ల రూపాయలు దండుకుంటున్నారు.  అవినీతి మీద చర్చించడానికి ఎందుకు భయపడుతున్నారు మీరు?  ఒక సిబిఐ ఎంక్వైరీ వేయరు,  ఒక హౌస్ కమిటీ వేయరు,  జుడీషియల్ ఎంక్వైరీ అంటే ఆమడ దూరం పోతారు, వందల కోట్లు దండుకుంటున్నారు.  గ్రామాలలో మంచినీళ్లకు గతి లేదు.   ఈ సందర్భంలో ఏదో ఒకటి చేయాలి కదా.  సిబిఐ ఎంక్వైరీ అంటేనే ఆమడ దూరం పోతారు,  పారదర్శకత గురించి ఎప్పుడూ చెబుతారు కదా, మేము అడిగిన దానికి ఎందుకు బయపడుతున్నారు? ఇంతకంటె ఇంపార్టెంట్ ఇష్యూ ఏముంటుంది?  ప్రభుత్వ అవినీతి గురించి ప్రజలు తెలుసుకోవాలి కదా.  ప్రజలు చూస్తున్నారు, ఏమీ చెప్పకుండా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంటే ఎలా?

శ్రీ డి . నాగేందర్ః  అధ్యక్షా,  కేబినెట్‌లో ప్రముఖ పాత్ర వహిస్తున్న  ఒక మంత్రిగారు ఇచ్చిన సమాచారం ఇది(తన చేతిలో వున్న సీల్డ్ ప్యాకెట్‌ను చూపిస్తూ).   ఆయన ఇచ్చిన సమాచారం కరెక్ట్ అని అనుకుంటున్నాం, We have the highest regard for the Chair. We don't mind, if you feel that it is wrong. ఇందులో వాస్తవాలు లేవనుకుంటే Straight away you can throw it in dust-bin.

(INTERRUPTIONS)

Government is very particular about eradication of corruption.

MADAM SPEAKER: No.

SRI D.NAGENDER: CM is very keen to eradicate corruption. Please allow in this particular matter. What is wrong in it? If you dis-allow, then it is OK. But generally you say, 'you will come in another form'. At least you tell in what form we should come.
ఉ. 8.40

వాస్తవాలు లేవనుకుంటే straight away you can throw it into dustbin. We don't have any objection.

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) ః అధ్యక్షా, వారి మీద కూడా సిబిఐ ఎంక్వైరీ వేయండి.

శ్రీ డి.నాగేందర్ః చాలా ఇంపాంర్టెంట్ మంత్రిగారు ఇచ్చారు. వి ఆర్ ట్రయింగ్ అవర్ లెవెల్‌బెస్ట్. ఆ మంత్రి పేరు చెప్పమంటే చెబుతాను. If you allow me I will mention his name. You give me opportunity.

MADAM SPEAKER: I will not allow.

శ్రీ డి.నాగేందర్ః క్యాబినెట్‌లో ఉన్న మంత్రిగారు ఇచ్చారు. ఈ సమాచారం రాంగ్ అంటే వద్దు. మీ చాంబర్‌లో చూడండి. ఇది అథెనిటిక్ ఇన్ఫర్మేషన్. మంత్రులు లెటర్ హెడ్ మీద వ్రాసి ఉన్నాయి.

శ్రీ ఎస్. విజయ రామ రాజుః మేడమ్, అది సీల్డ్ కవర్.

SRI D. NAGENDER: You have to take us into confidence. మీరు మా రెస్క్యూకు రావాలి. మంత్రిది తప్పుంటే అతని మీద యాక్షన్ తీసుకోమనండి. ఇంత సమాచారం ఇస్తుంటే యాక్షన్ తీసుకోక పోతే ఎలా? If the Government has its own limitation, we don't mind to keep quiet.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్. Let us go to Question Hour.

(అంతరాయం)

SRI D.NAGENDER: We have no objection. That is, what I mean to say - మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కరప్షన్‌ను ఇరాడికేట్ చేయాలని చెబుతున్నారు. ఇది ఒక మంత్రిగారు ఇచ్చిన సమాచారం . మీ దృష్టికి తెస్తున్నాను. ఆ మంత్రి పేరుతో సహా చెబుతాను. This sort of information is not supposed to be given like this. He is a responsible Minister. He is not supposed to give like this.

MADAM SPEAKER: Please resume your seat. Let us go to Question Hour.

(అంతరాయం)

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డిః ఇది చాలా ఇంపార్టెంట్ మేడమ్. ఇంతకంటే ఇంకేమి కావాలి.

శ్రీ డి.నాగేందర్ః మేడమ్ మీరు చెప్పండి అవసరం లేదంటే కూర్చుంటాము. Still one more request. I want to submit these papers to you. If you are not satisfied, you can straight away throw into dustbin.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి.

SRI D. NAGENDER: Responsible persons are doing like this. You try to understand the situation.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర) ః మంత్రిగారిని బిల్ అయినా ఇంట్రడ్యూస్ చేయమని అయినా చెప్పండి. లీగలైజ్ చేద్దాము.

శ్రీ ఎస్. విజయరామ రాజుః కరప్షన్ మీద రూలింగ్ ఇవ్వండి.

డా. పి.శంకర్ రావు (షాద్‌నగర్) ః ఈ బిల్‌ను హోమ్ మినిస్టరు గారు ఇంట్రడ్యూస్ చేయాలి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః వి.ఎ.ఒను , అంగన్‌వాడీ వర్కర్స్‌ను రు.50లు లేదా, రు.100లు తింటే వారిని సస్పెండ్ చేస్తున్నారు.

SRI D. NAGENDER: I want to give some information against them.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః ప్రజలు తప్పుగా అర్థం చేసుకుంటారు మేడమ్.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మేడమ్, ఇప్పుడు ఇన్ని రకాలైన ఆరోపణలు వచ్చాయి. కొన్ని వందల ప్రెస్ కటింగ్స్ చూపించాము. మాకు పట్టలేదంటున్నారు. అవినీతిని లీగలైజ్ చేస్తున్నాము, చట్టబద్దత తీసుకొస్తామని చెప్పమనండి. ఒక బాధ్యత గల మంత్రి ఇన్ఫర్మేషన్ ఇచ్చాడు. ఆ ఇన్ఫర్మేషన్ కరెక్ట్ కాదని తేల్చండి.

శ్రీ డి.నాగేందర్ః మేడమ్ మీ ఇష్టం . మీ మీద గౌరవం ఉంది కాబట్టి కూర్చుంటాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: Question No. 241(2787 -S) is withdrawn at the request of the Member.

## ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సదుపాయాలు తగినంతగా లేకుండుట

Question No. 242(2787-P)

S/SRI ASADUDDIN OWAISI (Charminar) , SYED SAJJAD (Karwan) AND MUMTAZ AHMED (Yakutpura) : Will the Minister for Medical and Health be pleased to state:

a) whether it is a fact that the State Government employees and retired employees are put to lot of difficulties for claiming the medical reimbursement;

b) whether it is also a fact that the existing procedure of Medical reimbursement is cumbersome and most inconvenient involving multi steps process as a result the employees/retired employees are unable to avail the same; and

c) if so, whether the Government will consider to simplify the procedure and implement the rules and procedure followed by Central Government and other undertakings for State Government employees also giving identify certificate by employers and employee need not pay any amount and the Government Department will reimburse to the Hospitals?

MINISTER FOR HEALTH MEDICAL AND FAMILY WELFARE (Dr. S. ARUNA):

a) No. Madam.
b) No. Madam.
c) Does not arise.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister. What is the Budget allocation for providing medical facilities to the Government employees? What is the amount that is required for paying towards the pending medical reimbursement bills for Government employees? What is the present procedure for medical reimbursement for Government employees? Is it a fact that both private and corporate hospitals are refusing to admit the Government employees who are suffering from serious diseases like cardiac, kidney failure, neuro diseases for want of immediate payment? Is it also a fact that the claims of those who are undergoing catarat eye operation in LV Prasad Eye Hospital are not being considered by the Government on some pretext or other? Let the Hon'ble Minister give specific reply.

Dr. S.ARUNA: As per rule 7 of the *APIMA* Rules 1972, all the State Government employees, retired employees and their dependants are permitted to secure treatment in Government and private recognised hospitals within and outside the State. Before drawing the medical reimbursement claims, medical bills should be scrutinised by the Director of Medical Education as per the rules. Maximum ceiling was earlier about Rs.50,000/-. Since 2001 it was raised upto Rs.75,000/-.

As regards simplifying the procedure, the Government has issued orders in GO.Ms.No.373 Health Medical and Family Welfare Department dt. 22-10-2000 delegating the powers to the Superintendents of teaching hospitals. According to this GO, it is sufficient to get the bills counter-signed and scrutinised by the Superintendent of teaching hospital for reimbursement. The Director of Medical Education need not be consulted again in such cases. Government has also liberalised the scheme and issued orders in GO.Ms.No.16 Health Medical and Family Welfare Department, dt. 10-1-2001 permitting all the retired Government employees and their dependants to draw medical

reimbursement in the offices where they had last worked or where their pensionary benefits were settled.
ఉ. 8.50

The Director of Medical Education is receiving the medical bills for reimbursement on a large scale. As a result of this, the pressure to dispose off the pending bills is increasing on the Director of Medical Education. Now, twenty percent of additional staff of Director of Medical Education is presently entrusted with the work of attending to the scrutiny of medical reimbursement bills. Most of the bills received upto the month of January was being cleared. The bills received from the month of February onwards will be cleared in due course. The Hon'ble Member has asked as to whether the L.V.Prasad Eye Hospital was included in the list of reimbursement or not. I would like to inform him that L.V.Prasad Eye Hospital is also included and the employees are eligible for reimbursement.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I thank the Minister for giving reply to the questions posed by me. But she has forgotten to reply to the question of budgetary allocations made in the form of reimbursement for the operations undergone by the Government employees or retired Government employees. I want to know the amount allocated for reimbursement to the present and the retired employees.

Secondly, as far as retired Government employees are concerned there are lot of complaints that even the eligible reimbursement bills are not been paid or cleared. The Minister also knows about it, she has received many representations. What steps the Government is taking in this respect?

DR. S.ARUNA: I want to inform to the Hon'ble Member that no budget provision is required. All the eligible employees will get the reimbursement. During the year 1999-2000 we have spent roughly Rs.80-90 crores. There is no control over the expenditure, whoever is eligible they will get the reimbursement.

శ్రీ డి. నాగేందర్‌: మంత్రిగారు ఇచ్చిన సమాధానంతో కొంత సంతృప్తి పడినా, ఎలిజిబుల్ అయిన వారందరికీ ఇస్తామని అంటున్నారు. చిన్న సమాచారం అడుగుతున్నాను. డైరెక్టర్, మెడికల్ అండ్ హెల్త్‌కి 20. 3.2000న నేను రిప్రజంటేషన్ ఇచ్చాను. మంత్రిగారికి పర్సనల్‌గా కాపీ ఇచ్చాను. The medical assistance to a retired Government employee viz., B.Satyanarayana, Superintendent (Retd.), K.M.C., Warangal for undergoing treatment. As per the G.O., there is no limit. లిమిట్ లేదు. ఎలిజిబిలిటీ ఉన్న వారందరికీ ఇస్తామని అంటున్నారు. క్లియర్‌గా ఉంది. ట్రీట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. మంత్రిగారు లిమిట్ లేదు, అందరికీ ఇస్తామని అంటున్నారు. ఎన్నో రోజుల నుంచి పేషెంట్ వెయిట్ చేస్తున్నారు. అతను చనిపోయిన తరువాత ఇస్తారా? ఆ మాట చెప్పండి. నేను వారి కుటుంబ సభ్యులతో చెబుతాను. చనిపోయిన తరువాత ఆ డబ్బు ఇస్తారు, వాడుకోండి అని చెబుతాను. అధ్యక్షా, ఆ కాపీని మీ ద్వారా వారికి పంపుతున్నాను.

( రిప్రజంటేషన్ కాపీని పంపడం జరిగింది.)

ఇంకా ఇటువంటివి ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? రిటైర్డ్ ఎంప్లాయిస్ కోసం మెడికల్ ఫెసిలిటీస్ ఇవ్వడం కానీ, రియంబర్స్‌మెంట్ చెయ్యడం కానీ ఉంది. వారు నిజంగా ఇబ్బందిలో ఉండి, అనారోగ్యంతో బాధపడుతూ ఉంటేనే అడుగుతారు. అటువంటివి వీలైనంత త్వరలో క్లియర్ చేస్తే వారికి ఉపయోగంగా ఉంటుంది. సమయానికి ఇస్తే వారి కుటుంబాన్ని వారు ఆదుకునే వీలు ఉంటుంది. ఎన్ని ఫైల్స్ ఇటువంటివి పెండింగ్‌లో ఉన్నాయి? క్లియర్ చెయ్యడానికి ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మేడమ్, 2000-01 సంవత్సరం రేపటితో ముగుస్తుంది. ఇంత వరకూ ఎంత మందికి మెడికల్ ఫెసిలిటీస్, మెడికల్ రియంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించారు? ఎంత మొత్తాన్ని గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వైద్య

సదుపాయాల కోసం ఖర్చు చేశారు? ఎంత మందికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి వైద్య సదుపాయం కోసం సహాయం కావాలని తెల్ల కార్డులు గల వారు అప్లయ్ చేసుకున్నారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? దరఖాస్తు చేసుకున్న వారికి నిధులు విడుదల చెయ్యకపోవడం వల్ల ఎంత మంది చనిపోయారు? సి.ఎం రిలీఫ్ ఫండ్ నుండి దీని కోసం ఇస్తున్న దానిలో అవకతవకలు జరుగుతున్నవిషయం వాస్తవమా?

డా. ఎస్. అరుణః నాగేందర్‌గారు పర్టిక్యులర్ కేసు విషయం చెప్పారు. ఇవన్నీ కూడా డి.ఎం.ఇ ఆఫీస్‌లో సెలెక్ట్ చెయ్యడం జరుగుతుంది. కరెక్ట్‌గా ఉందా లేదా చూసి ఇస్తారు. ఇంకా రిలాక్సేషన్స్ కావాలంటే ప్రభుత్వం వద్దకు వస్తుంది. దీని వల్లకొంత డిలే అవుతోంది. వారు ఇచ్చిన కేసును తప్పకుండా చూస్తాను. రఘువీరా రెడ్డిగారు అడిగారు. జనవరి, ఫిబ్రవరి నెలల బిల్స్ అప్రూవల్‌లో ఉన్నాయి. 800 నుంచి 1000 బిల్స్  పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని క్లియర్ చేసేందుకు 20 శాతం అదనంగా సిబ్బందిని పెట్టాము. ఇంతకు ముందు నెలకు 300 బిల్స్ వరకూ వచ్చేవి. ప్రజలలో అవేర్‌నెస్ వచ్చి చాలా మంది రియంబర్స్‌మెంట్‌కు రావడం వల్ల రోజుకు 300 నుండి 400 వరకూ బిల్స్ వస్తున్నాయి.  తప్పకుండా త్వరలోనే క్లియర్ చేస్తాము.

డా. ఎస్. అరుణః నాగేందర్‌గారు పర్టిక్యులర్ కేసు విషయం చెప్పారు. ఇవన్నీ కూడా డి.ఎం.ఇ ఆఫీస్‌లో సెలెక్ట్ చెయ్యడం జరుగుతుంది. కరెక్ట్‌గా ఉందా లేదా చూసి ఇస్తారు. ఇంకా రిలాక్సేషన్స్ కావాలంటే ప్రభుత్వం వద్దకు వస్తుంది. దీని వల్లకొంత డిలే అవుతోంది. వారు ఇచ్చిన కేసును తప్పకుండా చూస్తాను. రఘువీరా రెడ్డిగారు అడిగారు. జనవరి, ఫిబ్రవరి నెలల బిల్స్ అప్రూవల్‌లో ఉన్నాయి. 800 నుంచి 1000 బిల్స్  పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని క్లియర్ చేసేందుకు 20 శాతం అదనంగా సిబ్బందిని పెట్టాము. ఇంతకు ముందు నెలకు 300 బిల్స్ వరకూ వచ్చేవి. ప్రజలలో అవేర్‌నెస్ వచ్చి చాలా మంది రియంబర్స్‌మెంట్‌కు రావడం వల్ల రోజుకు 300 నుండి 400 వరకూ బిల్స్ వస్తున్నాయి.  తప్పకుండా త్వరలోనే క్లియర్ చేస్తాము.

ఉ. 9.00

## ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థలో అవకతవకలు

ప్రశ్న నెం.243(2797–ఎం)

డా. ఎం.వి. మైసూరా రెడ్డి  (కమలాపురం) , శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) : గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)  అవినీతి నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో వ్రాత సామగ్రి, మొదలైన వాటిని కొనుగోలు చేయడంలో డిప్యూటీ కార్యదర్శి అయిన శ్రీ ఎం.ఏ.హెచ్. సుబ్రహ్మణ్యం పైన అవకతవకలకు పాల్పడినట్లు రిపోర్టు చేసిన మాట నిజమేనా?

ఆ)  అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. పుష్పలీల)

అ)  అవునండీ

ఆ)  అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ ఇచ్చిన తుది విచారణ నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాశిక విద్యాసంస్థలో ఉప కార్యదర్శి అయిన శ్రీ ఎం.ఏ.హెచ్. సుబ్రహ్మణ్యం ను సంస్థ ప్రధాన కార్యాలయం నుండి ప్రాధాన్యత లేని స్థానానికి బదిలీ చేసి, శిక్ష పడేలా శాఖాపరమైన చర్యను ప్రారంభించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాశిక విద్యాసంస్థల సంఘ కార్యదర్శికి ఆదేశాలను జారీ చెయ్యడం అయింది. ఆ ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల కార్యదర్శి, శ్రీ ఎం.ఏ.హెచ్. సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కార్యదర్శిని, రాష్ట్ర సంస్థ ప్రధాన కార్యస్థానం నుండి, హైదరాబాదులో సరూర్‌నగర్‌లో వున్న

వి.ఎం.హోంకు బదిలీ చేశారు. సదరు వ్యక్తిపై శాఖాపరమైన చర్యను ప్రారంభించడానికై, అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ నుండి అభియోగాల ముసాయిదా సూత్రాలను పంపవలసిందిగా అవి కోరడమైనది. అందవలసి ఉంది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిశీలించడం జరుగుతున్నది.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మేడమ్ స్పీకర్, ఇది ఎట్లా ఉందంటే ''అవినీతికి కాదేదీ అనర్హం'' అన్నట్లుగా ఉంది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో నోట్ బుక్స్, స్టేషనరీ వస్తువులు, ప్లేట్స్, ఉచిత భోజన సదుపాయం వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. పేద పిల్లలకు, నిమ్న జాతులు – ఎస్.సి ఎస్.టి, బి.సిలకు చెందిన పిల్లలు చదువుకోడానికి, వారు పైకి రావడానికి కృషి చెయ్యడం జరుగుతోంది. అటువంటి వారిని పైకి తీసుకురావాలని ఖర్చు చేస్తున్నారు. ఆ డబ్బును ఈ రకంగా దుర్వినియోగం చేస్తున్నారు. గతంలో వేలలో ఉండే అవినీతి ప్రస్తుతం వేలు పోయి కోట్లకు చేరుకుంది. మేము అంటే ఏదో వకాలత్ పుచ్చుకుని అంటున్నామని భావిస్తారు. మంత్రులే చెప్పాలి. మా పని ప్రతి దానికీ వకాల్తానే అవుతోంది. ఏదయినా ఒక ఆరోపణ వస్తే, దానిని ప్రభుత్వం విచారణ చెయ్యాలి. రు. 80 లక్షలు గోల్‌మాల్ అయిందని ఎ.సి.బి దర్యాప్తు చేసింది. దానిపై సమగ్రంగా చర్యలు తీసుకోవలసింది పోయి కంటి తుడుపుగా సమాధానం చెబుతున్నారు. ఆ అధికారి డెప్యుటేషన్ మీద ఉంటే హైదరాబాదుకు సరూర్‌నగర్‌కు పంపారు. ట్రాన్స్‌ఫర్ చెయ్యడం పనిష్‌మెంట్ అవుతుందా? ఇది న్యాయమా మీరు చెప్పండి. రు. 80 లక్షలు గోల్‌మాల్ చేస్తే కేవలం ట్రాన్స్‌ఫర్ చెయ్యడం ఏమిటి? ఎ.సి.బి రిపోర్టును మంత్రి గారు చూశారా, లేదా చెప్పమనండి. రిపోర్టులో క్లియర్‌గా వ్రాసి ఉంది. లాస్ట్ పేరా చూడండి. " In view of the evidence discussed above, there is sufficient evidence to include Sri Priyadarshi Das, I.A.S., Managing Director, A.P.S.T.C. and Sri D.R.Garg, I.A.S., Secretary, A.P.S.W.R.E.S. Therefore, it is requested to address the Government to include them as accused officers, other wise the case will become weak. " నేను వకాల్తా పుచ్చుకోలేదు. మంత్రులకే తెలియాలి. వారి గవర్నమెంట్. వారి క్రింద పని చేసే అధికారులు. పత్రికలలో బ్రహ్మాండంగా చెప్పారు పత్రికలలో.. యాక్షన్ తీసుకుంటున్నామని అన్నారు. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది. ఉప కార్యదర్శిని డెప్యుటేషన్ క్యాన్సిల్ చేసి మళ్లీ ఇక్కడకే పంపారు. ఇది చర్యా? ఇద్దరు ఐ.ఎ.ఎస్ అధికారుల విషయం ఏమిటి? వారి మీద క్రిమినల్ కేసు పెట్టారా? పెట్టకపోతే ఎందుకు పెట్టలేదు? వారి మీద ఎందుకు చర్య తీసుకోవడం లేదు?

శ్రీమతి కె. పుష్పలీలః గౌరవ సభ్యులు చెప్పారు. పూర్తి సమాచారం తీసుకుని ట్రాన్స్‌ఫర్ చేశాము అని చెప్పాను. ఎ.సి.బి రిపోర్టు పూర్తి పత్రాలు వచ్చిన తరువాత శాఖాపరమైన చర్య తీసుకోవాలని కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చాము. ఇంకా రాలేదు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః (చేతిలో రిపోర్టును చూపుతూ) మేడమ్, రిపోర్టు ఇది. దీనినేమయినా నేను ఫ్యాబ్రికేట్ చేశానా? ఇంత ఖచ్చితంగా రిపోర్ట్ ఉన్నా ప్రభుత్వం మాత్రం చర్య తీసుకోదు. డబ్బు ఇంతగా దుర్వినియోగం అవుతోంది. ఎ.సి.బి రిపోర్టు సభలో చాలా మంది చేతులలో ఉంది. మాకే వస్తే, మంత్రిగారు రాలేదు అంటే ఏమనాలి? పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగే విధంగా ఉంది. ఇదేం దుర్మార్గం? అవినీతి ఇంత బట్టబయలుగా కనిపిస్తోంది. గిరిజన, హరిజన విద్యార్థులకు పొట్టకొట్టడం న్యాయమా? రు. 80 లక్షల దుర్వినియోగం. ఒకటి కాదు రెండు కాదు.

శ్రీ ఎం. ధర్మారావు (హనుమకొండ) ః ఒకవైపున ప్రభుత్వం పారదర్శకత గురించి చెబుతూ ఉంటుంది. అవినీతి అధికారులను ఏ విధంగా రక్షిస్తున్నారు? ఎ.సి.బి రిపోర్టులో స్పష్టంగా ఉంది. కార్బన్ పేపర్ బండిల్ మార్కెట్‌లో మనం కొనుక్కోవాలంటే రు. 162 ధర ఉంటే, అదే లంచగొండి అధికారులు రు. 456కు కొనడం జరిగింది. పెన్సిల్ బండిల్ మామూలు ధర రు.62 అయితే, వీరు కొన్నది రు. 163 కు. ఈ రకంగా కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. పేద విద్యార్థులకు – దళితులు, వెనుక బడిన వారికి ప్రభుత్వం సేవ చెయ్యాలని కేటాయింపులు చేస్తే, కోట్లాది రూపాయలు ఈ రకంగా కొల్లగొడుతున్నారు. దీనిని ప్రభుత్వం పరోక్షంగా చూస్తూ కూర్చుంటే ఏమనలి? ఎ.సి.బి రిపోర్టు వచ్చిన తరువాత, ఆ అధికారిని

బదిలీ చేశామన్నారు. డిపార్ట్‌మెంట్‌లో జరిగిన అవినీతిని ప్రభుత్వం ఒప్పుకుంటున్నదా? అవినీతి వాస్తవమయితే ఏం చర్య తీసుకుంటున్నారు? కేవలం ట్రాన్స్‌ఫర్ చెయ్యడం పరిష్కారం కాదు. క్రిమినల్ కేసులు ఎందుకు ఈ రోజు వరకూ పెట్టలేదు? వెంటనే ఎందుకు సస్పెండ్ చెయ్యలేదు? ఈ రకంగా అవినీతి జరుగుతోందని అధ్యాపకులు ఉద్యమం చేసి, రోడ్డు మీదకు వస్తే, వారిని సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ విత్‌డ్రా చెయ్యాలని కోరితే, స్వయంగా ముఖ్యమంత్రిగారే రీఇన్‌స్టేట్ చెయ్యాలని ఆర్డర్ ఇస్తే, దానిని ప్రక్కకు పెట్టారు. ఎ.సి.బి, లోకాయుక్తకు ఉపసంహరించుకోవాలని, గవర్నమెంట్‌పరంగా జి.వ ఇష్యూ చెయ్యడం అన్నిటి కంటే దుర్మార్గం. టీచింగ్ ఫీల్డ్‌లో గల వారు న్యాయంగా అడగడానికి వస్తే, వారి మీద కేసు పెట్టడానికి చూస్తున్నట్లు ఉంది. వెంటనే బాధ్యులయిన అధికారులను సస్పెండ్ చెయ్యాలి. వారిపై క్రిమినల్ కేసులు పెడతారా?

ప్రభుత్వం పారదర్శకతను చూపాలి. సస్పెండ్ చేసి, కేసు పెట్టి, చర్య తీసుకోవాలి. పూర్తి నివేదిక వచ్చిన తరువాత శాసన సభలో పెడతారా?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : మేడమ్, తమరికి తెలుసు. చదువుల తల్లికి సంబంధించి దళిత విద్యార్థులకు ఇస్తున్న వస్తువులకు సంబంధించి, రు. 80 లక్షల వరకూ దుర్వినియోగం చేశారు. ఎ.సి.బి వారు చాలా క్లియర్‌గా రిపోర్టు ఇచ్చారు. చివరి వాక్యం చూడండి. " The explanations of A.Os., is inconsistent and not convincing. As such the explanation of A.Os., have been rejected. " గవర్నమెంట్ రిపోర్టు రిసీవ్ చేసుకుంది. సంబంధితులను సస్పెండ్ చేశారా? దీనిని బయట పెట్టిన వారిని సస్పెండ్ చేశారు. డబ్బు తిన్న వారిని ఎందుకు సస్పెండ్ చెయ్యలేదు? మెటీరియల్ సప్లయ్ చేసిన వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. అసలు దొంగ స్వతంత్రంగా తిరుగుతున్నారు. సమాచారం ఇచ్చారనే అనుమానంతో ముగ్గురు, నలుగురు ఎంప్లాయిస్‌ను తీసివేశారు. మంత్రిగారు చెబితే, సంబంధిత సెక్రెటరీగారు అసలు ఒప్పుకోలేదు. ఈ విధంగా ఉంది. దిక్కు లేని పిల్లలు, దళిత వర్గాల వారు. వారికి గాను రెసిడెన్షియల్ స్కూల్ పెట్టిన తరువాత అందులో కూడా తిన్నారు అంటే ఇంత కంటే నీతి మాలిన చర్య ఇంకేముంటుంది? వెంటనే సస్పెండ్ చెయ్యాలి. కేవలం ట్రాన్స్‌ఫర్ చెయ్యడం ఏమిటి? ఎ.సి.బి వారు ఎంతో శ్రమ పడి రిపోర్టు ఇచ్చారు. ఎ.సి.బి డైరెక్టరు గారు ఈ రకంగా జరుగుతోందని శ్రద్ధతో రిపోర్టు తయారు చేశారు. రు. 80 లక్షలు ఒక్కరే తీసుకున్నారా? విషయం ఏమిటి? ఏం చర్య తీసుకుంటారు?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister and also from the Minister for Home who has perfected the art of answering on behalf of every body.

(Interruptions)

I will read the sixth line of page 107. " The explanation says that the terms and conditions dictated by the suppliers have been accepted by A.P.S.T.C. The officials without giving any weight to their agreement and without monitoring the file as to whether the same is incompliant with the clause 2, they have simply forwarded the same. And Mr.D.R.Garg, M.H.S Subrahmanyam etc., have reduced the packing and forwarding charges to 2-3% and facilitated the supplier to get Rs.4.30 lakhs additional amount in the form of packing and forwarding charges.

In view of the evidence discussed above, there is sufficient evidence to include Sri Priyadarshi Das, I.A.S., Managing Director, A.P.S.T.C. and Sri D.R.Garg, I.A.S., Secretary, A.P.S.W.R.E.S. Therefore, it is requested to address the Government to include them as accused officers, other wise the case will become weak."

It is very clear from the above. What more do you want? My good friend Mysoora Reddy did not get this report from any industrialist. Atleast, take some action on this, suspend those officials. The A.C.B., has given its report. Why is the Government trying to protect the corrupt officials? Class IV employees are suspended but when it comes to higher officials the Government did not do any thing.
ఉ9.10

శ్రీ డి. నాగేందర్:- అవినీతి జరిగిందీ దాని పైన ప్రశ్న అడగాలీ అన్న తరువాత అవకాశం ఇవ్వరా?

(అంతరాయం)

శ్రీమతి కె. పుష్పలీల:- గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఈ రు.80 లక్షల స్టేషనరీ కుంభకోణం పైన సభ్యులు అందరూ అడిగారు. ఆ స్టేషనరీకి సంబంధించి పూర్తి సమాధానం చెప్పాము. అధికారుల పైన చర్య అన్నది సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ, డైరక్టరు పైన రిపోర్టు ఎసిబి ద్వారా డిసెంబరు 2000 లో మాకు అందింది. వెంటనే దీని పైన చర్య కూడా ప్రారంభించాము. దోషులు ఎవరు ఉన్నా వారిని క్షమించడం జరగదు. ప్రభుత్వ నివేదిక జిఏడి పరిశీలనలో ఉంది. ఐఏఎస్ అధికారుల పైన జిఏడి చర్యలు తీసుకుంటుంది.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- కోటి రూపాయలకు సంబంధించిన విషయం మేడమ్, అవకాశం ఇవ్వండి.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- మేడమ్ స్పీకర్, క్లియర్‌గా రిపోర్టు రాలేదు అని మంత్రిగారు ఇంతకు ముందు అన్నారు. ఇప్పుడు ఏసిబి రిపోర్టు వచ్చిందీ అంటున్నారు. ఏసిబి వారు పర్మిషన్ అడిగారు. ఏది ఏమైనా, ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్స్ పైన, ఉపకార్యదర్శి సుబ్రహ్మణ్యం గారి పైన క్రిమినల్ కేసు బుక్ చేయాలి. క్రిమినల్ కేసుకు పర్మిషన్ అడిగారు. కేసు బుక్ చేయలేదు. కేసు బుక్ చేయకుండా జి ఏడి ఎక్జామిన్ చేసేది ఏమిటి? They have to give permission to book cases against the two I.A.S. Officers and also against the Deputy Secretary.

శ్రీమతి కె.పుష్పలీల:- అధ్యక్షా, చర్య ఏమి తీసుకున్నారు అని అడిగారు. చర్యలో భాగంగా ఎవరైతే స్టేషనరీ సప్లయ్ చేశారో ఆ వ్యక్తులను బ్లాక్ లిస్టులో పెట్టాము. రెండవ చర్య అధికారులు ఎవరైతే ఉన్నారో వారి పైన యాక్షన్ తీసుకోవడానికి మా పర్వ్యూలో ఉండదు. ప్రభుత్వ నివేదిక జిఏడి పరిశీలనలో ఉంటుంది. వారు వీరి పైన చర్య తీసుకోవడం జరుగుతుంది. ఐఏఎస్ అధికారులపైన జిఏడి వారు మాత్రమే చర్య తీసుకుంటారు. అక్కడకు పంపించడం కూడా జరిగింది. అది మా పర్వ్యూలో ఉండదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్.

శ్రీ డి. నాగేందర్:- నా పాయింటాఫ్ ఆర్డర్ వినండి అధ్యక్షా.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు మంత్రి గారు ఆన్సర్ ఇచారు. ఈ ఆన్సర్‌కు స్టిక్ అయి ఉంటారా? లేకపోతే ఈ ఆన్సర్ కాకుండా మార్చి ఇంకేమయినా చెబుతారా? దీనికైనా స్టికాన్ కమ్మనండి. లేకపోతే ఇంకొకటి చెప్పమనండి. ఎందుకంటే వారు ట్రాన్స్‌ఫర్ అంటున్నారు. ట్రాన్స్‌ఫర్, డెప్యుటేషన్ ఒక్కటి కాదు. ఏసిబి రిపోర్టు రాలేదు అన్నారు. మళ్లీ దాని ముసాయిదా కాపీ అడిగాము అంటున్నారు. ఇప్పుడు మళ్లీ రిపోర్టు వచ్చింది అంటున్నారు. వారిచ్చిన సమాధానం ఏది కరక్టు?

వారిని తీసుకు వచ్చి మా దగ్గర ఆర్ఫనేజ్‌లో వేశారు. అక్కడ ఇంకా ఈజీగా కొల్లగొట్టడానికి అవకాశం ఉంటుంది. వీరిని సస్పెండ్ చేస్తారా? లేదా? చెప్పండి. సస్పెండ్ చేయాలి. కేసు బుక్ చేయాలి. ఇటువంటి దాని పైన హౌస్ కమిటీ వేయాలి అని మా పార్టీ తరఫున కోరుతున్నాము. ప్రభుత్వం ముందుకు రావాలి. ఆఫీసర్స్‌ను షీల్డ్ చేయడం ఎందుకు? ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకుని మొత్తం ఇద్దరు అధికారులను సస్పెండు చేయాలి. కేసు బుక్ చేయాలి. హౌస్ కమిటీ వేయాలి అని అడుగుతున్నాము.

శ్రీ డి. నాగేందర్:- మేడమ్, మీరు నా పాయింటాఫ్ ఆర్డర్ వినరా? నాకు అవకాశం ఇవ్వరా?

శ్రీ డి. నాగేందర్:- మేడమ్, మీరు నా పాయింటాఫ్ ఆర్డర్ వినరా? నాకు అవకాశం ఇవ్వరా?

DR.Y.S.RAJASEKHARA REDDY: The Minister is giving reply in a callous way. Is the Government having a collective responsibility or not? జిఏడి కి పంపించాము అంటే ఇది ఎక్కడి న్యాయం? చాలా క్లియర్‌గా విజిలెన్స్ కమీషన్ ఫలా, ఫలానా ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్స్ డెప్యూటీ సెక్రటరీ తప్పులు చేశారు అని ఇచ్చింది. The minimum responsibility of the Government should be to give permission to A.C.B., to launch criminal proceedings against these erring officials. అది ఒకటి చేయాలి. రెండవది – ఎర్రింగ్ ఆఫీసర్స్‌ను డిపార్టుమెంటల్ చర్యగా ముందు సస్పెండ్ చేయాలి. ఈ రెండూ చేయకుండా ఒక పర్టిక్యులర్ ఆఫీసర్‌ను పట్టుకుని పక్కనే సరూర్‌నగర్‌కు డెప్యుటేషన్ పైన పంపారట. ట్రాన్స్‌ఫర్ కూడా కాదు. ఆ డెప్యుటేషన్ కూడా క్యాన్సిల్ చేశారట. దయచేసి గమనించండి. కరప్ట్ ఆఫీసర్స్‌ను ప్రొటెక్టు చేయవలసిన అవసరం, వారి కొమ్ము కాయవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఏమిటి? చిన్న చేపల ద్వారా పెద్ద చేపలు ఉన్నాయా? ఎవరెవరికి దీనిలో భాగం? బయటకు రావాలి. ఇది సులభంగా పోయేది కాదు. కాబట్టి హౌస్ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేయవలసిన అవసరం ఉంది. This is a fit case for a House Committee to get investigated into the matter.

(అంతరాయం)

SRI D.NAGENDER: I am on a point of order.

మేడమ్ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:- ఏమిటి మేడమ్? ఇట్లా చేస్తున్నారు? పాయింటాఫ్ ఆర్డర్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- మీరు వినరా? కూర్చోండి.

SRI T.DEVENDER GOUD: This is a case relating to corruption. I do not know as to what is his point of order.

శ్రీ డి. నాగేందర్:- మేము చెప్పే పాయింటాఫ్ ఆర్డర్ వినండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఇందులో పాయింటాఫ్ ఆర్డర్ ఏముంది? నాకు అర్థం కావడం లేదు. నాగేందర్ గారూ మీలో మీరు మాట్లాడుకుంటూ ఉంటే పాయింటాఫ్ ఆర్డర్ ఏముంటుంది?

SRI D. NAGENDER: My point of order is about the corruption.

మేడమ్ స్పీకర్:– మీరు కూర్చోండి. ఐ విల్ గో టు ది నెక్స్ట్ క్వశ్చన్.

శ్రీమతి కె. పుష్పలీల:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి మేము క్లియర్‌గా చెప్పాము. మాకు రిపోర్టు 2000 లో అందినప్పుడు అందులో ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోవడానికి, పూర్తి వివరణ వచ్చిన తరువాతనే దోషులపైన యాక్షన్ తీసుకుంటాము అన్నది అందరికీ తెలిసిన విషయమే. రిపోర్టు రాగానే అతనిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేశాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– ట్రాన్స్‌ఫర్ కాదు. డెప్యుటేషన్.

శ్రీమతి కె.పుష్పలీల:– వినండి. రెండవ చర్యగా అవినీతిని కానీ, అవినీతి అధికారులను కానీ ఈ ప్రభుత్వం ఎంకరేజ్ చేయదు. తప్పకుండా వారి మీద చర్య తీసుకుంటుంది. ప్రభుత్వ నివేదిక ఆల్‌రెడీ జిఏడి పరిశీలనలో ఉంది. ఐఏఎస్ అధికారులపైన జిఏడి చర్య తీసుకుంటుంది. ఎమ్.ఎ.హెచ్. సుబ్రహ్మణ్యం గారిని సస్పెండ్ చేయడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఎవరైనా తప్పు చేస్తే వారిని కఠినంగా శిక్షించడానికి, ఖచ్చితంగా సస్పెండ్ చేయడానికి వెనుకాడేది లేదు. తప్పకుండా సస్పెండ్ చేస్తాము అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

SRI D.NAGENDER: Madam, I am on a point of order. రూలు కూడా చెబుతాను మేడమ్. నిన్న లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరు గారికి పాయింటాఫ్ ఆర్డర్ అడిగినపపుడు ఇచ్చారు. ఏ రూలు క్రింద ఇచ్చారు? వారికి అవకాశం ఇచ్చినట్లే నాకూ అలాగే ఇవ్వండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:– ఏమిటీ ఇది. కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:– నేను రాంగ్ సమాచారం ఇవ్వడం లేదు. ఆథెంటికేటెడ్ ఇన్‌ఫర్మేషన్ ఇస్తున్నాను. మైసూరా రెడ్డి గారు అడిగిన తరువాత మంత్రి గారు చెప్పింది ఏమంటే మా దగ్గర ఎసిబి రిపోర్టు లేదు అని చెప్పారు.

(టిడిపి శాసన సభ్యుల నుంచి రూల్ కోట్ చేయమనండి మేడమ్)

మా తరఫున రిపోర్టు ఇస్తున్నాము. మీరు దయచేసి చూడండి. మీకు ఆల్‌రెడీ కాపీ వచ్చింది. మీరు హౌస్ కమిటీ వేయండి. చిన్న ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులైతే ప్రొటెక్ట్ చేస్తున్నారు. ప్రొద్దున్న కూడా ఇలాంటి సమాచారు ఇవ్వడానికే ప్రయత్నం చేశారు.

ఉ. 9.20

దీని మీద యాక్షన్ తీసుకోండి. ప్రతి దానికి హోమ్ మినిస్టరుగారు లేస్తారు.

శ్రీమతి కె.పుష్పలీలః గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానంగా డిపార్ట్‌మెంట్ పరంగా, ఐఎఎస్ అధికారుల పైన కూడా చర్య తీసుకుంటున్నాము. ఎవరి మీద అయితే ఆరోపణలు ఉన్నాయో అతనిని సస్పెండ్ చేస్తున్నామని తెలియచేస్తున్నాను. ఎవరినీ వదలి పెట్టేది లేదని చెబుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఇప్పటికీ, ఇంత జరిగిన తరువాత కూడా ఒక స్టేజి నుంచి ఇంకొక స్టేజికి ఎలా, ఎలా మారుతున్నారో చూడండి. కేసు కాదన్నట్టుగా చెప్పారు. సప్లై చేసిన సప్లయర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామన్నారు. ఇప్పుడు సస్పెండ్ వరకూ వచ్చారు. ఎసిబి రిపోర్ట్ says that " In view of the evidence discussed above, there is sufficient evidence to include Sri Priyadarshi Das, I.A.S., Managing Director, A.P.S.T.C. and Sri D.R.Garg, I.A.S., Secretary, A.P.S.W.R.E.S. Therefore, it is requested to address the Government to include them as accused officers, other wise the case will become weak. " ప్రభుత్వం ఇన్ని రోజులు ఏమి చేసింది? ఇప్పటికి పూర్తిగా రెండు సంవత్సరాలైంది. వారి మీద ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడానికి ప్రభుత్వం ఎందుకు పర్మిషన్ ఇవ్వలేదు? దయచేసి చెప్పండి. ఇప్పటికి 33 మంది ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్ల మీద విజిలెన్సు కమీషన్ ప్రాసిక్యూషన్ కోసమని పర్మిషన్ ఇవ్వమని గవర్నమెంటును అడిగితే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కరప్ట్ ఆఫీసర్ల కొమ్ముకాస్తుంది. వీళ్లకున్న వీక్‌నెస్ ఏమిటి? వారిని ఎందుకు ప్రొటెక్ట్ చేస్తున్నారు? ఈ విషయంలో ఎందుకు అశ్రద్ధ చూపిస్తున్నారు? ఉదాసీనత ఎందుకు చూపిస్తున్నారు? వాళ్లకు వీళ్లకు ఉన్న నెక్సస్ ఏమిటి? 33మంది ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్లు ఉన్నారు.

శ్రీమతి కె.పుష్పలీలః నాకు డిసెంబర్ 2000లో రిపోర్టు అందింది. అప్పటి నుంచి డిపార్ట్‌మెంట్ యాక్షన్ తీసుకున్నాము. చర్య క్రమ క్రమంగా ఉంటుంది. మాకు రిపోర్టు రాకుండా ఖచ్చితమైన ఆధారాలు లేకుండా యాక్షన్ తీసుకోలేము. పూర్తి రిపోర్టు అందిన తరువాత చర్య తీసుకుంటున్నాము. సమస్య తీవ్రతను గుర్తించి చర్య తీసుకోవాలని తెలియచేస్తున్నాను. ప్రభుత్వం అవినీతి అధికారులను వదలిపెట్టదని, సస్పెండ్ చేస్తున్నామని సభాముఖంగా చెబుతున్నాము. మైసూరా రెడ్డిగారు ఒక ఇష్యూకు సంబంధించి మాత్రమే అడగడం జరిగింది. దానికి సమాధానం చెప్పడం జరిగింది.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ప్రైమాఫసీ కేసు ప్రూవ్ అయిన తరువాత వీళ్లను ప్రాసిక్యూట్ చేయడానికి ఎందుకు పర్మిషన్ ఇవ్వడం లేదు?

శ్రీ నోముల నర్సింహయ్యః కోటి రూపాయలు . దళితుల సొమ్ము .

శ్రీమతి కె.పుష్పలీలః మైసూరా రెడ్డి గారు రు.80 లక్షలు స్టేషనరీ గురించి అడిగారు. దానికి సంబంధించి సప్లై చేసిన వారికి బ్లాక్‌లిస్టులో పెట్టాము. ఇద్దరు వ్యక్తుల మీద శాఖాపరంగా యాక్షన్ తీసుకున్నాము. ఇంకా గౌరవ సభ్యులు చెప్పిన దానిని పరిగణనలోనికి తీసుకొని చర్య తీసుకుంటామని సభా ముఖంగా ప్రకటించడం జరిగింది.

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః నేను వేసిన ప్రశ్న గురుకుల విద్యా సంస్థలలో వ్రాత సామాగ్రి గురించి వేశాను. అది ఇంటర్‌కనెక్టెడ్. ఎసిబి రిపోర్టు ఇచ్చింది. ఎంక్వైరీ లాంచ్ చేయడానికి ఇది ఈరోజుది కాదు. ఇది చాలా రోజులుగా టైమ్స్ ఆఫ్ ఇండియా, ఈనాడు, వార్త పేపర్‌లలో కూడా వచ్చింది. ఈ రిపోర్టు 2000సంవత్సరంలోనే వచ్చింది. ఈ విషయం

ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా వెళ్లింది. ఎసిబి నివేదిక ఆధారంగా బాధ్యులైన అధికారుల మీద యాక్షన్ తీసుకోమని పత్రికా ముఖంగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు స్పందించారు. ముఖ్యమంత్రిగారు స్పందించిన తరువాత జిఎడి ఏమిటి? జిఎడి ఎక్కడ ఉంటుంది? ముఖ్యమంత్రి క్రిందనే జిఎడి ఉంటుంది. ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడానికి పర్మిషన్ ఎందుకు మంజూరు చేయలేదు? సి.ఎమ్.గారు స్పందించి సమాధానం చెప్పారు. గార్గ్, ప్రియదర్శిని దాస్ ఐఎఎస్ ఆఫీసర్లను ప్రాసిక్యూషన్ చేయడానికి ప్రభుత్వం పర్మిషన్ ఎందుకు ఇవ్వడం లేదు? ఉపకార్యదర్శి మీద ఎందుకు ప్రాసిక్యూషన్ లాంచ్ చేయలేదు? ఉపకార్యదర్శి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్‌గా ఉంటే అతనిని ఇక్కడకు తెచ్చారు. ఐదు సంవత్సరాల తరువాత పంపించారు. Is it a punishment? Is it the action taken by the Government? వేలు అనే ప్రశ్నే లేదు. అన్నీ లక్షలు, కోట్లకు సంబంధించినవే.

శ్రీమతి కె.పుష్పలీలఃఅధ్యక్షా, మరల మరల చెబుతున్నాము. ఎసిబి రిపోర్టు వచ్చిన తరువాత జిఎడికి పంపుతాము. ఆ రిపోర్టు పరిశీలనలో ఉంది. విచారణకు సంబంధించి ఫైల్ ప్రాసెస్‌లో ఉంది. దాని మీద పూర్తి విచారణ కంప్లీట్ అయిన తరువాత చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, దీని మీద యాక్షన్ తీసుకోవాలి..........

డా. పి.శంకర్ రావుః అధ్యక్షా, కడియం శ్రీహరిగారు సోషల్ వెల్ఫేర్ మంత్రిగా ఉన్నప్పుడు వచ్చింది...........

(అంతరాయం)

శ్రీమతి కె.పుష్పలీలః విజిలెన్సు ప్రాసిక్యూషన్‌కు రికమండ్ చేయలేదు. శాఖాపరమైన రికమండేషన్‌కు చేశారు. అది ప్రాసెస్‌లో ఉంది.

శ్రీ డి.నాగేందర్ః అధ్యక్షా, ఐఎఎస్‌లకు ఒక నీతి, కామన్ మాన్‌కు ఒకనీతా? చెప్పండి?

(అంతరాయం)

డా. పి.శంకర్ రావుఃఅధ్యక్షా, ముఖ్యమంత్రిగారు స్వయంగా తే.14-12-200నాడు ప్రత్యేకంగా దీని మీద చర్యలు తీసుకుంటున్నామని పత్రికా ముఖంగా ఆదేశాలు ఇచ్చారు. దీని మీద ఏమి చర్య తీసుకున్నారు? ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో జిఎడి ఉంటుంది. ట్రాన్స్‌పరెన్సీ అంటున్నారు. ఈ విషయంలో క్రిమినల్ కేసు బుక్ చేసి, వారి మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఇప్పుడు నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు. ఇప్పుడే నేను కూడ విన్నాను. నేను మినిస్టర్స్‌ను అడిగాను ఏమి జరిగిందని. వారు బ్రీఫ్‌గా చెప్పారు. ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్ల మీద, అలాగే సుబ్రహ్మణ్యం మీద యాక్షన్

తీసుకోమని అంటున్నారు. నేను ఫైల్ తెప్పించుకొని తక్షణమే యాక్షన్ తీసుకొంటాను. ఈ రోజే రెవ్యూ చేసి, I will take firm action అని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : స్పీకర్‌గారు, ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పుడే నాకు తెలిసింది అని అంటున్నారు. అది సత్యదూరమైన మాట. 14-12-2000వ తేదీనే పేపర్‌లో వచ్చింది....

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : మైసూరారెడ్డిగారు, మీరు కూడ మంత్రిగా పనిచేశారు. ఒక ముఖ్యమంత్రిగా నా దగ్గరకు రోజుకు 200 ఫైల్స్ వరకు వస్తాయి. 160 డిపార్టుమెంట్స్‌ను డీల్ చేస్తూ ఉంటాను. 65 మంది సెక్రటరీలు ఉంటారు. ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారులుంటారు. అన్నింటి గురించి గుర్తు పెట్టుకోవడం కష్టం . ఈ ఇష్యూకి సంబంధించి నాకు చెప్పారు. దానిపైన తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను .

డా.ఎం. వి. మైసూరారెడ్డి : ఆ ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్ల మీద,సుబ్రహ్మణ్యం మీద ప్రాసిక్యూషన్ లాంచ్ చేసేదానికి ఎ.సి.బి. జి.ఎ.డి. వాళ్లను పర్మిషన్ అడగటం జరిగింది. కోఅక్యూజ్డ్‌ను కూడ ఇన్‌క్లూడ్ చేస్తేనే కేసు బలంగా ఉంటుంది లేకపోతే వీక్‌అవుతుందని చెప్పి పర్మిషన్ అడగటం జరిగింది. జి.ఎ.డి.లో పెండింగ్‌లో ఉంది. మీరు పర్మిషన్ ఇస్తే ప్రాసిక్యూట్ చేయడానికి వీలవుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : జి.ఎ.డి. తప్పకుండా నా క్రిందనే పనిచేస్తుంది. మొట్టమొదట నేను రివ్యూ చేయాలి. దాని మీద తప్పకుండా యాక్షన్ తీసుకొంటాం . ఎవరినీ స్పేర్ చేసే ప్రసక్తి లేదు. స్పేర్ చేయవలసిన అవసరం కూడ ఈ ప్రభుత్వానికి లేదు.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : దటీజ్ ఓవర్. ప్లీజ్ కూర్చోండి. రాజశేఖర్‌రెడ్డిగారు అది అయిపోయిదండీ. వారు చెప్పవలసింది చెప్పారు.

డా.వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి : పోయిన శాసనసభ సమావేశంలో పిసినికాడ ల్యాండ్ ఇష్యూ వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు అన్నారు-- నేను ఈ హౌజ్‌కు వచ్చేముందే ఆ పర్టిక్యులర్ ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేసి ఈ హౌజ్‌లోకి రావడం జరిగిందని. తీరా చూస్తే, సస్పెన్షన్ జరగలేదు, ఫైల్ కూడ మూవ్ కాకపోతే, మళ్లీ మేము ప్రివిలేజ్ మోషన్ కూడ ఇస్తే అది మీ ముందుకు వచ్చింది. ప్రివిలేజ్ మోషన్ ఏమవుతుందో మీకు తెలుసు. ఇప్పుడే చాల స్పెసిఫిక్‌గా ఈ హౌజ్‌కు ఒక అస్యూరెన్స్ ఇవ్వండి. ఏ.సి.బి. కోరిన విధంగా ప్రాసిక్యూషన్‌కు పర్మిషన్ ఇస్తారా? ఇస్తే ఎన్ని రోజుల్లో ఇస్తారు? ఎన్ని రోజుల్లో దానిని పూర్తి చేస్తారు? స్ట్రేట్ ఆన్సర్ చెప్పండి. తీసుకున్న యాక్షన్ గురించి మళ్లీ సభకు కాని మాకు కాని తెలియచేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నేను చాల స్పష్టంగా చెప్పాను. ముఖ్యమంత్రిగా నాకు కూడ బాధ్యత ఉంది. ఏదయితే వారు చెప్పారో దాని గురించి ఇక్కడే యాక్షన్ తీసుకొంటాను, ఇక్కడే డిస్మిస్ చేస్తాను అని చెప్పడం కరెక్టు కాదు. నేను ఫైల్ చూసిన తరువాత యాక్షన్ తీసుకొంటాను. నేను ఎవరిని షీల్డ్ చేసేప్రశక్తి లేదు. తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను.

## విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల, గరివిడి రైల్వే గేట్ల వద్ద బైపాస్ రోడ్లను వేయుట

ప్రశ్న నంబరు 244 (2791 - కె)

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి ) : గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదెరా?

(అ) బైపాస్ రోడ్లు లేనందువల్ల, విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి రైల్వే గేట్ల వద్ద పలు ప్రమాదాలు జరుగుతున్న విషయం వాస్తవమేనా?
(ఆ) అయినచో వాహనాల రాకపోకలు సజావుగా సాగటానికై పై ప్రదేశాలలో బైపాస్ రోడ్లు వేయాలనే ప్రతిపాదన ఏదైన కలదా?
(ఇ) అయినచో, అవి ఎప్పటికి పూర్తి కాగలవు?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె.విజయరామారావు ):

(అ) లేదండి
(ఆ)పైన తెలియచేసిన ప్రాంతంలో బైపాస్ రోడ్లు వేసే ప్రతిపాదనలు ఏవీ లేవు.
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : అధ్యక్షా, నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి చాల ప్రధానమైన రహదారి . ఈ రహదారిపై చాల దగ్గర దగ్గరగా మూడు రైల్వే గేట్లు ఉన్నాయి. ఇక్కడ ఎప్పుడూ ప్రమాదాలు జరగడమే కాకుండా, ప్రతి గంటకు వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గుతూ ఉంటుంది. కాబట్టి మంత్రిగారు సమాధానంలో లేదండీ అన్నారు. ప్రతిపాదనలు లేవన్నారు. అయితే మీ ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను ఒకసారి మళ్లీ పరిశీలన చేయాలి. అక్కడ రైల్వే ఓవర్ బ్రిడ్జిలు కాకపోయినా, కనీసం బైపాస్ రోడ్లు వేసేందుకు అయినా అవకాశం ఉంటే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు (సతివాడ) : అధ్యక్షా, గతంలో ఈ పంచవర్ష ప్రణాళికలోనే రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి నిర్మిస్తామని సభలో చెప్పడం జరిగింది. దాని మీద మా రెవెన్యూ మినిస్టర్‌గారు కూడ బైపాస్ రోడ్డు కోసం రెవెన్యూ డిపార్టుమెంట్ ద్వారా సర్వే చేయించడం జరిగింది. ఆ సర్వే నివేదికను ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు తెప్పించుకొని నెల్లిమర్ల రైల్వే క్రాసింగ్ వద్ద బైపాస్ రోడ్డు వేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, చీపురుపల్లి, గరివిడి, నెల్లిమర్ల ఈ మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు. చీపురుపల్లిలో ఆల్‌రెడీ ఒక రోడ్ ఓవర్ బ్రిడ్జి ఉంది. తరువాత, నెల్లిమర్ల, గరివిడి ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతున్న మాట వాస్తవమే. ఆ రద్దీని తగ్గించడానికి ట్రాఫిక్ స్మూత్‌గా నడవడానికి ఇక్కడ కూడ ఆర్‌ఓబి ల నిర్మాణం గురించి సౌత్ ఈస్టర్న్ రైల్వే వారికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అయితే వారు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయాలని, చేసిన తరువాత నిర్ణయిస్తామని చెప్పారు. కొంత కాలం క్రితం ఆ కమ్యూనికేషన్ వచ్చింది. నెక్స్ట్ పది, పదిహేను రోజుల లోపల జాయింట్ ఇన్‌స్పెక్షన్ పూర్తవుతుంది. ఒకవైపు ఈ ఆర్‌ఓబిల నిర్మాణం మనం టేకప్ చేస్తూనే, మరోవైపు బైపాస్ రోడ్డు గురించి ప్రతిపాదనలు చేయడం జరిగింది. లోకల్ పబ్లిక్ కూడ ఇది కావాలని కోరుకొంటున్నారు. సర్వే చేసిన మాట వాస్తవమే. అయితే ఈ మూడు బైపాస్‌ల నిర్మాణం గురించి కూడ సర్వే చేసిన తరువాత, దాని వయబిలిటీ నిర్ణయించిన తరువాత మళ్లీ మూడు బైపాస్‌లకు ఆర్‌ఓబిలు నిర్మించవలసిన అవసరం ఉంటుంది. దాని ఖర్చు రైల్వే భరించదు. దానిని పూర్తిగా మనమే భరించవలసి ఉంటుంది. అయినా, పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ఈ బైపాస్‌ల నిర్మాణం గురించి వచ్చిన ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది.

MADAM SPEAKER: Now onwards only single supplementaries. Question No. 2789(G) is withdrawn at the request of the Member.

## ఉస్మానియా విశ్వవిద్యాలయ డిగ్రీ కళాశాలలలో తెలుగు మీడియం తరగతుల రద్దు

ప్రశ్న నంబరు 246 (1953)

శ్రీ ఎం .బుద్ధప్రసాద్ (అవనిగడ్డ) : గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదెరా?

(అ) ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలో వున్న డిగ్రీ కళాశాలలో తెలుగు మీడియం తరగతులను రద్దు చేస్తూ ఆదేశాలను జారీ చేసిన విషయం వాస్తవమేనా?
(ఆ) పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయి పరీక్షలలో సమాధానాలను తెలుగులో రాసే అవకాశం లేకుండా చేస్తున్నారా?
(ఇ) అయినచో, అందుకు గల కారణములెవ్వి?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు):

(అ) లేదండీ .అటువంటి ఉత్తర్వులను జారీ చేయలేదు
(ఆ) (ఇ) లేదండీ. సంవత్సరం వారీ విధానం ఉన్నటువంటి, జిల్లా స్థాయిలో ఉన్న పి.జి. సెంటరు/పి.జి. కళాశాలల్లో విద్యార్థులు తెలుగు మీడియంలో సమాధానాలు వ్రాయడానికి ఇష్టపడినట్లయితే, వారు ఆ విధంగా వ్రాయడానికి అనుమతించడమయింది. 2000-01 విద్యా సంవత్సరం నుండి క్యాంపస్ కళాశాలల్లో సెమిస్టరు విధానాన్ని ప్రవేశపెట్టడమయింది.....

(ఈ దశలో సభలో విద్యుత్ సరఫరాకు కొంతసేపు అంతరాయం కల్గింది)

ప్రశ్న పత్రంలో మూడు భాగాలుంటాయి. 1వ భాగం మల్టిపుల్ చాయిస్‌కు సంబంధించి, విద్యార్థులు సరి అయిన సమాధానాన్ని టిక్కు పెట్టవలసి ఉంటుంది. డిస్క్రిప్టివ్ టైపులో వుండే 2 మరియు 3 భాగాలకు సంబంధించి తెలుగులో లేదా ఇంగ్లీషులో సమాధానాలు రాయడానికి విద్యార్థులను అనుమతించడమవుతున్నది.

శ్రీ డి.నాగేందర్ : మేడమ్ ఈ హౌజ్‌లో మీ సమక్షంలోనే ముఖ్యమంత్రి, ఇంత మంది మంత్రులు ఉండగా కరెంట్ పోతే, ఇక రాష్ట్రంలో ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో, వారికి ఏ విధంగా కరెంట్ సప్లయ్ అవుతున్నదో you can just imagine. మీరు రూలింగ్ ఇవ్వండి.

శ్రీ ఎం. బుద్ధప్రసాద్ : గతంలో ఉస్మానియా యూనివర్సిటీలో పి.జి.స్థాయిలో తెలుగులో సమాధాన పత్రాలను వ్రాసేందుకు అనుమతినిచ్చి ఆనాడు రాష్ట్రంలోని మిగతా అన్ని విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలిచింది. అటువంటి ఉస్మానియా యూనివర్సిటీ ఈనాడు పి.జి. స్థాయి పరీక్షలను ఇంగ్లీష్‌లోనే వ్రాయాలని వైస్ ఛాన్సలర్‌గారు ఆదేశించడం జరిగింది.
ఉ.9.40

దీనిపై సర్వత్రా నిరసన వ్యక్తం కావడం, పత్రికలలో విమర్శతో సంపాదకీయం రావడం వాస్తవమా? ఈపరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయంతో సహా మిగతా విశ్వవిద్యాలయాలు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో తెలుగులో సమాధాన పత్రాలు వ్రాయడానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చేశారు. తెలుగు మాధ్యమంలో ఉన్నత విద్యా బోధనకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు వివరించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే ప్రైవేట్ విద్యా సంస్థలలో తెలుగు అసలు బోధించే మాట వాస్తవమేనా? ప్రైవేటు విద్యా విద్యాసంస్థలలో తెలుగు మొదటి భాషగా గలవారికి తెలుగు మొదటి భాషగా విధించడానికి చర్యలు తీసుకుంటారా అని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కరణం రామచంద్ర రావు ః- అధ్యక్షా, సెమిస్టర్ సిస్టాన్ని కొత్త చట్టాన్ని పెట్టడం వల్ల ఈ సమస్య వచ్చింది. ఉస్మానియా యూనివర్శిటీ అన్ని కాలేజీలలో సంవత్సర వారీగా పరీక్షలు జరిగే పోస్టు గ్రాడ్యుయేట్ కాలేజీలలో కూడా ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియంలలో రాయడానికి అవకాశం వుంది . ఈ సెమిస్టర్ సిస్టం కొత్తగా 8 కాంపస్ కాలేజీలలో ప్రవేశపెట్టడం జరిగింది. అపుడు ఈ చర్చ వచ్చింది . తెలుగులో రాయడానికి అనుమతించాలని నిర్ణయం తీసుకుని ప్రభుత్వం ఆ విధంగా ఆదేశాలు కూడా యివ్వడం జరిగింది. సెమిస్టర్ సిస్టములో కూడా పరీక్షా పత్రంలో మూడు భాగాలు వుంటాయి. ఒకటవది ఆబ్జెక్టివ్ టైపు, రెండు మరియు మూడు షార్ట్ ఎస్సే క్వశ్చన్ పేపర్స్. ఇవి సెట్ చేయడం జరిగింది. అకాడమిక్ కౌన్సిల్ దీనిని ఆమోదించింది. ఆ రెండూ కూడా వారు తెలుగులో రాయడానికి,ఇంగ్లీషులో రాయడానికి ప్రభుత్వం అనుమతించింది . కాబట్టి ఇప్పుడు ఆ సమస్య రాదు. వేరే యూనివర్శిటీల సమస్య గురించి ప్రశ్న వేరేగా వేసినట్లయితే దానికి సరైన సమాధానం చెపుతాను.

MADAM SPEAKER: Question No. 247(2787-I) is postponed at the request of the Member.

## మెదక్ జిల్లాలో ఎస్. సి.ఎల్.పి. అమలు

ప్రశ్న నెం. 248(2787-ఎన్)

సర్వశ్రీ కె.సత్యనారాయణ (సంగారెడ్డి) , కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) ః గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ)మెదక్ జిల్లాలో ఎస్.సిఎల్.పి అమలులో అనేక అక్రమాలు చోటు చేసుకున్న మాట వాస్తవమేనా?
ఆ)ఈ అక్రమాలకు కొన్ని ఎన్.జి.ఓ. (ప్రభుత్వేతర సంస్థలు) బాధ్యులై వున్న మాట కూడ వాస్తవమేనా?
ఇ) అయితే, భవిష్యత్తులో ఇటువంటి వాటిని నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి .) ః-

అ) లేదండి.
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. సత్యనారాయణ :- మేడమ్ స్పీకర్, మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను . ఈ బడ్జెటులో మాకు ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు వస్తున్నప్పటికీ ఎక్కడా కూడా ఇవి సక్రమంగా నడుస్తున్న దాఖలాలు లేవు. గతంలో దీనిని గూర్చి తమ దృష్టికి తేవడం జరిగింది . కనుక మంత్రి గారిని కోరుతున్నాను. కొంత ఎంక్వయిరీ చేయించినట్లయితే విషయం తెలుస్తుంది. బీద విద్యార్థులకు సంబంధించిన డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయి, కాబట్టి మంత్రి గారు దీని మీద ఏ రకమైన చర్యలు తీసుకుంటారో చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, ఛైల్డ్ లేబర్ పాలసీ క్రింద మనం ట్రాన్సిట్ స్కూల్స్ నడిపిస్తున్నాము. మన రాష్ట్రంలో మంజూరయిన పాఠశాలలు 1044 . మొత్తం 1116 స్కూల్స్ పనిచేస్తున్నాయి . అందులో దాదాపు 63,131 మంది విద్యార్థులు వున్నారు. మెదక్ జిల్లాలో 50 పాఠశాలలు మంజూరయినాయి . అందులో 37 పాఠశాలలు పనిచేస్తున్నాయి . 1850 మంది విద్యార్థులున్నారు. గత సంవత్సరం రూ. 1,45,20,241 మెదక్ జిల్లాకు ఈ స్కూల్స్ నడిపించడానికి మంజూరు చేయడం జరిగింది. అయితే గౌరవ సభ్యులు అక్కడ అవకతవకలు జరుగుతున్నట్లుగా చెప్పారు. తప్పకుండా మెదక్‌కు సంబంధించిన ఎన్‌సిఎల్‌పి స్కూల్స్ ఫంక్షనింగ్స్ పైన విచారణ జరిపించి, ఒక వేళ అవకతవకలు జరిగి వుంటే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## ఏజెన్సీ ప్రాంతలలో డాక్టర్లను పోస్టు చేయుట

ప్రశ్న నెం . 249(2785)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు (ఎల్లవరం) : గౌరవనీయులైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతాలలో గల వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులకు అవసరమైనంత సంఖ్యలో డాక్టర్లను నియమించని మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

డా. ఎస్. అరుణ :-

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

## సంస్కృత అకాడమీ ఉద్యోగులకు జీతాలు

ప్రశ్న నెం 250(2793-పి)

శ్రీ బసవరాజు సారయ్య (వరంగల్) , శ్రీ పోడెం వీరయ్య (ములుగు) : గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా? :

అ.  సంస్కృత అకాడమీలో పని చేస్తున్న ఉద్యోగులకు వారి జీతాలను నియతకాలికంగా చెల్లించని విషయం వాస్తవమేనా?
ఆ.  అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?
ఇ. సంస్కృత అకాడమీని తెలుగు అకాడమీలో కలిపివేసేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా?

శ్రీ  కరణం రామచంద్రరావు :–

అ.  అవునండీ.
ఆ. సంస్కృత అకాడమీ వార్షిక గ్రాంటును రూ.40,000 ల నుండి రూ.3 లక్షలకు పెంచవలసిందని ప్రభుత్వాన్ని కోరింది.   ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.
ఇ. లేదండీ.

శ్రీ  బి. సారయ్య :–అధ్యక్షా, భిన్న సంస్కృతులకు, భాషలకు తల్లి సంస్కృతము.  గత సమావేశంలో  గౌ.డా.లక్ష్మణ్ గారు అడిగినపుడు ఈ అకాడమీకి రూ.3 లక్షలు గ్రాంట్ చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు.  ఈనాటి వరకూ దానిని ఇవ్వలేదు.  ఈ సంస్థలో ఒక రీసెర్చి స్కాలర్, ముగ్గురు అటెండర్సు పని చేస్తున్నారు. వారికి జీతాలు లేకపోవడం వలన ఆత్మహత్యలు చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.  తెలుగు అకాడమీ ఒకటి, సంస్కృత అకాడమీ ఒకటి ఉన్నాయి. తెలుగు అకాడమీలో దీనిని విలీనం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :– అధ్యక్షా, సంస్కృత అకాడమీ 3 ప్రధానమైన ఉద్దేశాలతో పెట్టడం జరిగింది.  Madam, this Sanskrit Academy has been constituted with three main objectives viz., i) to create and preserve the investigative old and rare Sanskrit manuscripts; ii) to edit and publish Sanskrit manuscripts as well as research works; and iii) to promote and propagate Sanskrit learning in general and research in particular.  కాబట్టి తెలుగు అకాడమీతో దీనితో మెర్జి చేయడం జరగదు.  కాకపోతే వారికి జీతాల కింద దాదాపు రూ.2 లక్షలు నెలకు కావలసి వస్తున్నది.  రీసెర్చి అసిస్టెంటు,  వాచ్‌మెన్ 2 , కామాటి 1 పని చేస్తున్నారు.  జీతాలు ఇస్తున్నాము.  ఇది సరిపోదని, ప్రభుత్వ పరంగా రూ.40 వేలు గ్రాంటు ఇస్తున్నా దానిని రూ.3 లక్షలకు పెంచాలని వారి అభ్యర్థన.  దీనిని ప్రభుత్వం పరిశీలించి సానుకూలంగా స్పందిస్తుంది . వారికి రు 3 లక్షలు ఇచ్చే ఆలోచన చేస్తాము .
ఉ . 9. 50

## గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌ను తెనాలి నుండి గుంటూరుకు తరలించుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .  250 – ఎ (2794 –ఎన్)

డా. జి. ఉమ (తెనాలి) ,  శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) : గౌరవనీయులైన  సహకార శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ .   90 సంవత్సరాల నుండి తెనాలిలో వున్న గుంటూరు జిల్లా సహకార కేంద్రబ్యాంకును గుంటూరుకు తరలించనున్న విషయం వాస్తవమేనా ?
ఆ .   సదరు బ్యాంకు తెనాలిలోనే కొనసాగేటట్లు చూడడానికి ప్రభుత్వం చర్యలను తీసుకుంటుందా ?

సహకార శాఖ మంత్రి (శ్రీ చిక్కాల రామచంద్ర రావు )

అ . కేంద్ర కార్యాలయాన్ని తెనాలి నుండి గుంటూరుకు తరలించే ప్రతిపాదన ఏదీలేదని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బోర్డు 28 . 2 . 2001 తేదీన జరిగిన తమ పత్రికా సమావేశంలో హామీ ఇచ్చింది .
ఆ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

డా . జి ఉమ ః అధ్యక్షా, 1911 లో తెనాలిలో ప్రారంభించిన ఈ గుంటూరు జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ ను గతంలో తెనాలి నుండి తరలించే ఆలోచన లేదని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది . బైలాస్‌కు భిన్నంగా ఎడ్మినిస్ట్రేటివ్ బ్లాకును తెనాలి నుండి షిఫ్ట్ చేయడం జరిగింది . కొద్దిరోజుల క్రితం స్టేషనరీ విభాగాన్ని కూడా తెనాలి నుండి తరలించారు కాబట్టి షేర్‌హోల్డర్స్‌కు మరొకసారి అనుమానం వస్తుంది కాబట్టి మీద్వారా మంత్రిగారిని ఎస్యూరెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను . బ్యాంకు భవనం కూడా శిధిలావస్థలో ఉంది . బ్యాంకుకు సంబంధించిన ఇతర ఆస్థులు తెనాలిలో అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఆ ఆస్థులు అమ్మివేసి భవనం నిర్మించకపోతే ఉన్న భవనం శిధిలం అవుతోంది . గౌరవ మంత్రిగారు ఈ ప్రశ్న లకు సమాధానం చెప్పి మా తెనాలి ప్రాంతవాసులకు ఎస్యూరెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ డి నరేంద్రకుమార్ ః అధ్యక్షా, మంత్రిగారు వారియొక్క సమాధానంలో బ్యాంకును గుంటూరుకు తరలించలేదని చెప్పడం జరిగింది . వాస్తవానికి పేపర్ మీద బ్యాంకును తెనాలిలో చూపించి, బ్యాంకు కార్యక్రమాలు అన్ని గుంటూరు నుండి నిర్వహించబడుతున్నాయని, గుంటూరు జిల్లా ప్రజానీకానికి తెలిసిన వాస్తవం . కానీ ఇన్ని సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ బ్యాంకు అక్కడ పునాది వేయబడి శిధిలావస్థకు గురికావడం సరైనది కాదు . ఈనాడు పరిపాలనా పరమైన నిర్ణయాలు తీసుకోవాలంటే రైతుల లోన్ల నిర్ణయం తీసుకోవాలంటే ఫైల్స్ తెనాలి వెళ్లడం , తెనాలి నుండి గుంటూరు రావడం, అధికారులు తెనాలి నుండి గుంటూరు రావడం, నిర్ణయం చేయడం వలన జాప్యం జరుగుతోంది . తద్వారా మా డివిజన్‌కు సంబంధించిన రైతాంగం ఇబ్బంది పడుతున్నారు . కాబట్టి గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను . అక్కడ ఉన్న ఎజిఎం గానీ, డిజిఎం అక్కడ ఉన్న అధికారికి పరిపాలనా పరమైన విషయాలలో స్వయం నిర్ణయాలు అధికారులు తీసుకునే విధంగా చట్టపరమైన అధికారాలు ఇస్తారా ? ఎడ్మినిస్ట్రేషన్ బ్లాక్ గుంటూరులో పెట్టడం వలన అక్కడ ఉన్న భవనం శిధిలావస్థలో ఉంది . ఎంతో చరిత్ర కలిగిన ఈ భవనాన్ని తిరిగి కట్టవలసిన బాధ్యత మన మీద ఉంది . ఈ చరిత్ర కలిగిన భవన కార్యాలయాన్ని తెనాలిలో ఏర్పాటుచేసి దీనిని పునర్మించడానికి కా వలసిన చర్యలు ప్రభుత్వపరంగా తీసుకుంటారా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ జి . వెంకటరెడ్డి (దుగ్గిరాల) ః మేడమ్ స్పీకర్, మంత్రిగారు సమాధానం చెబుతూ తెనాలి నుండి సెంట్రల్ బ్యాంకు గుంటూరు మార్చడంలేదనే మాట చెప్పడం జరిగింది . ఇది కరక్టు కాదు . డా . ఉమగారు, మిత్రులు నరేంద్రగారు చెప్పినట్లు ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు అంతా గుంటూరుకు తరలించడం జరిగింది . అన్ని కార్యక్రమాలు గుంటూరులోనే నిర్వహిస్తున్నారు . 100 సంవత్సరాల క్రితం సెంట్రల్ బ్యాంకు కట్టడం జరిగింది . మేమంతా పోయినసారి అంతా అక్కడే కావాలని అడిగితే అక్కడనుండి మార్చమని చెప్పారు గాని ఛైర్మన్‌గారు గాని, బోర్డు మీటింగ్‌గానీ ఎడ్మినిస్ట్రేషన్ అంతా గుంటూరు నుండే నడుపుతున్నారు . ఆ ప్రాంత రైతులంతా తెనాలి హెడ్‌క్వార్టర్స్‌గా ఉండాలని కోరుతున్నారు . పరిపాలనా కార్యాలయం గానీ ఛైర్మన్‌గారు మిగతా అంతా కార్యక్రమాలు తెనాలి నుండి

నడపాలని కోరుతూ, బిల్డింగ్ శిథిలావస్థలో ఉంది, దానిని 100 సంవత్సరాల క్రితం కట్టారు . కొత్త బిల్డింగ్ కట్టాలని కోరుతూ ఎస్యూరెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను .

డా . కోడెల శివప్రసాద రావు (నర్సారావుపేట) : మేడమ్, అసలే ఆఖరున, మూలకు పెట్టారు . ఇక్కడ నుండి మీదృష్టి ఆకర్షించడం కష్టంగా ఉంది . ఇది చాలా ముఖ్యమైన విషయం . మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, మంత్రిగారు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు తెనాలి నుండి గుంటూరు కు మార్చలేదని అన్నారు . అది 5 నియోజకవర్గాల వారికి దగ్గరగా వుంటుంది తప్ప గుంటూరు జిల్లాలో 19 నియోజకవర్గాలు ఉన్నాయి . మిగతా 14 నియోజకవర్గాలకు గుంటూరు సెంటరయితే బాగుంటుందని భావించి ఈరోజు గుంటూరులో రు 1 కోటి 20 లక్షలతో భవనం కట్టి ఇటీవల ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు . అడ్మినిస్ట్రేషన్ గాని ఆపరేషన్స్ గాని అన్నీ గుంటూరు నుండే జరుగుతున్నాయి . I want the Minister to be clear in his answer. అంతే కాకుండా తెనాలి ఇంకా దగ్గరి 5 నియోజకవర్గాలకు కలిపి తెనాలిలో రీజనల్ భవనం నిర్మించి నిర్వహణ, ఆపరేషన్స్ చేయించండి . మిగతా వాటికి గుంటూరు జిల్లా నుండి నడిపితే బాగుంటుందనేది నా ఆలోచన . దీనిపై స్పష్టమైన హామీ ఇవ్వా లని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ చిక్కాల రామచంద్ర రావు : గౌరవసభ్యులు ఉమగారు, నరేంద్రకుమార్‌గారు, వెంకటరెడ్డి, కోడెల శివప్రసాద రావుగార్లు చెప్పారు . శివప్రసాద రావుగారు గుంటూరులో ఉండాలని చెబుతున్నారు . అక్కడ ఉంటే 5 నియోజకవర్గాలకు ఉపయోగం ఉంటుందని అంటున్నారు . ఏది ఏమైనా సెంట్రల్ ఆఫీసు తెనాలిలో ఉంటుంది . ఎడ్మినిస్ట్రేషన్‌ను 1993 లో గుంటూరుకు షిఫ్ట్ చేశారు . వారికి ఏదన్నా కావాలంటే ఎక్కడ కావాలో అక్కడి ఏర్పాటు చేసుకోండి . అయినప్పటికీ గుంటూరులో కూడా పెద్ద బిల్డింగు కట్టడం జరిగింది . ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు . గౌరవ సభ్యులు దీనిని గమనించాలని కోరుతున్నాను . తెనాలిలో బిల్డింగు శిథిలావస్థలో ఉందని చెప్పారు దానికి కావలసిన ప్రపోజల్స్ పంపండి . తప్పకుండా కొత్త భవనానికి బోర్డు నుండి శాంక్షన్ చేయించ్ ఏర్పాటు చేస్తామని వారికి తెలియజేస్తున్నాను .

డా . కోడెల శివప్రసాద రావు : ఛైర్మన్ , జనరల్ మేనేజరు సిబ్బంది అంతా గుంటూరులోనే పనిచేసున్నారు . తెనాలి డివిజన్ కావాలంటే ఎడ్మినిస్ట్రేషన్ రీజనల్ ఆఫీసు పెట్టండి . అంతేకాని ఇప్పుడు మార్చలేము రేపు మారుస్తాము అని చెప్పవద్దు . తెనాలి ఆఫీసు రినోవేషన్ చేయించి, ఆపరేషన్స్ అక్కడ నిర్వహించండి . గుంటూరు నుండి మార్చాలి అనేది కరక్టు కాదు . దయచేసి క్లారిఫై చేయాలని కోరుతున్నాను .

డా . ఎం పెదరత్తయ్య (ప్రత్తిపాడు) : అధ్యక్షా, ఇటువంటి బ్యాంకులు రాష్ట్రంలో జిల్లా కేంద్రంలో, జిల్లా హెడ్‌క్వార్టర్సులో కాకుండా ఎన్ని జిల్లాల్లో ఉన్నాయి ? జనరల్ గవర్నమెంట్ పాలసీ ఏమిటి ?

డా . జి ఉమ : అధ్యక్షా, బ్యాంకు అనేది అక్కడే ప్రారంభించడం కాదు . చరిత్ర కలిగిన బ్యాంకు ఇది . అక్కడే వుందని మంత్రిగారు చెబుతున్నారు కాబట్టి ఆ విషయంగా ఎస్యూరెన్స్ ఇవ్వాలని కోరాము . మా తెనాలిలో చైతన్య గ్రామీణ బ్యాంకు హెడ్‌క్వార్టర్స్ ఉంది కాబట్టి ప్రాంతాలని కాదు . .....

శ్రీ చిక్కాల రామచంద్ర రావు : అధ్యక్షా, నేను మొట్టమొదటే చెప్పాను . ఆల్‌రడీ గుంటూరులో పరిపాలన ఆఫీసు ఉంది . కొత్త బిల్డింగ్ కట్టడం జరిగింది, ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు . తెనాలిలో కొత్త బిల్డింగు కావాలంటే తప్పకుండా శాంక్షన్ చేయించే ఏర్పాటు చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

ఉ.10.00

## నల్గొండ జిల్లాలోని ప్రాచీన శివాలయం పునరుద్దరణ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.240-బి(2788-పి)

సర్వశ్రీ డి.గోపాల్ (సూర్యాపేట) , ఎం.శిఖామణి (కోడుమూరు) , ఎం.తిప్పేస్వామి (పలమనేరు) : గౌరవనీయులైన పాఠశాల విద్య, పురాతత్వ మ్యూజియంల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) నల్గొండ జిల్లా, పెన్‌పహాడ్ మండలంలోని నాగుల పహాడ్ అన్నారం వద్ద పురాతన శివాలయాన్ని పురాతత్వశాఖ పూర్తిగా పడగొట్టిన విషయం వాస్తవమేనా?

(ఆ) గత రెండు సంవత్సరాలుగా మరమ్మతులు నిర్వహించలేకపోవడానికి గల కారణాలు ఏమిటి

(ఇ) ఆ మరమ్మతులను ఎంత కాలంలో నిర్వహిస్తారు? పై దేవాలయాన్ని నవీకరించడమవుతుందా ?

పాఠశాల విద్య, పురాతత్వ, మ్యూజియంల శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)

(అ) లేదండి. దేవాలయం శిధిలావస్థలో వున్నందున దానిని పున ర్నిర్మించాలనే ఉద్దేశంతో శాఖ అతి జాగ్రత్తగా ఒక్కొక్క రాయిని తొలగిస్తూ కూలగొట్టింది. ఇంతవరకు 30 శాతం పునర్నిర్మాణం పని పూర్తయింది.

(ఆ) పర్యాటక శాఖ సమకూర్చిన నిధులతో రాష్ట్రంలోని పర్యాటనను ప్రోత్సహించడానికి ప్రాధాన్యతపై ఇదే రకమైన చారిత్రాత్మక స్మారక చిహ్నాల సంరక్షణ పనులలో ఈ శాఖ సాంకేతిక సిబ్బంది నిమగ్నమయి వున్నందున, గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి పనులను చేపట్టలేదు.

(ఇ) ఆ దేవాలయ పునర్నిర్మాణంలో మిగిలిన 70 శాతం పనిని ఒక సంవత్సరంలోపున పూర్తి చేయడమవుతుంది.

శ్రీ డి.గోపాల్ : మేడమ్ స్పీకర్, మంత్రిగారు చాలా సంతోషకరమైన వార్త చెప్పారు. గత ఐదున్నర సంవత్సరాల నుంచి పెండింగ్‌లో వున్న ప్రాజక్టను ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామని అంటున్నారు. అసలు ఆ ప్రాజక్ట్‌కు ఎంత డబ్బు కేటాయించారు? ఎందుకంటే సాంకేతిక నిపుణులు లేక పనులను ఆపామని వారు చెబుతున్నారు. కాని నాకు తెలిసిన సమాచారం ప్రకారం దానికి డబ్బు లేదని తెలిసింది. ఆ ప్రాజక్ట్‌కు ఎంత డబ్బు రిలీజ్ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, రాష్ట్రంలోని హిస్టారికల్ మాన్యుమెంట్స్‌ను ప్రొటెక్ట్ చేయడానికి, పునరుద్ధరించడానికి ఎలెవెంత్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా రు.1.00 కోటి మన స్టేట్ గవర్నమెంట్‌కు వచ్చింది. ఎస్టిమేషన్లను తెప్పించుకుని, నేను హామీ ఇచ్చిన విధంగా ఆ దేవాలయాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేయడానికి ఆ డబ్బుల నుంచి ఎంత ఖర్చయినా సరే, ప్రభుత్వ పరంగా ప్రయత్నాలు చేస్తాము.

MADAM SPEAKER: Question Hour is over. Now tea break for fifteen minutes.

(The House then adjourned at 10.02 a.m. for tea break.)

---

(సభ తిరిగి ఉ. **10.29** నిలకు సమావేశమైంది)
(డా. ఎం.వి కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

CHAIRMAN: All papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of the Annual Accounts and the Audit Report thereon of Andhra Pradesh State Road Transport Corporation for the year 1998-99, as required under Section 33(4) of Road Transport Corporation Act, 1950.

2. A copy of the Notification issued in G.O.Ms.No.335, Health, Medical & Family Welfare (E2) Department, dt.12.10-2000, as required under Section 15(2) of A.P.Educational institutions (Regulation of admission and Prohibition of Capitation Fee) Act, 1983.

3. A copy in each of the following Notifications issued, prohibiting strikes in the Nizam's Institute of Medical Sciences, as required under Section 2(2) of the Andhra Pradesh Essential Services Maintenance Act, 1971.

| **Sl.No.** | **G.O.Ms.No.& Date** |
|---|---|
| 1. | G.O.Ms.No.424, H.M. & F.W. (E2) Department, dt.17-7-1999 |
| 2. | G.O.Ms.No.11, H.M.& F.W.(E2) Department, dt.4-1-2000 |
| 3. | G.O.Ms.No.239, H.M.& F.W.(E2) Department, dt.24-7-2000 |
| 4. | G.O.Ms.No.36, H.M.& F.W.(E2) Department, dt.23-1-2001 |

4. A copy of the 29th Annual Report of Andhra Pradesh State Trading Corporation Limited for the year1998-99, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

5. A copy of the Notification issued in G.O.Ms.No.307, Industries & Commerce (SSI) Department, dt.11-10-1999, as required under Section 7 C of the Interest on Delayed Payments to Small Scale and Ancilliary Industrial Undertakings (Amendment) Act, 1998.

### అనుగత చట్ట నిర్మాణ సమితి నివేదిక సమర్పణ

SRI DADI VEERABHADRA RAO (Anakapalli) : Sir, I beg to present:

"The First Report of the Committee on Subordinate Legislation (2000-2001)."

CHAIRMAN: Report presented. Now, I request the Ministers to move their Demands for Grants.

ఉ.10.30

### **2001 – 2002** సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **II** – గవర్నరు, మంత్రి మండలి
అభ్యర్థన నెం. **IV** – ఎన్నికలు
అభ్యర్థన నెం. **XI** – ప్రధాన పరిపాలన
అభ్యర్థన నెం. **LV** – ఇనఫర్మేషన్ టెక్నాలజీ
అభ్యర్థన నెం. **I** – రాష్ట్ర శాసన మండలి
అభ్యర్థన నెం. **XXVIII** – సమాచారం, ప్రచారం
అభ్యర్థన నెం. **LII** – టూరిజం

SRI P. ASHOK GAJAPATHI RAJU: ( DEPUTISING THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.8,87,48,000/-

under Demand No.II - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.5,86,60,000/- under Demand No.IV - Elections."

"That the Government be granted a sum not exceeding Rs.84,32,16,000/- under Demand No.XI - General Administration."

"That the Government be granted a sum not exceeding Rs.69,88,43,000/- under Demand No.LV - Information Technology and Communications."

SRI P. ASHOK GAJAPATHI RAJU(DEPUTISING THE MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.23,50,13,000/- under Demand No. I - State Legislature."

Dr.N. SIVA PRASAD: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.59,07,87,000/- under Demand No.XXVIII - Information and Publicity."

SRI E. PEDDI REDDY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.41,78,36,000/- under Demand No.41,78,36,000/- under Demand No.LII - Tourism."

CHAIRMAN: Demands moved. Cut-Motions from Sl.No.814 to 849 are deemed to have been moved.

CHAIRMAN: Upto 1.30 P.M we are setting apart time for Special Mentions.

## సభా కార్యక్రమము

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, నిన్న సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారు ఎస్.సి. బ్యాక్‌లాగ్ ఫిలప్ చేసే విషయంలోనూ, ఎస్.సి. ఫైనాన్స్ కార్పోరేషన్‌కు మిగిలిన సోషల్ వెల్ఫేర్ యాక్టివిటీలు, కేంద్రప్రభుత్వము నుండ వచ్చిన నిధుల మళ్లింపు విషయాలలో స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. అది ఇంతవరకు ప్లేస్ చేయలేదు. ఎప్పుడు పెడతారో చెప్పాలి.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పిన విషయాన్ని వెరిఫై చేయాలి. వెరిఫై చేసి whatever has to be done will be done.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- వెరిఫై చేసేదేమిటండి. నిన్న హౌజ్‌లో మాట్లాడినప్పుడు మంత్రి గారు చెప్పడం జరిగింది. నిన్న మంత్రి గారు ప్రభుత్వం తరపున ఆ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి చెప్పారు.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- మంత్రి గారు హౌజ్‌లో లేరు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మంత్రి గారు వస్తున్నారు. ఎప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తారో చెప్పమనండి.

శ్రీమతి కె. పుష్పలీల :- అధ్యక్షా, నిన్న స్పీకర్ గారు అలా చేయలేదని చెప్పారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, హౌజ్‌లో ఇంతకంటే ఛండాలమైన, దుర్మార్గమైన విషయం మరొకటి లేదు. హౌజ్‌లో అలా చేయడం లేదేమిటండి. మీరు పెడతామన్నారు. హౌజ్‌లో అలా చేయడమేమిటి ? ఇదెక్కడి న్యాయం.

(అంతరాయం )

శ్రీ కె.విద్యాధరరావు;- అధ్యక్షా,

డా. పి. శంకరరావు :- ఎవరంటే వారు లేచి సమాధానం చెపుతారా ? అధ్యక్షా.

శ్రీ కె.విద్యాధరరావు;- అధ్యక్షా, ఎవరంటే వారా, శంకరరావు లాంటి అనుభవజ్ఞులు ఇలా మారిపోవడం దురదృష్టకరం. బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ విషయం గురించి గౌరవ ప్రతిపక్షనాయకులు నిన్న అడిగిన మాట వాస్తవం. మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పిన మాటా వాస్తవమే. నేను ఇమ్మీడియట్‌గా కరెక్ట్ చేయడం జరిగింది. అన్ని శాఖలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ సమాచారాన్ని ఒకే రోజు ఎట్లా తెప్పించుకొని ఇస్తారని మంత్రి గారితో అంటే వారు తిరిగి క్లారిఫికేషన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే, వారు స్పీకర్‌గార్ని అడిగి క్లారిఫికేషన్ తీసుకోవడం జరిగింది. I have not permitted అని చెప్పారని మంత్రి గారు నాతో చెప్పారు. How is it that within 24 hours the Hon'ble Minister for Social Welfare will make statement about all the backlog vacancies? Otherwise, I try to draw your attention. Yesterday, the House Committee - Not House Committee - I am sorry. నిన్న ఎస్.సి. కమిటీ రిపోర్టుని సభకి సమర్పించింది. On that the Government is taking necessary action.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఇంతకంటే దుర్మార్గమైన విషయం మరొకటి ఉండదు. హౌజ్‌లో ఒప్పుకొని మేము ఒప్పుకోలేదు, స్టేట్‌మెంట్ ఇవ్వమంటే ఎట్లా ? ఇది హైటెక్ ప్రభుత్వం, వివిధ శాఖలో ఎస్.సి. ఎస్.టి. ల బ్యాక్‌లాగ్ పోస్టులు ఎన్ని ఉన్నాయి, షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ఫండ్స్ డైవర్షన్ ఏమేరకు జరిగింది, షెడ్యూల్డ్ కులాల ప్రయోజనాలకు సంబంధించి బడ్జెటులో పెట్టిన డబ్బులు ఏమేరకు ఖర్చు చేయలేదు, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులు ఎవరి ప్రయోజనాలకు వాడుకొన్నారో చెప్పాలంటే, వాటికి సంబంధించిన వివరాలు సభలో పెడతామని పెట్టడం లేదు. వీరిది హై టెక్ ప్రభుత్వం అని చెప్పుకొంటారు. సంబంధిత సమాచారాన్ని 24 గంటల్లో పెట్టమంటే ఇంకా పెట్టకపోతే ఎట్లా ? ఎప్పుడు పెడతారు. నిన్న మంత్రి గారు ఒప్పుకొన్నారు. ఇ- గవర్నెన్స్ వచ్చిన తరువాత మేము పెట్టలేమంటే ఇది చాలా అన్యాయం. ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదు.

శ్రీ వై.రామకృష్ణుడు :- ఈ అంశంలో విస్తృత సమాచారం తెప్పించుకోవాల్సి ఉంటుంది. దీని విషయంలో హౌజ్‌లో కమిటయ్యాక, పూర్తి సమాచారాన్ని సభముందుంచాలంటే కొంత సమయం కావాలని ఆల్‌రెడీ మంత్రిగారు స్పీకర్ గార్ని పర్మిషన్ అడగడం జరిగింది. స్పీకర్ గారు సభ్యులతో మాట్లాడతామని అన్నారు. కొంత సమయం కావాలని మంత్రి గారు వెళ్లి రిక్వెస్ట్ చేయడం జరిగింది. The issue is before the Hon'bleSpeaker and the Hon'ble Speaker will have to decide.

ఉ.10.40

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- వారిదగ్గర సమాచారం లేకపోతే రేపైనా స్టేట్‌మెంట్ ఇప్పించండి. తేది 31.1.2001 స్టేట్‌మెంట్ నా వద్ద ఉంది. ఈ రిపోర్టు ప్రకారం 13,740 పోస్టులు ఎస్‌సిలకు, ఎస్‌టిలకు బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. కోర్టు డైరెక్షను ప్రకారం వీటిని ఫిలప్ చేయాల్సిన అవసరం ఉంది. కాని అలా చేయకుండా ధిక్కారం చేస్తున్నారు. ఏదో విధంగా ప్రక్కకు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. వివరాలు మేము కలెక్టు చేయలేము, మా వద్ద లేదు అనడం పొరబాటు. లేదా రేపు అని చెప్పండి.

CHAIRMAN: Rajasekhara Reddy garu, are you going to discuss? The Minister said that she would give statement.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- షెడ్యూల్డు తరగతులకు సంబంధించి, వందలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. హాస్టళ్లలో సబ్బులు, టవల్సు ఇవ్వడం లేదు. పిల్లలకి జబ్బులు వస్తే పట్టించుకునే వాళ్లు లేరు. ఇది అన్యాయం కాదా?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఇది అన్యాయం. మేము మాట్లాడుతున్నపుడు మైక్ కట్ చేస్తారు. మేము మాట్లాడటం అయినాక వారిని మాట్లాడమని చెప్పండి.

ఛైర్మన్ :- ఆన్సర్ చెబుతున్నారు. రెండు నిమిషాలు. I have called the Minister for Legislative Affairs. It is not that the mike is cut forcibly. Let the Minister for Legislative Affairs clear your doubt.

డా. పి. శంకరరావు :- ఎట్లా ఇస్తారండి మధ్యలో వేరే వారికి?

ఛైర్మన్ :- శంకరరావు గారూ,the Minister for Social Welfare will give statement.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మైక్ సిస్టం మీ కంట్రోల్‌లో ఉందా లేదా? వారు లేవగానే నాకు మైకు ఎందుకు కట్ అవుతుంది?

CHAIRMAN: I have given permission for the Minister for Legislative Affairs.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, నిన్న రాజశేఖరరెడ్డి గారు ఇప్పుడు చదివిందే చెప్పడం జరిగింది. మినిస్టరు గారు స్టేట్‌మెంటు ఇస్తామని అన్నారు. రాజశేఖరరెడ్డి గారు ఇచ్చిన ఫిగర్సు ఆన్ హేండ్ ఇవ్వలేము, గవర్నమెంటు కాబట్టి. We are committed to the Assembly Proceedings. గవర్నమెంటు వెరిఫై చేసుకుని ఇవ్వాలి. స్పీకరు గారిని టైము అడిగితే వారు సంబంధిత మెంబరుతో చెబుతామని అన్నారు. మాట్లాడతామని అన్నారు. Now, the issue is before the Hon'ble Speaker. కాబట్టి దీని మీద టైము వృధా చేయాల్సిన అవసరం లేదు. ఇప్పుడు చెబుతున్న ఫిగర్సు నిన్న చెప్పినవే. మళ్లీ చెప్పాల్సిన అవసరం లేదు. Today is exclusively allocated for the Special Mentions for Hon'ble Members pertaining to their Assembly Constituencies. వాళ్లకు పర్మిషను ఇవ్వండి. We are likely to get information and we will submit the information to the Hon'ble Members.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, it is a casual way. ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన ప్రయోజనాల గురించి ఈ ప్రభుత్వం చూపిస్తున్నది It is callous and negligent way. .నెగ్లిజెన్స్‌కు అద్దం పడుతున్నది. ఈ వ్యవహారం నిన్న చెప్పి, ఈ రోజు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ రోజు అసెంబ్లీలో మమ్ములను తప్పుదోవ పట్టించగలరేమో గాని, రాష్ట్రంలో ప్రజలందరినీ తప్పుదోవ పట్టించలేరు. ఎస్సిల ప్రయోజనాల పట్ల మీ వైఖరి తేటతెల్లం అవుతోంది. ఇది తప్పు. చాలా గట్టిగా దీనిని ప్రొటెస్టు చేస్తున్నాము. చెప్పిన మాట తప్పుతున్నారు. ఈ వాస్తవాలు బయటపడతాయని, విషయాలు పదిమందికీ తెలుస్తాయని ఇట్లా చేస్తున్నారు. మీరు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని మేము స్ట్రాంగ్‌గా ప్రొటెస్టు చేస్తున్నాము

CHAIRMAN: Today, we are taking up Special Mention. I request the Hon'ble Members to co-operate with the House.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, దానికి వెళ్లే ముందు ఒక్క విషయం. మీరు దయతో మెంబర్సుకి అవకాశం ఇస్తున్నారు. ఒక్కొకరికి రెండు మూడు నిముషాలు టైము ఇస్తున్నారు. ఈ సమయంలో చాలా మంది మినిస్టర్లు హౌసులో లేరు. నా రిక్వెస్టు ఏమిటంటే, ఇది అయ్యేంతవరకూ అందరు మంత్రులను కూర్చోబెట్టండి.

## జీరో అవర్

శ్రీ ఎం. శిఖామణి :- అధ్యక్షా, తమకు మనవి చేసేది ఏమనగా కర్నూలు జిల్లా , బెనగల్లు మండలం, బ్రాహ్మణదొడ్డి గ్రామం లో పోలీసుల అరాచకం, రాక్షస రాజ్యం కొనసాగుతున్నాయి. ఈ గ్రామంలో సుమారు 30 గుడిసెలలో 200 మంది వడ్డెర కులాలకు చెందిన వారు నివశిస్తున్నారు. సుమారు 100 ఎకరాల భూమి సాగు చేస్తున్నారు. వరి, మిరప, ఉల్లి, కొబ్బరి పండిస్తున్నారు. తమకు మనవి చేసేది, ఒక కిరాయి హంతకుడు బాలాజీ అనే అతను హేమంత్‌తో కలిసి 1990లో వడ్డె లింగన్నను హతమార్చేడు. 1996లో వడ్డె వెంకటేశు, మరో లింగన్న అనే ఆయనను హతమార్చడానికి ప్రయత్నం చేశారు. 1990లో హనుమంతు అనే ఆయనను హత్య చేసి, ఎంతో మంది మహిళలను మానభంగం చేశారు. దీనికంతటికీ కారణం, అధ్యక్షా, మా యొక్క విలువైన భూముల కొరకే ఇది. తేది 14.11.2000న కిరాయి హంతకుడు బాలాజీ హత్యకు గురయినాడు. దీనికి గ్రామస్థులు బాధ్యులని కర్నూలు డిఎస్పి, బెనగల్లు ఎస్ఐ వారి స్టాఫ్‌తో వచ్చి ఈ గ్రామంపై దాడి చేసి, నానా బీభత్సం సృష్టించారు. అధ్యక్షా, తదుపరి గుడిసెలు తగలబెట్టారు. ఆస్తులను బయట పడేశారు. మహిళలను నగ్నంగా ఊరిలో తిప్పేరు. రూ.2 లక్షల విలువైన ధాన్యాన్ని అమ్ముకున్నారు. పిల్లలను స్కూళ్లకు వెళ్లనీయడం లేదు. కర్నూలు డిఎస్పి, ఎస్ఐ ఈ భూములను వేలం వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, మీతో మనవి చేసేది, దీనిపై వెంటనే తగు చర్య తీసుకుని, ఆ గ్రామ ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను. అట్టి పోలీసు అధికారులను తగు రీతిగా శిక్షించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, పోలీసులు గ్రామంలోని వడ్డెరల పంటలను కోసుకుని పోయారు. వారిని గ్రామంలోనికి రానివ్వకుండా పోలీసు స్టేషనులోనే చిత్రహింసలు పెట్టి, తెలుగుదేశం పార్టీ వారి మద్దతుతో ఇలా చేస్తున్నారు. పోలీసు రాజ్యమా ఇది? లేక ప్రజాస్వామ్యమా? పోలీసులపై తగు చర్య తీసుకుని గ్రామంలోని వడ్డెరలకు తగు రక్షణ కల్పించాలి. ఈ విషయం పత్రికలలో కూడా రావడం జరిగింది. ఆ పేపర్ కటింగ్సు కూడా మీ ముందు ఉంచుతున్నాను. కనుక హౌస్ కమిటీని వేసి పోలీసులపై కేసులు పెట్టి, వడ్డెరలను రక్షించాలని కోరుతున్నాను. గ్రామంలో చిత్రహింసలు పెడుతున్నారు. కాంగ్రెసు పార్టీకి ఒక రూలు, తెలుగుదేశం పార్టీకి ఒక రూలూనా? రాయలసీమలో సహజంగా హత్యలు జరుగుతూ వుంటాయి. ఆ డిఎస్పి, ఎస్ఐ లపై ఏం చర్యలు తీసుకుంటారు? హోం మినిస్టరు గారికి తమద్వారా మనవి చేస్తున్నాను.

ఉ.10.50

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి నుంచి రిప్లయి అడగడం లేదు. దయచేసి అర్థం చేసుకోండి. మామూలుగా స్పెషల్ మెన్షన్సు, జిరో అవర్లో మేము నోట్ చేసుకున్నాము ఆ విధంగా చెప్పనీయండి. సభ్యులు అందరు లేవనెత్తిన అంశాలను 15 రోజులు లేక పోతే ఒక నెల లోపల వాటికి సమాధానం ఇస్తామని చెప్పమవండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రభుత్వం కూడా చాలా పర్టిక్యులర్‌గా ఉన్నది. క్యాబినెట్ మినిస్టర్సు అందరు కంప్లసరిగా హౌస్‌లో ఉండమన్నాము. సభ్యులు వారి వారి నియోజక వర్గాల సమస్యలు రైజ్ చెసుకొంటూరు కాబట్టి వీలైనంతవరకు వాళ్లు చెప్పినటువంటి ఇస్యూస్ మీద రియాక్ట్ అవ్వాలని అనుకొన్నాము. ప్రభుత్వం దగ్గర సమాచారం వుంటే చెప్పాలని అనుకొన్నాము. ఒకవేళ లేనట్లయితే తప్పకుండా దాని మీద చర్య తీసుకొని సంబంధించిన సభ్యులకు తప్పకుండా సమాచారం పంపిస్తాము.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, శిఖామణిగారు మెన్షన్ చేశారు. నేను రాసుకొన్నాను. ఇంకా ఏమైన ఫర్దర్ సమాచారం వుంటే ఇవ్వమనండి వి విల్ డిఫనెట్‌లీ యాక్ట్ ఆన్ ఇట్.

శ్రీమతి జి. అరుణకుమారి (చంద్రగిరి) : అధ్యక్షా, ఎస్.వి. యూనవర్శిటీలో ఇంజనీరింగ్ కాలేజిలో పి. మాధవరావు అనే విద్యార్థి 17-3-2001 రోజున తిరుపతి - కాకినాడ ప్యాసెంజర్ క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు బిటెక్ 2వ సంవత్సరం చదవుతున్నాడు. కారణాలు ఏమిటంటే ఇంజనీరింగ్ కాలేజిలో సరైన బోధనా సిబ్బంది లేకపోవడం .ఇసిఇటి ద్వారా ఎంపిక అయిన విద్యార్థులను నిర్లక్ష్యం చేయడం, పర్మినెంట్ టీచింగ్ స్టాఫ్ లేకపోవడం , అన్‌క్వాలిఫైడ్ టెంపరరీ టిచర్సును అక్కడ పెట్టడం జరుగుతావున్నది. జనవరిలో పరిక్ష నిర్వహిస్తామని మార్చిలో నిర్వహించడం ఔట్ ఆఫ్ సిలబస్ ఇవ్వడం మొదటి సంవత్సరం క్వొశ్చన్ పేపర్‌ను రెండవ సంవత్సరం ఇవ్వడం, సెప్టెంబరు, 2000 పేపరును యధావిధిగా మార్చి 2001లో ఇవ్వడం ఓల్డు మోడల్ క్వొశ్చన్ పేపర్సు ఇవ్వడం జరుగుతోంది. ఇందులో 1100 మంది రెగ్యులర్ స్టూడెంట్సు ఉన్నారు.పార్టుటైమ్ విద్యార్థులు 360 మంది ఉన్నారు. 300 మంది స్టాఫ్‌కు 50 మందే ఉండడం జరుగుతావున్నది. ఎంసిఎకు పూర్తిగా స్టాఫ్ లేరు. 1990 నుంచి హాస్టల్ ఫెసిలిటి లేదు, రిక్రూట్‌మెంటు లేదు. మాధవరావుకు మొదటి సంవత్సరంలో 80 శాతం మార్కులు వచ్చాయి. రెండవ సంవత్సరం 90 శాతం మార్కులు వచ్చాయి. 19వ తేదీన విద్యార్థులు ధర్నా కూడా చేశారు. అతను ఒక మెకానిక్ కుటుంబానికి చెందిన వ్యక్తి. శుక్రవారం జరిగినటువంటి పల్సు అండ్ డిజిటల్ సర్క్యూ పరిక్షలో వారికి అర్థ ం కాని విధంగా ఔట్ ఆఫ్ సిలబస్ ఇవ్వడంవల్ల అతను పరిక్ష రాయలేక ఆత్మహత్య చే సుకొన్నాడు. ఈ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రెషియా ఇవ్వాలి. ఈవినింగ్ కాలేజి విద్యార్థులకు హాస్టలు సదుపాయలు కల్పించాలి, క్వొశ్చన్ పేపర్సు తప్పులుతడకగా ఇచ్చి విద్యార్థులయొక్క జీవితాలతో ఆడుకొంటున్నవారిపై చర్యలు తీసుకోవాలి. ఈ విషయం అంత పేపర్లో వచ్చింది. దీనిపైన మంత్రిగారు స్పందించి వెంటనే తగిన చర్య తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.రాజేంద్రప్రసాద్:అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం నోటు చేసుకోవడం జరిగింది. మానోటీస్‌కు కూడా వచ్చింది. ఆత్మహత్య ఎందుకు జరిగింది దాని మీద ఎంక్వైరీ వేశాము. దాని మీద ఇంకా రిపోర్టు రావలసి వుంది . రిపోర్టు వచ్చిన తరువాత గౌరవ సభ్యురాలికి విషయాలు అన్నీ తెలియచేస్తాను.

శ్రీ డా.పి.శంకరరావు:అధ్యక్షా, రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి. పాపులేషన్ 25 శాతం ఉన్నది . రాష్ట్రంలో జుడిషియల్ అధికారాలు కలిగిన శాశ్వత ఎస్సి, ఎస్.టి. కమీషన్ ఏర్పాటు చేయాలి. ఎస్.సి, ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్సులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కల్పించాలి. మైనారిటీస్, మహిళా కమీషన్ తరహాలో దీనిని పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎస్.సి., ఎస్.టి.లపైన అన్‌టచ్‌బులిటీ, అత్యాచారాలు, అవమానాలు, కులవిచక్షణ , సాంఘిక బహిష్కరణ, స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయిన తరువాత కూడా ఇవి కంటిన్యూ అవుతున్నాయి. ఇది చాలా ఇంపార్టెంట్ అయిన సమస్య, దీని విషయంలో కమీషన్ వేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఏ మంత్రిగారు నోటు చేసుకొంటున్నారు.

చైర్మన్: నోటు చేసుకొంటున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోటు చేసుకోవడం జరిగింది. తగిన చర్య తీసుకొంటాము.

శ్రీ పి.రామసుబ్బారెడ్డి: (జమ్మలమడుగు) అధ్యక్షా, గాలేరు – నగరి అంతర్భాగమైనటువంటి గండికోట హెడ్ రెగ్యులేటరుకు కెనాల్ ఎన్‌లైన్‌మెంటు కొరకు అక్కడ ల్యాండ్ ఎక్వైర్ చేయకుండానే 1994లో పెద్ద,పెద్ద డ్రిల్ బిట్సు తయారు చేయడం జరిగింది. ఇప్పటికి 6 సంవత్సరాలు అయినప్పటికి సెట్టివారిపల్లె, వేమవరం, కమ్మవారిపల్లి , చింతకుంట అనే గ్రామాలుఉన్నాయి. అక్కడ చిన్నకారు, సన్నకారు రైతులకు 1994 నుంచి పొలాలు వ్యవసాయానికి పనికి రాకుండా కాంపెన్‌జేషన్ పే చేయకుండా చాలా నష్టపోతున్నారు. అక్కడి రైతులకు వెంటనే కాంపెన్‌జేషన్ ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఉ.11.00

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వివరంగా దానిని పరిశీలించి రైతులకు న్యాయంచేస్తాను.

శ్రీ ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్) : అధ్యక్షా, ఈ విషయం మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌కు సంబంధించినది. రంగారెడ్డి జిల్లాలో పడమటి భాగానకల వికారాబాద్, తాండూరు, పరిగి, చేవెళ్ల నియోజకవర్గాలకు మరియు హైదరాబాదుకు మంచినీరందించే ఉస్మాన్‌సాగర్, గండిపేట ఏరియాలు పూర్తిగా పరీవాహక ప్రాంతంగా ఉన్న పరిస్థితుల్లో అక్కడ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ రూపకల్పనచేసి ప్రజలను ఆదుకోవాలనే ఒక మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు తన పర్యటనలో భాగంగా ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు స్పెషల్ ప్యాకేజ్ క్రింద రూ.15 కోట్లు ఎనౌన్స్ చేశారు. దయచేసి ఆ ఎమౌంట్‌ను రిలీజ్ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన విషయం నోట్‌చేసుకున్నాను, తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ పి. బాబూమోహన్ (ఆందోల్) : అధ్యక్షా, సింగూరు ప్రాజెక్ట్ నా నియోజకవర్గంలో ఉన్నది. సింగూరు ప్రాజెక్ట్ నుండి హైదరాబాద్, సికింద్రాబాద్‌వాసులకు మంచినీరు అందిస్తున్నారు. ఈ మధ్యన అదర్ లైన్స్ కూడా ఇస్తామని అన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారిని అడిగితే వారు ఇవ్వటంలేదని, అయితే దానిగురించి ఆలోచిస్తామని చెప్పారు. మా నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలు ఈ విషయంలో ఇబ్బందులుపడుతున్నారు. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఎన్నో గ్రామాల్లో ఎంతోమంది రైతులు భూములను పోగొట్టుకున్నారు. సింగూరు ప్రాజెక్ట్ క్రింద ఉన్న 7, 8 గ్రామాలకు ఇంకా కాంపెన్‌సేషన్ రావాలి. బైఎలక్షన్స్ సమయంలో మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారిని అడి గాను. వారు హామీ ఇచ్చారు. తదనుగుణంగా జి.ఓ. కూడా రిలీజ్ చేయటం జరిగింది. జి.ఓ. రిలీజ్ అయి మూడు సంవత్సరాలు

అయినది. ఈరోజువరకు అధికారులు పేమెంట్స్ చేయటంలేదు. నాకు కారణాలు ఏమిటో తెలియటంలేదు. మంత్రిగారు వారిని మందలించాలని కోరుతున్నాను. సత్వరమే కాంపెన్సేషన్ ఇప్పించటానికి చర్యలు తీసుకోవాలి. సింగూర్ విలేజ్ ఒకటి ఉన్నది. వర్షాకాలంలో ఆ గ్రామం అంతా నీటితో మునిగిపోతుంది. తేళ్లు, పాములు గ్రామాలలోకి రావటంవల్ల గ్రామవాసులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. చాలాసార్లు ఈ విషయం నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువచ్చాను. ఆ విలేజ్‌ను షిఫ్ట్ చేయటం కోసం 35 ఎకరాల భూమిని కూడా ఎక్వయిర్ చేపించాను. టౌన్ ప్లానింగ్ కమిషనర్ నుండి అప్రూవల్ తీసుకున్నాను. ఇది జరిగి మూడు నెలలు అయినది. ఈ పనిని చేస్తున్న ఒక అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. సి.ఎమ్.గారిని, మినిష్టర్‌గారిని, కమిషనర్‌గారిని కలిసి ఆ అధికారిని రిలీవ్ చేయవద్దని, ఒక నెల రోజులపాటు వారిని అక్కడే ఉంచాలని కోరాను. 10, 12 సంవత్సరాలనుండి ప్రజలు అక్కడ ఇబ్బందులుపడుతున్నారని చెప్పాను. అయినప్పటికీ ఆ అధికారిని రిలీవ్ చేశారు. ఫైల్ మూటగట్టి ప్రక్కన పడేశారు. దయచేసి ఇంతమందికి నీరు ఇస్తున్న సింగూరు ప్రాంత ప్రజలను ఈ ఇబ్బందులనుండి ఆదుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు: సింగూరు భూసేకరణ విషయం, సబ్‌మెర్జ్ అయిన సింగూరు విలేజ్ విషయం గౌరవసభ్యులు చెప్పారు. ఈ రెండు విషయాలు నోట్ చేసుకున్నాను. అధికారి ట్రాన్స్‌ఫర్ అయినప్పటికీ ఫైల్ తెప్పించుకుని పరిశీలించటం జరుగుతుందని బాబూమోహన్‌గారికి తెలియచేస్తున్నాను.

శ్రీ పి. డేవిడ్‌రాజు (సంతనూతలపాడు) : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం మేజర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారికి సంబంధించినది. నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద ఆయకట్టు చివరి భూములు సంతనూతనపాడు, ఒంగోలు నియోజకవర్గాలకు సంబంధించినది. ఇక్కడ ఉన్న 1,60,000 భూములపై రైతాంగం అంతా ఆధారపడి ఉన్నారు. సాగునీరు సక్రమంగా అందక ప్రజలందరూ ఎన్నో ఇబ్బందులుపడుతున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు పట్టణానికికూడా మంచినీరు నాగార్జునసాగర్ కాలువల ద్వారానే సప్లైచేయవలసిన పరిస్థితి ఉన్నది. ప్రతి సంవత్సరం సాగునీరుకు, త్రాగునీరుకు ఈ ప్రాంత ప్రజలందరూ ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యమంత్రిగారు మా జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలో చీమకుర్తి మండలంలోని రామతీర్థంవద్ద ఒక జలాశయం నిర్మిస్తే సాగునీరు, త్రాగునీరు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పి ఈ ప్రాంత రైతులందరూ కోరిన సమయంలో తప్పనిసరిగా ఒక జలాశయాన్ని శాంక్షన్ చేస్తామని హామీ ఇచ్చారు. గత శాసనసభ సమావేశాల్లో ఇరిగేషన్ డిమాండ్స్‌లో నేను ఈ విషయం ప్రస్తావించినప్పుడు మంత్రిగారు మండవ వెంకటేశ్వరరావుగారు కూడా అసెంబ్లీలో స్పష్టంగా హామీ ఇచ్చారు. కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని రామతీర్థం జలాశయం పనులను ఎప్పుడు శాంక్షన్ చేస్తారు, శాంక్షన్ చేసిన తరువాత ఇన్వెస్టిగేషన్ పనులను ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పాలని కోరుతున్నాను. కేవలం రూ.15 కోట్ల అతి తక్కువ వ్యయంతోనే ఈ ప్రాజెక్ట్ పూర్తిచేసే అవకాశం ఉన్నది కాబట్టి గౌరవమంత్రివర్యులు ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. అధ్యక్షా, మా ప్రాంతానికి సంబంధించి కమర్షియల్ టాక్సెస్ మినిష్టర్‌గారికి, ఫారెస్ట్ మినిష్టర్‌గారికి సంబంధించిన మరొక ప్రధానమైన సమస్య ఉన్నది. 1999 జులైలో సుబాబుల్ రైతులయొక్క విజ్ఞప్తి మేరకు మధ్య దళారీ వ్యవస్థను తొలగించివేసి మార్కెట్ కమిటీలద్వారా రైతాంగం ఈ సుబాబుల్ పంటను అమ్ముకునేందుకు ముఖ్యమంత్రిగారు అవకాశం కల్పించారు. ఆ జి.ఓ.కు రేపటితో అనగా మార్చి 31వ తేదీతో గడువు పూర్తవుతుంది. కాబట్టి ఈ జి.ఓ.ను మరొక మూడు సంవత్సరాలపాటు ఎక్సెండ్ చేయాలని జిల్లాలో ఉన్న సుబాబుల్ రైతులందరూ కోరుతున్నారు. జిల్లా కలెక్టర్‌కూడా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లెటర్ వ్రాశారు. ఈ రెండు విషయాలపై స్పష్టమైన హామీలు సంబంధిత మంత్రులద్వారా ఇప్పించవలసినదిగా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఆల్‌రెడీ దీనిపై యాక్షన్ తీసుకున్నాము.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు రామతీర్థం విషయం చెప్పారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న సమస్యలు అర్థంచేసుకుని ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే నిర్వహించమని ఆదేశాలు ఇచ్చాము. సర్వే రిపోర్ట్‌కు అనుగుణంగా చేయటం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు (భీమునిపట్నం) : అధ్యక్షా, ఇది పురపాలశాఖామంత్రిగారికి సంబంధించిన విషయం. భీమునిపట్టణం పురపాలక సంఘం ఏరియాలో 50, 60 సంవత్సరాలనుండి కొంతమంది మేదర్లు ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటున్నారు. వారు ఆ భూములకు పట్టాలు కావాలని కోరటం, దానిపై పురపాలశాఖ ఎస్టిమేషన్ వేసి మంత్రివర్యులకు పంపించటం జరిగింది. పురపాలకశాఖామంత్రిగారు ఈ విషయాన్ని పరిశీలించి పట్టాలు ఇప్పించాలని కోరుతున్నాను. గత నెల రోజులుగా రోడ్డు విస్తరణ కార్యక్రమం జరుగుతున్నది. 60 అడుగుల రోడ్డు 80 అడుగులకు విస్తరించటంవల్ల సొంత స్థలాలు, ఇళ్లు, కొట్లు మొదలైనవి కోల్పోవటం జరిగింది. దీనిని పరిశీలించి తగినటువంటి కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. వారు నాకు ఇచ్చిన పిటిషన్స్ రెండూ తమరికి పంపిస్తున్నాను. వారికి న్యాయంచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: గౌరవసభ్యులు హౌస్ పట్టాలు, రోడ్డు వైడనింగ్ విషయాలు చెప్పారు. వారివద్ద ఉన్న రిప్రజంటేషన్ ఇవ్వవలసినదిగా వారిని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయచెప్పారు. వారివద్ద ఉన్న రిప్రజంటేషన్ ఇవ్వవలసినదిగా వారిని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ: ఫైనాన్స్ మినిష్టర్‌గారు, రెవెన్యూ మినిష్టర్‌గారు చూడాల్సిన అంశం ఇది. అధ్యక్షా, సంగారెడ్డి అసెంబ్లీ పరిధిలో బి.డి.ఎల్. ఫ్యాక్టరీ, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ లు నిర్మాణం చేయటం జరిగింది. ప్రజలు కొందరు వారి భూములన్నీ ఫ్యాక్టరీలకు ఇచ్చారు. భూములు తీసుకున్నప్పటికీ వారికి నష్టపరిహారం ఇప్పించటంలో జాప్యం జరుగుతోంది. అనేక సంవత్సరాలుగా వారు కోర్టుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ రైతులకు డబ్బులు రావటంలేదు. కోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ ఆ డబ్బులు పే చెయ్యటంలేదు. కనుక ఇమ్మీడియెట్‌గా పేమెంట్స్ జరిపి రైతులను ఆదుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Non-payment of compensation is what the Hon'ble Member said. We will definitely get looked into it early.

ఉ.11-10

SRI ASADUDDIN OWAISI: Sir, this issue relates to Hyderabad Publc School, Begumpet. The Board of Governors is planning to remove one of the efficient Principals whom the School has seen in the last few years. After a turbulent time when the previous Principal was there, lot of corruption took place. From the last one year there is one Major General(Retd.), K.L.Saldhana, who is doing exceptionally good job and increasing the quality of education. The staff and students of the School are very happy with his performance. Now the Board is trying to remove him. Today at 5.00 p.m. they are holding a meeting with Secretary to Government, Education, Sri Subba Rao. The Principal is doing a good job and the School is there for the last 125 years. He is much better than all other Principals. I request the Hon'ble Minister for School Education to kindly ensure that the Board of Governors does not remove him. For the first time the students of this 125 years old School are going on strike over this.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ఈ రోజు జరగవలసివున్న బోర్డాఫ్ గవర్నర్స్ మీటింగ్‌ను పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. పేరెంట్స్, టీచర్స్ కూడా వచ్చి రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ప్రిన్సిపల్‌ను డీస్టెబిలైజ్ చేయాలన్న ప్రయత్నాలను మేము ఏరకంగానూ ఎంకరేజ్ చేయడం లేదు. The Principal will continue in Hyderabad Public School.

శ్రీ నోముల నరసింహయ్యఃఅధ్యక్షా, ఇది కులవివక్షతకు గురౌతున్న దళితులకు సంబంధించిన అంశం . నిన్ననే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. ఇది గౌ.సభ్యులందరికీ సంబంధించిన అంశం . ప్రత్యేకించి కులవివక్షత అనేది కొట్టవచ్చినట్లు అన్ని చోట్లా కనపడుతున్నది.

(అంతరాయం)

మా బాధ మాది. అందరి బాధ అందరిది...........అధ్యక్షా, నిన్న అడ్జర్న్‌మెట్ మోషన్ ఇచ్చినప్పుడు స్పెషల్ మెన్షనప్పుడు మాట్లాడమన్నారు. నేను గతంలో కూడా ఈ విషయాలను సభ దృష్టికి తెచ్చాను. సమాజం సాంకేతికంగా శరవేగంగా ముందుకు పోతున్న పరిస్థితుల్లో కూడా కుల వివక్షత కొనసాగడం మనం చూసున్నాము. అందులోనూ దళితులను హీనంగా చూస్తున్న పరిస్థితిని మనం ఇంకా చూస్తున్నాము. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసిన తరువాత వారు అనేక ఇబ్బందులకోర్చి జిల్లాలను తిరుగుతున్న సందర్భంలో ఆ కమిషన్ పర్యటిస్తున్న ప్రాంతాలలో అనేక విషయాలు బైటికి వచ్చాయి. ఆ విషయాలపై తగిన చర్య తీసుకొనడానికి జిల్లా యంత్రాంగాలు ఏనాడూ ప్రయత్నాలు చేయలేదు. ఇదీ దళితుల మీద మనం చూపిస్తున్న గొప్ప ప్రేమ. ఇప్పటికి కూడా హయ్యర్ ఎడ్యుకేషన్ఇన్‌స్టిట్యూషన్లలో ఇంకా ఈ కుల వివక్షత కొనసాగుతూనే ఉంది. కులం పేరుతో విద్యార్థులను దూషిస్తున్న పరిస్థితి ఉంది. ఇటువంటివి జరుగుతున్నా ప్రభుత్వం తమ దృష్టికి రాలేదన్న సాకుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తుందన్న ఉద్దేశంతో ఇంతకుముందు నేను కుల వివక్షతకు సంబంధించిన 40 అంశాలను తెలియజేయడం జరిగింది. వాటికి సంబంధించి ప్రభుత్వం నుండి ఎటువంటి సమాచారం రాలేదు. నిన్నగాక మొన్న నల్గొండ జిల్లాలో గిరిజన మహిళ మీద జరిగిన అత్యాచారానికి సంబంధించి ప్రభుత్వం ఆదుకునే చర్యలు ప్రకటించింది కాని ఇంతవరకు ఆ మహిళకు ఎక్స్‌గ్రేషియా రాని పరిస్థితి ఉంది. ఈ విషయం గురించి, మంత్రి గారికి, హోమ్ శాఖామాత్యులకు విన్నవించినప్పటికీ ఇంతవరకు ఏమీ ఫలితం కనపడలేదు. ఫిబ్రవరి 28న మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలంలో ఏఎన్ఎమ్ ఐన ఒక దళిత స్త్రీని ఒక ఎస్సై అక్రమ సంబంధం పెట్టుకొని వేధించి అనేక రకాల ఇబ్బందులు పెట్టినప్పటికీ దాని పై ఎటువంటి చర్యా తీసుకున్నట్లు లేదు. అదేవిధంగా ఫిబ్రవరి 4న రంగారెడ్డి జిల్లా ఘట్ కేసర్ మండలంలో వెంకటేష్ అనేఒక దళిత యువకునిపై దొంగతనం నేరం మోపి లాకప్‌లో వేసి చితకబాదారు. నేరం చేసిన వారి మీద చర్య తీసుకోవద్దనడం లేదు. కాని దిక్కులేని వాడు దళితుడని, ఆదరాభిమానాలు లేని వాడు దళితుడని చేయని నేరాలకు వాళ్లని రకరకాల హింసలకు గురిచేస్తున్నారు. వీటన్నింటిని గురించి నేను 20-3-2001నాడు ముఖ్యమంత్రి గారికి, స్పీకర్ గారికి అందరు శాసనసభ్యులకు తెలియజేయడం జరిగింది.ఈ ప్రభుత్వానికి దళితుల మీద ఏమాత్రం ప్రేమ ఉన్నా వెంటనే చర్య తీసుకోవాలి. ఈ దళితులపైన జరిగిన అత్యాచారాలకు గాని, అన్యాయాలకు కానీ కారకులైన వారిపై తీసుకోవలసిన చర్యలగురించి పట్టించుకునే నాథుడే లేడు. వారికి కేటాయించిన ఖాళీలను వారికి ఇవ్వకుండా ఏళ్ల తరబడి పోస్టింగులు జరపకుండాకాలం గడుపుతున్నారు. పెద్దలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అయితే వెంటనే ఇస్తారు. అదే దళితులకు సంబంధించినవైతే ఎంతో కాలయాపన చేస్తారు. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న వారిలో 90 శాతం మంది దళితులే. విలేజిసర్వెంట్స్‌గా పనిచేస్తున్నవారు ఎక్కువ మంది దళితులే. వాళ్లకు సక్రమంగా జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి ఉంది. కారణం దళితుల పట్ల ప్రభుత్వానికి గల చిన్నచూపే.

( అంతరాయం)

CHAIRMAN: You mention one incident in the Specal Mention. This is not the time to raise too many issues. There are so many other important problems. Kindly close it.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని నా నియోజక వర్గ సమస్యలపై మాట్లాడకుండా రెండు కోట్ల మంది దళితులకు సంబంధించిన సమస్యలపై, వారిపై జరుగుతున్న అరాచకాలు, అత్యాచారాలపై, వారికి జరుగుతున్న అవమానాలపై మాట్లాడుతున్నాను. దానిని కూడా వినే ఓపిక లేకుండా పోతున్నది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఏ జిల్లాలోనైనా ఎవరి మీద నైనా చర్య తీసుకోవడం ప్రారంభించారా? జస్టిస్ పున్నయ్య కమిషన్ పర్యటన సందర్భంలో ఈ దళితుల మీద జరుగుతున్న అత్యాచారాలు అనేకం వెలుగులోకి వచ్చాయని అనేక వార్తా పత్రికల్లో వచ్చాయి. ఐనప్పటికీ అటువంటి అత్యాచారాలను అరికట్టడం కోసం ఏ రకమైన చర్యలు తీసుకున్నారో చెప్పండి? మీరు ఎస్సీ కార్పోరేషన్‌కు గాని, ఎస్టీ కార్పోరేషన్‌కు గాని డబ్బులు కేటాయించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే వారి బ్రతుకులు ఏవిధంగా కొనసాగుతాయో ఒక్కసారి ఆలోచించండి. కాబట్టి వాళ్లపై జరుగుతున్న అక్రమాలను కాని, అత్యాచారాలను గాని అరికట్టడంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని, అదేవిధంగా జిల్లా యంత్రాంగం కూడా స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ విషయం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిజలౌ చేసినప్పటికీ ఈవిధంగానైనా నా ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంంటున్నాను.

శ్రీమతి కె.పుష్పలీలః అధ్యక్షా, గౌ.సభ్యులు నరసింహయ్య గారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వాటిని పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి (చేవెళ్ల) : అధ్యక్షా, నా నియోజకవర్గమైన షంషాబాదులో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేస్తామని చెప్పి దాదాపు పది గ్రామాలలోని రైతుల భూములను ఖాళీ చేయించారు. గత మూడు సంవత్సరాలుగా నష్టపరిహారం ఇవ్వకుండా వాళ్లను తిప్పుతున్నారు. ఆ రైతులు నష్ట పరిహారం ఇప్పుడు వస్తుంది, అప్పుడు వస్తుంది అని చెప్పి ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.అసలు వాళ్ల భూములకు ఎంత పరిహారం వస్తుందో కూడా తెలియని స్థితిలో ఎంతో భయాందోళనలకు గురవుతున్నారు. అసలు ఏర్‌పోర్ట్ ఏర్పాటుకు కావలసిన 1600 ఎకరాల గవర్నమెంట్ భూమి ఉండగా అవసరానికి మించి అదనంగా మరో3500 ఎకరాల ప్రైవేటు భూమిని రైతుల నుండి కూడా సేకరించడం జరిగింది. అయితే మూడు సంవత్సరాలు గడచిపోయినా నష్టపరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం చేయడమే కాకుండా ఎంత పరిహారం చెల్లిస్తారో కూడా డిక్లేర్ చేయని పరిస్థితుల్లో వారు భయాందోళనలకు గురివుతున్నారు. భూమిని సేకరించిన పది గ్రామాలలోనూ రెండు గ్రామాలను పూర్తిగా వెకేట్ చేయించడం జరిగింది. కాబట్టి వారికి నష్టపరిహారం చెల్లించడంతో పాటు ఎక్కడో దూరప్రాంతంలో కాకుండా షంషాబాదు ప్రాంతంలోనే రెహాబిలిటేషన్ కూడా ఏర్పాటు చేయవలసిన అవసరముంది. అంతేకాకుండా కుటుంబానికి ఒక ఉద్యోగం కూడా ఇవ్వవలసిన అవసరముంది. ప్రభుత్వం ఏర్‌పోర్టు పనులకు సంబంధించిన టెండర్లను కాల్ ఫార్ చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ వారికి రిలీఫ్, రెహాబిలిటేషన్ రీసెటిల్‌మెంట్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నాను.

ఉ 11.20

ఫస్ట్ రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్, నెక్స్ట్ ఎయిర్ పోర్ట్ . ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ నిర్ణయం తీసుకున్నా ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుంటూ, వాటితో పోల్చుకుంటూ నిర్ణయం తీసుకుంటున్నారు. కర్ణాటక లోని బెంగుళూరులో కూడా సిటీకి 40 కిలోమీటర్ల దూరంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వుంది. అక్కడ ఎకరానికి రూ.40వేలు వుంటే, రూ.5లక్షలు నష్టపరిహారం క్రింద ఇచ్చారు. అదేవిధంగా కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో కూడా ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టు వుంది. అక్కడ కూడా నష్టపోయిన వారికి

ప్రభుత్వం తరపున ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి వీలైనంత త్వరలో నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికే సంవత్సరం నుంచి వస్తుందో రాదో అనే ఆందోళనలో వున్నారు అక్కడి ప్రజలు . ఈవిషయం గురించి ఆల్‌రెడీ మంత్రులను, సంబంధించిన వారందరినీ కలిసి, ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకరావడం జరిగింది. రైతులందరినీ, మంత్రులను, ఎంఎల్ఏలను అందరినీ ఇన్‌వైట్ చేసి ఒక మీటింగు వెంటనే ఏర్పాటు చేసి ఎంత నష్టపరిహారం ఇస్తున్నారు, వారందరినీ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారనే విషయం పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటివరకు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం మాత్రమే చూశాం, ఎయిర్‌పోర్టు బాధితులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని కల్పించవద్దండి. అలాంటి పరిస్థితి వస్తే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించ వలసి వుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి .దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు గురించి చెప్పారు. ఆ విషయం గురించి వాళ్లు చాలా సార్లు మాదగ్గరకు కూడా వచ్చారు. వారి నియోజకవర్గం అయిన చేవెళ్ల మా జిల్లా క్రిందకు వస్తుంది. ఎయిర్‌పోర్టు చేవెళ్ల నియోజకవర్గంలోనే వస్తుంది, డిఎన్ అండ్ డిడి కూడా కూడా పబ్లిష్ చేశారు, ల్యాండ్ అక్విజిషన్ ప్రొసీడింగ్స్ కూడా స్టార్ట్ అయ్యాయి. అయితే అక్కడి రైతులు యాక్చువల్ మార్కెట్ వ్యాల్యూ తమ భూములకు ఇవ్వాలని ఆందోళన చేస్తున్నారు. అక్కడ ఎయిర్ పోర్టు వస్తుందనగానే సడెన్‌గా ల్యాండ్ రేట్లు పెరిగాయి. రికార్డెడ్ వ్యాల్యూ ఇవ్వడానికి అధికారులు ప్రొసీడ్ అవుతున్నారు. కాని ప్రివెయిలింగ్ రేటు ఇవ్వాలని రైతులు అడుగుతున్నారు. ఈమధ్యలో సంబంధిత మంత్రి విజయరామారావు కూడా ఆ గ్రామాలకు వెళ్లి రైతులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఆ సమస్యను తొందరలోనే సాల్వ్ చేస్తామని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

శ్రీ గురునాథరెడ్డి (కొడంగల్) ః అధ్యక్షా, ఇది పంచాయితీ రాజ్ మినిష్టర్‌కు సంబంధించిన విషయం . నా నియోజకవర్గంలో గత పది సంవత్సరాల క్రిందట రూ.5.85కోట్లతో ఒక మంచినీటి పథకాన్ని చేపట్టడం జరిగింది. ఆ స్కీమును సబ్‌స్టాండర్డ్‌గా చేశారని ఇద్దరు ఇ.ఇ.లను కూడా సస్పెండ్ చేయడం జరిగింది. అది 30 గ్రామాలకు సంబంధించిన స్కీము . అయితే ఇప్పటికి పది సంవత్సరాలైనా కేవలం 12 గ్రామాలకు మాత్రమే ఆ స్కీము ద్వారా నీళ్లు ఇస్తున్నారు. అందులో వాడిన పైపులు సరిగా లేకపోవడం, ఆ స్కీము ఫెయిల్ కావడానికి టెక్నికల్ ఇంజినీర్స్ కారణమని మనవి చేస్తున్నాను. మొన్ననే పంచాయితీ రాజ్ మినిష్టర్‌గారు మీటింగ్ ఏర్పాటు చేసినపుడు ఈవిషయాన్ని ఆయన దృష్టికి తీసుకపోవడం జరిగింది. ఈ స్కీము ఫెయిల్ కావడానికి మరొక కారణం కూడా వుంది. రెండు నియోజకవర్గాలకు చెందిన ఈ స్కీమును కాక్నా రివర్ నుంచి తీసుకున్నారు. తాండూరు సబ్‌స్టేషన్ నుంచి ఒక పంపుసెట్‌కు కనెక్షన్ తీసుకోవడం, కొడంగల్ సబ్‌స్టేషన్ నుంచి ఇంకొక రిజర్వాయర్‌కు పంపింగ్ చేయడం, , దౌలతాబాదు సబ్‌స్టేషన్ నుంచి ఇంకొక రిజర్వాయర్‌కు పంపింగ్ చేయడం, ఈ టైమింగ్స్‌లో ఒక పవర్ స్టేషన్‌లో కరెంటు వుంటే ఇంకొక సబ్‌స్టేషన్‌లో కరెంటు లేకపోవడం, ఈ పవర్ కట్ వల్ల ఈ స్కీం ఫంక్షన్ చేయడం జరుగలేదు. తీవ్రమైన నీటి ఎద్దడి వున్న గ్రామాలకు సంబంధించి చేసిన స్కీం ఇది. ఈవిధంగా పవర్ కట్ వుండడం వల్ల ఒక డైరెక్ట్ లైన్‌ను ప్రపోజ్ చేసి, దానికి సంబంధించి రూ.39 లక్షలతో ఎస్టిమేట్స్ ప్రభుత్వానికి సబ్‌మిట్ చేయడం జరిగింది. ఇప్పటివరకూ శాంక్షన్ చేయలేదు. ఈ 6 కోట్ల పథకానికి ప్రతి సంవత్సరం రూ.50 లక్షల మెయిన్‌టెనెన్స్ వుందని చెప్పారు, కాని అక్కడ వారికి జీతభత్యాలు లేవు . కావున దాన్ని త్వరగా పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని ఇదివరకే చర్చించాం . తప్పనిసరిగా ఈ స్కీములో వున్న లోపాలను సవరించడానికి సత్వరమే చర్యలు తీసుకుని పరిష్కారం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. సత్యారావు (చోడవరం) : అధ్యక్షా, ఇది చక్కెర శాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం . మీరు ఎక్కువ సమయం ఇవ్వలేదు కాబట్టి సూటిగా మంత్రిగారికి మనవి చేసేదేమంటే ఈ చక్కెర పరిశ్రమ చాలా ప్రాధాన్యతతో కూడుకున్న పరిశ్రమ అని మనకందరికీ తెలిసిన విషయమే . మా జిల్లాలో నాలుగు చక్కెర పరిశ్రమలున్నాయి, సుమారు 9,10 లక్షల టన్నులు క్రషింగ్ అవుతున్నా కూడా చెరకు మిగిలిపోతోంది. అక్కడ వున్నటువంటి జాగరీ మార్కెట్‌కు కొంత పంపినా ఇంకొక ఫ్యాక్టరీకి సరిపడేంత చెరకు అదనంగా వుంది. ప్రక్కన వున్న ఫ్యాక్టరీలకు రూ.600లకు చౌక రేట్లకు అమ్ముతున్న పరిస్థితి వుంది. ఈ చక్కెర పరిశ్రమను ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి. ప్రభుత్వం రూ.20 లున్న పర్చేజ్ ట్యాక్స్‌ను రూ.90ల వరకు పెంచింది. దీనివల్ల ఫ్యాక్టరీల మీద అధిక భారం పడింది. ఒక్క మా చోడవరం ఫ్యాక్టరీ మొదటి సంవత్సరం రూ.3.30కోట్లు ఈ పర్చేజ్ ట్యాక్స్ క్రింద కట్టవలసి వచ్చింది. ఫ్యాక్టరీలను ఆదుకోవలసింది పోయి మరి కొంచెం భారం వాటి మీద వేయడం ఎంతవరకు భావ్యం అని అడుగుతున్నాను. ఈ ట్యాక్సును సరైన కాలంలో కట్టలేదనే ఉద్దేశ్యంతో దాన్ని వడ్డీతో సైతం వసూలు చేస్తోంది ప్రభుత్వం . ఈవిధంగా వడ్డీ వసూలు చేయడంతో అన్యాయానికి గురయ్యామని ప్రైవేటు ఫ్యాక్టరీ యజమానులు కోర్టుకెళితే, కోర్టు కూడా వారికి అనుకూలంగా తీర్పును ఇస్తూ, ఏదైతే వడ్డీ రూపంలో వసూలు చేశారో, ఆ వడ్డీకి వడ్డీతో సహా చెల్లించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా కోఆపరేటివ్ బకాయిలకు సంబంధించి వసూలు చేసిన వడ్డీని తిరిగి చెల్లించినట్లయితే, ఫ్యాక్టరీలకు కొంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. రూ.2.80 కోట్లు వడ్డీ క్రింద ఫ్యాక్టరీలు కట్టవలసి వచ్చింది, దీనిపైన చోడవరం నుంచి కోర్టుకు వెళ్లారు. మంత్రిగారు ఇప్పుడు కాకపోయినా తర్వాతైనా ప్రకటన చేసి, ఆ ప్రకటన ద్వారా పర్చేజ్ ట్యాక్స్‌ను రద్దు చేస్తామని చెబితే రైతులు సంతోషిస్తారు. కోర్టు జడ్జిమెంట్ కాపీని కూడా మీకు పంపిస్తాను. వడ్డీ తాలూకు డబ్బులను తిరిగి చెల్లించినట్లయితే కోర్టు కేసును విత్‌డ్రా చేసుకుంటాం, మంత్రిగారు తర్వాతైనా ప్రకటన చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ.పెద్దిరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఇప్పటికే ఆవిషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. వారికి సమాధానం చెప్పడమే గాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జగన్మోహన్‌రావు (బొబ్బిలి) : అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, షుగర్ ఫ్యాక్టరీస్ గురించి మాట్లాడదలుచుకున్న అయిదారు మంది సభ్యులకు వరుసగా ఒకేసారి అవకాశం ఇస్తే, మంత్రిగారికి కూడా సమాధానం చెప్పడానికి ఈజీగా వుంటుంది.

ఛైర్మన్: ఓ.కె. దాన్ని ఎగ్జామిన్ చేస్తాను .

శ్రీ టి . వెంకటరమణారెడ్డి (మెట్‌పల్లి) : అధ్యక్షా, నా మెట్‌పల్లి నియోజకవర్గంలోని మేడిపల్లిలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. నేషనల్ హైవే 16, మోహన్‌రావుపేట నుంచి దేశాయిపేట వరకు వున్న రోడ్ విషయంలో చిన్నచూపు చూస్తున్నారు. వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట, మన్నెగుడెం, లింగంపేట, దేశాయిపేట మొదలైన ఆరు గ్రామాలకు సంబంధించిన రోడ్డు అది. మెట్‌పల్ నియోజకవర్గంలో బాగన్‌కుర్తి వంతెన వుంది, దాని గురించి ఇంతకుముందు అసెంబ్లీలో కూడా మాట్లాడడం జరిగింది. ఖానాపూర్‌లో ఈ వంతెనను ఏర్పాటు చేస్తామని ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈవిషయంలో అదేవిధంగా రోడ్ల విషయంలో కూడా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.
ఉ. 11.30

శ్రీ డి.ఆంజనేయులు (కొండేపి) : అధ్యక్షా, మా కొండేపి నియోజక వర్గంలో రైతులకు ఇరిగేషన్ వసతులు లేవు. కేవలం లిఫ్ట్ ఇరిగేషన్ తప్ప రెండవ ఆధారం లేదు. పొగాకు పంట వేసుకోవడానికి లేకుండా ఉంది. ప్రత్యేకించి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ 1998లో అప్లై చేశాము. కూనిపాలెంలో మూడు స్కీములు, సతుకుపాడులో రెండు స్కీములు, ముప్పాళలో ఒక స్కీము మొత్తం ఆరు స్కీములు అప్లై చేశాము.కూనిపాలెంలో ఒక స్కీము, సతుకుపాడులో ఒకస్కీము మొత్తం రెండు స్కీములు శాంక్షన్ చేశారు. మిగతావి పెండింగ్ పడి ఉన్నాయి. కాని గవర్నమెంట్ ద్వారా డిఆర్డిఏలో డబ్బులు లేవని చెబుతున్నారు. వారు దాని వల్ల ఇబ్బంది పడుతున్నారు. వీటి వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. మైనర్ ఇరిగేషన్ మంత్రిగారికి కూడా ఈ విషయమై లెటర్ వ్రాశాము. దానిలో కదలిక లేదు. ఈ స్కీములను త్వరగా పూర్తి చేయించాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: గౌరవ సభ్యులు ఆంజనేయులుగారు చెప్పినవన్నీ నోట్ చేసుకోవడం జరిగింది. వీలైనంత త్వరగా ప్రాసెస్ చేయడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ టి.జి.వెంకటేశ్ (కర్నూలు) : అధ్యక్షా , ఒకానొనప్పటి రాజధాని అయిన కర్నూలు నేషనల్ హైవే రోడ్డు ఎన్హెచ్-7 ప్రదేశంలో కొన్ని వందల మంది యాక్సిడెంట్సులో మరణిస్తున్నారు. ఈ విషయమై ఆర్ అండ్ బి మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రు.400కోట్లు వైడెనింగ్ ఆఫ్ ది ఎన్హెచ్-7కు శాంక్షన్ చేయడం జరిగింది. అది త్వరగా చేపట్టి ఫోర్ వే రోడ్డు త్వరగా పూర్తి చేస్తే కొన్ని వందల మంది ప్రాణాలను రక్షించడానికి అవకాశం ఉంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి: ఎన్హెచ్-7 గురించి తెలియచేశారు. సంబంధిత మంత్రిగారికి తెలియచేస్తాను.

శ్రీ ఆర్.రాజశేఖర్ రెడ్డి (పుత్తూరు) : అధ్యక్షా, మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం, ధన్యవాదాలు. ఈ అవకాశాన్ని మా పుత్తూరు నియోజక వర్గంలో ఉన్న ప్రాబ్లమ్స్ను మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాను. మాది చాలా వెనుకబడిన ప్రాంతం ఇకక్కడ చాలా వేస్ట్ ల్యాండ్ ఉంది. మాది చాలా సువిశాలమైన ప్రదేశము. ఆరు మండలాలున్నాయి. మద్రాసు, కర్నాటకలకు బోర్డరుగా ఉంది. చిత్తూరు జిల్లాలో జనరల్గా వెల్ ఇరిగేషన్ ఎక్కువ. ఇక్కడ చాలా వాటరు మద్రాసు రాష్ట్రానికి పాల సముద్రం మండలం, ఎస్ఆర్ పురం మండలాల ద్వారా వెళుతుంది. చాలా మటుకు ఈ వర్షపాతం నీరు వేస్టుగా మద్రాసుకు వెళుతుంది. ప్రజలు నిస్సహాయులై చూస్తున్నారు. మనకు వచ్చే నీరు రీచార్జ్ కావడానికి వీలు లేకుండా మద్రాసు రాష్ట్రానికి పోతుంది. ఎన్ని సంవత్సరాలుగా ఒక్క చెరువు కూడా లేదు. జీవనాధారం లేదు. మేజర్ ఇరిగేషన్, మీడియమ్ ఇరిగేషన్ లేదు. మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ ద్వారా వాటర్ నిల్వ చేసుకొని వందలాది ఎకరాలు పారించుకునే అవకాశం ఉంది. అలాంటి అవకాశం కూడా లేకుండా కృష్ణ దేవరాయల కాలంనాడు విజయనగరం డైనాస్టీ టైమ్లో ఒక పెద్ద చెరువు కట్టడం జరిగింది. 11వేల మిలియన్ క్యూబిక్ ఫీట్లో రాయల చెరువు ఉంది. అప్పటి నుంచి దానికి రిపెయిర్స్ లేవు. దానికి ఒక కోటి రూపాయలు ప్రభుత్వం తరపున ఇస్తె స్లూయిస్, డీపెనింగ్కు ఇస్తే బాగుంటుంది. పుత్తూరు చాలా వెనుకబడిన ప్రాంతం . కాలేజీలలో స్టాఫ్ లేరు. కాలేజీలు సరిగా లేవు. చిత్తూరు జిల్లాలో అన్ని ప్రాంతాలలో అప్గ్రేడ్ అయ్యాయి. కాని 50 బెడ్ హాస్పిటల్ ఇంతవరకు లేదు. పేద వారు, వీవర్సు, ఎస్సి, ఎస్టిల వారు ఆరోగ్యానికి ఖర్చు పెట్టే స్థితిలో లేరు. నారాయణ వనం, కార్వేటి నగర్ నుండి వచ్చే ప్రజలు ఆ హాస్పిటల్కే వస్తారు. మిగతావన్నీ అప్గ్రేడ్ అయ్యాయి. కాని దీనిని మాత్రం 50 బెడెడ్ హాస్పిటల్ చేయలేదు.

నేచురల్ టెరైన్, హిల్లీ టెరైన్ ఎంతో బాగుంది. రెండు కొండల మధ్య చిన్న అడ్డుగోడ కడితే ఒక జలాశయం ఏర్పడుతుంది. కొన్ని వందల వేల ఎకరాలు పారడానికి అవకాశం ఉంది. తరతరాలుగా ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. పర్క్యులేషన్ ట్యాంక్ అక్కడ వర్క్ అవుట్ అవుతాయి. నగరి నియోజక వర్గం, కాళహస్తి నియోజక వర్గం బోర్డర్

ఏరియాలకు ఇరిగేటెడ్ ల్యాండ్స్‌కు చాలా అవకాశం ఉంది. మాకు ఇస్తున్న స్కీమ్ కూడా లాస్ట్ ఇయర్ చిత్తూరు జిల్లాలో అన్ని జిల్లాలలో హౌసింగ్ స్కీమ్స్ ఇచ్చారు. కాని 1999-2000లలో మాకు రాలేదు. ఆ కోటా ప్రభుత్వం వారు మాకు ఇప్పించాలని కోరుతున్నాను. మేము చాలా వెనుకబడి ఉన్నాము. జూనియర్ కాలేజీలు లేవు. మూడు మండలాలలో ఏర్పాటు చేయడానికి అవకాశం ఇవ్వాలి. ఎందుకంటే ప్రయివేటు కాలేజీలు పెట్టే స్థోమత వారికి లేదు. వీరికి సెపరేట్‌గా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాలేజీ బిల్డింగ్స్, స్టాఫ్ ఎక్కువగా లేరు. కంప్యూటర్సు వచ్చాయి. కాని వాటిని వినియోగించుకోవడానికి అవకాశం లేదు. స్టూడెంట్సు ప్రయివేటు ఇన్‌స్టిట్యూషన్సుకు వెళుతున్నారు. చాలా దారుణంగా ఉందని ఈ పరిస్థితిని గమనించాలని కోరుతున్నాను. ఇంకా ఎన్నో విషయాలున్నాయి. కాని సమయం లేదు. కాబట్టి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. పుత్తూరు నియోజకవర్గంలో అధిక వర్షపాతం అంతా మద్రాసుకు వెళుతుందని చెప్పారు. అలా వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పుత్తూరునియోజకవర్గంలో ఇన్‌వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ ఒకటి పెట్టడం జరిగింది. మిగతా స్టాఫ్ కాలేజీల విషయంలో సంబంధిత మంత్రిగారికి చెప్పి అన్ని జాగ్రత్తలూ తీసుకుంటాము.

శ్రీ పి.చలపతి రావు (యలమంచిలి) : అధ్యక్షా, ఇది మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించింది. విశాఖ జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో ఉప్పరి గడ్డ, ఎర్రిగడ్డ, మాలగడ్డ వ్యవసాయ మురుగు కాలువలున్నాయి. వీటికి ఈ రోజు వరకు ఏ మాత్రం నిధులు కేటాయించలేదు. డ్రెయినేజ్ బోర్డులో ఈస్ట్, వెస్ట్, గుంటూరు జిల్లాలకే అవకాశం ఇచ్చారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు మాత్రం డ్రెయినేజ్ బోర్డులో అవకాశం ఇవ్వలేదు. ఉప్పరిగడ్డ, ఎర్రగడ్డ , మాల గడ్డ డ్రెయినేజ్ గురించి నిధులు ఇప్పించాలని కోరుతున్నాను. వీటికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి ఈ మూడు మురుగుకాలువలకు నిధులు కేటాయించాలని కోరుతున్నాను. సాగుభూమికి, ఆయకట్టుకు కాలువలు ఎంత ముఖ్యమో, మురుగు కాలువ నీటికి కూడా అంతే ముఖ్యమని తెలియచేస్తున్నాను. ఈ విషయంలో మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్ మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు చలపతిరావుగారు చెప్పిన అప్‌ల్యాండ్సు ఉనన డ్రెయిన్స్ తీసుకోమని అన్నారు. వాటి విషయంలో తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. ఎపిఇఆర్‌పి కాని మరే ప్లాన్‌లో అయినా చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాము.

శ్రీమతి ఎమ్.జోహరు (ఆచంట) : అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించింది. నా నియోజకవర్గంలో వశిష్ట, గోదావరి కుడికట్టు కాలువ పెద్దమల్లం ప్రాంతంలో 41.400 కి.మీ. ల నుండి 42.600 కి.మీ.వరకు ఉంది.
ఉ. 11.40

గూరుగుపల్లిలో 51.500 నుండి 52.200 వరకూ కరకట్ట బాగా దెబ్బతిన్నది. గతంలో మే నెలలో జరిగిన 13వ విడత జన్మభూమి కార్యక్రమం క్రింద విద్యుత్ శాఖా మంత్రిగారు పెదమల్లం గ్రామ సభకు వచ్చారు. వారికి ఆ కరకట్టను చూపాము. వారు దానిని పరిశీలించి వెంటనే చర్య తీసుకుంటామని చెప్పారు. సి.ఇ. ని కూడా పిలిచి చూపారు. జూన్,22 – 2000న వరద వచ్చింది. ఆగస్ట్ నెలలో కూడా వరద వచ్చింది. లిఫ్ట్ ఇరిగేషన్ వలనే నా నియోజక వర్గం అంతా మునిగిపోయింది. అప్పుడు కూడా చాలా కరకట్టలు తెగిపోతాయని చాలా ఆందోళన చెందారు. అటువంటి సమయంలో ప్రభుత్వము, సంబంధిత అధికారులు, కలెక్టరు గారు అంతా

చాలా శ్రద్ధ తీసుకోవడం వల్ల సేవ్ అయ్యాము. గౌరవ మంత్రి వెంకటేశ్వర రావుగారు మా జిల్లాకు వచ్చినప్పుడు మంత్రి సుబ్బారాయుడు గారు కూడా వచ్చారు. వారి దృషికి తెచ్చాము. చర్య తీసుకుంటామని అన్నారు. మార్చి నెల అయిపోతున్నది. మరొక మూడు నెలలలో జూన్ వస్తుంది. ప్రజలు ఆందోళనగా ఉన్నారు. దీని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావుః వారు చెప్పారు. వశిష్ట గోదావరి ఫ్లడ్ బ్యాంక్‌కి గల డ్రాయింగ్స్ విషయంలో వారి మంత్రిగారు చెప్పారు. మొన్న ఫ్లడ్ పీరియెడ్‌లో మెయిన్‌టెయిన్ చేశాము. ఇబ్బంది లేదు అని తెలిసినా, గ్యాప్ పీరియెడ్‌లో సమస్య పరిష్కారం చెయ్యడానికి పూర్తి చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి పి. బాపనమ్మ (ప్రత్తిపాడు) ః అధ్యక్షా, నా నియోజక వర్గంలోని వేమాలమందిలో ఆర్ అండ్ బి రోడ్డు వెయ్యాలి. డ్రైనేజి లేక రోడ్స్ అన్నీ పాడయిపోయాయి. 1999లో జి.సి రోడ్డు వేయడం మొదలు పెట్టారు. సగం వేసి వదిలి పెట్టారు. ఎందుకు ఆపారు? మండల హెడ్‌క్వార్టర్స్ అయిన శంఖవరం గ్రామంలో రోడ్డుకు రు. 25 లక్షలతో టెండర్స్ పిలిచి, సగం వేసి ఆపారు. ఎందుకు ఆపారు? కోటనందూరు మండలం ములగపూడి గ్రామంలో రు. 16 లక్షలతో జి.సి రోడ్డు వెయ్యడానికి టెండర్స్ పిలిచి 2 సంవత్సరాలయింది. రోడ్డు వెయ్యలేదు. బస్సులు కానీ, మనుషులు కానీ వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉంది. ఈ రెండు రోడ్స్‌ను ఎప్పుడు పూర్తి చేస్తారు? ప్రత్తిపాడు మండలంలో గజ్జనపూడి, శరభవరం గ్రామాల మధ్య సి.సి రోడ్స్ పాడయినాయి. టెండర్స్ పిలుస్తారా? ఎప్పుడు వేస్తారు? వెయ్యాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమామాధవ రెడ్డిః నోట్ చేసుకున్నాను. ఆర్ అండ్ బి మంత్రిగారికి తెలియచేస్తాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) ః అధ్యక్షా, చాలా సంతోషం. సహృదయంతో మీరు నాకు అవకాశం ఇచ్చారు. చాలా బాధాతప్త హృదయంతో నేను మాట్లాడుతున్నాను. నా అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాను. జీరో అవర్ కానీ, స్పెషల్ మెన్షన్ కానీ ఇంత పెద్దయెత్తున ఎందుకు పెట్టుకున్నారో నాకు అర్థం కావడం లేదు. గం.12.30 లోగా చాలా డిమాండ్స్ గిలిటెన్ కాబోతున్నాయి. వాటి మీద చర్చ పెట్టి ఉంటే, శాసన సభ్యులు వారి సమస్యలను చెప్పి ఉండే వారు. కానీ ఆ అవకాశం లేకపోవడం వల్ల ఇందుకు బాధ్యులు ఎవరో గుర్తించవలసిన అవసరం ఉంది.

( తెలుగు దేశం పార్టీ నుండి అంతరాయం)

దానికి కారణం పాలకపక్షం కావచ్చు. ప్రతిపక్షం కావచ్చు. ఎవరయినా కానీ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది అనే మాట మీ ముందు ఉంచుతున్నాను. నేను కూడా ఈ శాసన సభకు 5వ సారి శాసన సభ్యుడిగా వచ్చాను. ఎప్పుడూ కూడా ఇంత ఎక్కువగా స్పెషల్ మెన్షన్‌కు ఇవ్వలేదు. జీరో అవర్‌లో అడిగే వారికి సమాధానం రాదని తెలుసు. అవసరానికి, వారి నియోజక వర్గాలలోని సమస్యలను శాసన సభ్యులు అడుగుతున్నారు అనేది చూస్తారని ప్రత్యేకంగా జీరో అవర్‌ను పెట్టారని నేను అనుకుంటున్నాను. లీడర్ ఆఫ్ ది హౌస్ కానీ అపోజిషన్ లీడర్ కానీ, ఫ్లోర్ లీడర్స్ కానీ కూర్చుని న్యాయం చెయ్యాలని మనవి చేస్తున్నాను. ఎన్ని డిమాండ్స్ గిలిటెన్ అవుతున్నాయి అనేది చూడాలి. దీనికి బాధ్యులు ఎవరయినా కావచ్చును. పాలకపక్షం అయినా మాట్లాడవచ్చును, విపక్షమయినా మాట్లాడవచ్చును కానీ మనం మాత్రం న్యాయం చెయ్యలేదనే భావన మాత్రం నాకు అనిపిస్తోంది. ముఖ్యంగా సమస్యలు వచ్చినప్పుడు రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయి. ఆ సమస్యల మీద మాట్లాడలేకపోతున్నాము. కరువు సమస్య ఉంది. అతివృష్టి, అనావృష్టి, పెరుగుతున్న సమస్యలు మా జిల్లా చిత్తూరులో అధికంగా ఉన్నాయని మీ దృష్టికి తెస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఉండగా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ చెయ్యాలని అప్పటి మంత్రిగారు సత్యారావుగారు కూడా వెళ్లి చూశారు. దాని పరిస్థితి ఇప్పటికీ అట్లాగే ఉంది. చూసి రావడం తప్ప, దాని మీద యాక్షన్

తీసుకున్నది లేదు. అటువంటి సమస్యలు మాట్లాడడానికి ఇరిగేషన్ డిమాండ్ వస్తే అవకాశం కలిగేది. ఈ రకంగా వివిధ డిమాండ్స్‌లో సమస్యలను గురించి మాట్లాడే అవకాశం ఉండేది. చాలా బాధతో ఈ స్పెషల్ మెన్షన్‌లో అవకాశం తీసుకుని మీ దృష్టికి తెస్తున్నాను.

ఉ. 11.50

శ్రీ ఎం. వెంకటేశ్వర రావుః అధ్యక్షా, చెంగారెడ్డి గారు చాలా చక్కగా ఆవేదనతో పార్టీలకు అతీతంగా కాకపోయినా, హౌస్ మొత్తాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని గిలిటెన్ విషయం మీద ఆలోచించాలని చెప్పిన సూచనతో మేము కూడా ఒప్పుకుంటున్నాము. అందరం కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. అందరి సమస్యలు, ప్రధానంగా ఇరిగేషన్‌కు సంబంధించిన సమస్యలు చర్చించడానికి డిమాండ్స్ రాలేదు అనే ఆవేదన మాకు కూడా ఉంది. రాత్రి కూడా చెప్పాను. రాత్రి 11.30 గంటలయినా చెప్పాలనే తపన మాకు కూడా ఉంది. వారి ఆవేదనను పంచుకుంటూ, వారికి ఉండే సమస్యలు ఇరిగేషన్ విషయంలో మాకు పంపాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ పి. జగన్‌మోహన్ రావుః అధ్యక్షా, నేను చెప్పే విషయం వేలాది మంది షుగర్ కేన్ గ్రోయెర్స్ తాలూకు ఆక్రందన. చాలా మంది శాసన సభ్యులు పేర్లు ఇచ్చారు. ఒకే విషయం మీద వీరంతా మాట్లాడుతారు. మంత్రిగారు సమాధానం చివరకు ఇస్తే బాగుంటుంది. ఈ చెరకు రైతుల చెల్లింపు విషయంలో గత సీజన్‌లో పేమెంట్స్ సక్రమంగా జరగలేదని రైతులంతా కూడా అచ్చంపేటకు, సూర్యాపేటకు చెరకును సప్లయ్ చెయ్యలేమని అంటే నేను మధ్యన పడి, మంత్రిగారితో మాట్లాడి, చెరకును తోలేట్లు ఏర్పాటు చేశాను. కానీ మళ్లీ అదే రిపీట్ అయింది. మంత్రిగారు హామీ ఇచ్చారు, తప్పకుండా పేమెంట్స్ సక్రమంగా చేస్తామని చెప్పారు. అయితే మంత్రిగారిని తప్పు పట్టను. ఎందుకంటే ఈ సిస్టమే బాగాలేదు. రిలీజెస్ కానీ, షుగర్ అమ్మి వచ్చే పేమెంట్స్ కానీ ఇప్పుడు గల పరిస్థితిలో సక్రమంగా లేవు. 15 రోజులలో చెల్లింపులు చెయ్యడం చాలా కష్టం. నాకు కూడా అర్థం అవుతుంది. నేను చెప్పేది, నా స్టాటస్టికల్ డేటా ప్రకారంగా మొత్తం 1,78,081 టన్నులు చెరకు క్రష్ చేశారు. దీనికి చెల్లింపుగా రు. 13 కోట్లు ఇవ్వాలి. న్యాయంగా అయితే వారు ఇచ్చిన హామీ ప్రకారంగా అందులో 3/4వ వంతు ఇప్పటికే ఇవ్వాలి. సుమారుగా రు. 1 కోటి మాత్రమే చెయ్యగలిగారు. వెంటనే ఈ పేమెంట్‌ను చెయ్యాలని కోరుతున్నాను. మిగతా విషయాలు మా తోటి సభ్యుడు శివన్నాయుడు గారు చెబుతారు. ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వం అమ్మచూపారు. వాస్తవానికి ఇది లాభాలతో నడుస్తోంది. క్రొత్తగా నిర్మించారు. టెండర్స్ పిలిచారు. కానీ రు. 16 కోట్ల వరకూ మాత్రమే బిడ్డర్స్ ముందుకు వచ్చారు. నిర్మాణ వ్యయం రు. 40 కోట్లు. దానికి ఆస్థులు కూడా ఉన్నాయి. కోఆపరేటివ్ బేసిస్ మీద నడుపుకోడానికి రైతులకు ఒక అవకాశం ఇస్తారా? రైతులకు అవకాశం ఇస్తే, వారు రన్ చేసుకునే వీలు ఉంది. ఈ సంవత్సరం చాలా చక్కగా ఫ్యాక్టరీని అధికారులు, కార్మికులు కలిపి రన్ చేశారు. బాగా కష్టపడ్డారు. అమ్ముతున్నారు కనుక నష్టాలు రాకుండా చూడాలని కష్టపడ్డారు. 10 శాతం రికవరీ వచ్చింది. చరిత్రలో ఎప్పుడూ ఇంత రాలేదు. ఎ.సి.బి ఎంక్వయిరీ ఉందని మరొక ఆరుగురు అధికారులను పంపారు, హెడ్ ఆఫీసు నుంచి. Too many cooks spoil the broth.ఆ రకంగా ఇప్పటికే అధికారులు ఎక్కువయినారు, వద్దు, భారం అవుతోందని, అధికారులను ఇంక పంపకండి అనడం జరిగింది. సక్రమంగా పేమెంట్ జరగాలి. ఇంత వరకూ రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడుకున్నాము. ఇంక చెరకు రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడుకోవాలి. గత 3 సంవతరాల నుంచీ ఇదే క్రైసిస్ ఫేస్ చేస్తున్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాలి. పేమెంట్ ఇవ్వాలి. తరువాత కావాలంటే షుగర్ అమ్మి, రికవరీ చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. శివన్నాయుడు (పార్వతీపురం) ః అధ్యక్షా, ఈ చెరకు రైతుల ఆవేదన గురించి సభ దృష్టికి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాను. మా విజయనగరం జిల్లాల నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఈ సీజన్‌లో 1,73,000 టన్నులు క్రష్ చేసింది. దానికి గాను రైతులకు రు. 1 కోటి 30 లక్షలు మాత్రమే పేమెంట్ చేసింది. ఇంకా రు. 13 కోట్లను చెల్లించవలసి ఉంది. ఇది కాక ఇప్పుడు వచ్చిన చెరకుకు రేటు ఎంత అన్నది ఇంత వరకూ నిర్ణయించలేదు. టన్ను చెరకుకు రేటు ఎంత అని రైతులు అడిగితే ప్రభుత్వం

నుంచి ఆదేశాలు రాలేదనవలసి వస్తోంది. రైతు పరిస్థితి ఎట్లా ఉందంటే, ధాన్యం అమ్ముదామంటే కొనే నాధుడు లేడు. చెరకు ఫ్యాక్టరీకి పంపితే, దానికి డబ్బు ఎప్పుడు వస్తుందో తెలియని దయనీయమైన పరిస్థితి ఉంది. చెరకును ఫ్యాక్టరీకి తోలించడానికి అయ్యే కూలి కూడా చెల్లించలేక రైతులు తమ భార్యల పుస్తెలు తాకట్టు పెట్టుకుని, రు. 3 నుండి రు. 5 వరకూ వడ్డీకి డబ్బు తెచ్చుకుని చెల్లించుకోవలసిన పరిస్థితి ఉంది. క్రిందటి సంవత్సరం చెరకు పంపిన రైతులకు డిసెంబరుకు పేమెంట్ వచ్చిన పరిస్థితి మీ దృష్టికి తెస్తున్నాను. నా కంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పారు. జీరో అవర్‌లో ప్రస్తావించిన వాటికి నోట్ చేసుకున్నాము అనే సమాధానం మాత్రమే వస్తుంది అని గుర్తు చేశారు. ఆ రకంగా కాకుండా రైతుల దయనీయ పరిస్థితిని గుర్తించి, దీనిపై ఒక నిర్ణయం తీసుకుని, సత్వరమే రైతులకు పేమెంట్ ఇవ్వడానికి తగిన చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి (బోధన్) ః అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పేమెంట్‌కు సంబంధించి బోధన్ షుగర్ ఫ్యాక్టరీ – షక్కర్ నగర్‌లో గత 2 సంవత్సరాలుగా 19 వేల టన్నులను క్రష్ చేశారు. పేమెంట్ చేసింది కేవలం రు. 2 కోట్ల, 68 లక్షలు ఇచ్చారు. ఇంకా బాకీ ఉన్నది రు. 13 కోట్ల 27 లక్షలు ఉంది. గత సంవత్సరం నుండి రైతులు కష్టపడి చెరకు పండించినది, ఫ్యాక్టరీలకు తోలడానికే ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ అవుతాయి. కనీసం ఆ ఎక్స్‌పెండిచర్‌ను కూడా ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతున్నారు. నార్మ్స్ ప్రకారంగా చెరకు తోలిన 15 రోజుల లోపల పేమెంట్ చెయ్యాలని ఉంది. 4 నెలల నుంచి పేమెంట్ ఇవ్వకుండా ఉన్నారు. ఫ్యాక్టరీకి బండ్లు, ట్రాక్టర్ల ద్వారా తోలిన దానికి కూడా ఎటువంటి చెల్లింపు చెయ్యలేదు. మా ఫ్యాక్టరీ చాలా పురాతనమైన ఫ్యాక్టరీ. మాది ఆసియాలోనే సెకెండ్ ఫ్యాక్టరీ. ఈ రోజున ప్రయివెటైజ్ చెయ్యడానికి టెండర్స్ పిలిచారు. అవి షుగర్ ఫ్యాక్టరీలకు రాలేదు. కేవలం డిస్టిలరీకి వచ్చాయి. మేము కానీ రైతులు కానీ కోరేది, డిస్టిలరీకి మాత్రం ఫైనలైజ్ చెయ్యకూడదు అని. ఫ్యాక్టరీని, డిస్టిలరీని జాయింట్‌గా తిరిగి గవర్నమెంట్ నడపాలి. లేదా రైతులకు ఇవ్వాలని ప్రతిపాదన ఇవ్వడం జరిగింది. ఆ రకంగా చెయ్యాలి. పేమెంట్‌ను త్వరగా చెల్లించాలి. చెరకు రైతులను కాపాడాలని కోరుతున్నాను. షుగర్ ఫ్యాక్టరీని నడపడానికి సంబంధించి శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్స్‌తో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టడానికి మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు పూనుకున్నారు. దానిని ఈ జూన్ నాటికి పూర్తి చేస్తారా? లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసిన తరువాత సబ్‌స్టేషన్ ప్రాబ్లం ఒకటి ఉంది, పవర్ మినిస్టర్‌గారికి చెబుతున్నాను, మా నియోజక వర్గంలో కనీసం 0.5 హెచ్.పి మోటారు కూడా నడవడం లేదు. నిజాంపూర్ కానీ బోధన్‌లో కానీ పెట్టాలని ప్రతిపాదనలు ఉన్నాయి. సబ్‌స్టేషన్ కూడా త్వరగా పూర్తి చెయ్యాలని కోరుతున్నాను.

మ. 12.00

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ (జహీరాబాద్) :- అధ్యక్షా, నేను మాట్లాడేది కూడా షుగర్ ఇండస్ట్రీస్ మినిస్టర్ గారికి సంబంధించిన విషయమే. నా కాన్‌స్టిట్యుయన్సీ జహీరాబాద్ లో మధునగర్ ఎన్ఎస్ఎల్ యూనిట్ ఉంది. ఆ ఫ్యాక్టరీ సమస్య కూడా ఇదే విధంగా ఉంది. ఆ ఫ్యాక్టరీలో క్రషింగ్ సీజన్ కంప్లీట్ అయిన తరువాత కూడా ఇంతవరకూ కేన్ బిల్స్ రాలేదు.

( అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు:– అధ్యక్షా, హౌస్‌ను కొద్దిగా ఆర్డర్‌లో పెడితే మాకు సభ్యులు చెప్పేది అర్థం అవుతుంది. లేకపోతే ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు మాట్లాడుకుంటూ ఉంటే సభ్యులు చెప్పింది వినిపించడం లేదు. కొద్దిగా ఆర్డర్‌లో పెడితే బాగుంటుంది.

చైర్మన్:– సభలో ఉన్న వారందరూ ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు మాట్లాడుకుంటున్నారు. ఈ విధంగా అయితే సభను ఆర్డర్‌లో పెట్టడం కష్టం. Let the Minister concerned also listen to you, so that he can give you specific reply.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్:- ఇది వరకు బ్యాంకులలో అప్పులు తీసుకున్నారు. ఆ అప్పులు కూడా పేమెంట్స్ రానందువల్ల వారు క్లియర్ చేయలేదు. అవి క్లియర్ కానందువల్ల ఈ సంవత్సరం మళ్లీ అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. అదే విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యం కేన్ కంట్రాక్ట్ అగ్రిమెంట్ తీసుకోవడానికి కూడా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. రైతులు పూర్తి అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ఈ సంవత్సరం ప్రైవేటైజ్ చేస్తాము అని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రైవేటైజేషన్ గురించి గత సమావేశాలలో బాగా చర్చ జరిపాము. అయితే అప్పుడు మంత్రి గారు సమాధానం చెబుతూ ఇంకా తుది నిర్ణయం తేసుకోలేదు. కాబట్టి మరొకసారి కన్సరన్డ్ ఎమ్ఎల్ఏలను పిలిచి ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాము అన్నారు. అలా ఏమీ జరగలేదు. ఏకపక్ష నిర్ణయం తీసుకుని ఈ ఫ్యాక్టరీకి టెండర్స్ పిలిచారు. టెండర్లు కూడా ఫార్మాలిటీస్ కంప్లీట్ అయ్యాయి. ఈ ఫ్యాక్టరీలు తెలంగాణా ప్రాంతంలో ఉన్నాయి. ఈ తెలంగాణా అభివృద్ధితో వేరే యూనిట్లు స్థాపించి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ద్వారా బాగా రన్ అయ్యే యూనిట్లకు నష్టాలు తెచ్చి పెట్టింది. దానిని అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ ప్రైవేటైజేషన్ చేస్తే తెలంగాణాకు తీరని అన్యాయం జరుగుతుంది. మరొకసారి ప్రైవేటైజేషన్ గురించి ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బ్యాలెన్స్ పేమెంట్స్ తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు జగన్‌మోహన్ రావు గారు, శివన్నాయుడు గారు, సుదర్శన్ రెడ్డి గారు, ఫరీదుద్దీన్ గారు వీరందరూ కూడా మెదక్, కరీంనగర్, నిజామాబాద్, విజయనగరం జిల్లాలలో ఉన్నటువంటి 5 ఎన్ఎస్ఎల్ చక్కెర కర్మాగారాల గురించి, సంబంధించిన రైతులకు కేన్ బకాయిల గురించిన అంశాన్ని స్పెషల్ మెన్షన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. గౌరవ సభ్యులు చెప్పిన కేన్ పేమెంట్స్ ఎన్ఎస్ఎల్ ద్వారా ఉన్న మాట నిజమే. వీలయినంత త్వరలో వారి బకాయిలు చెల్లించే ప్రయత్నం ప్రభుత్వ పరంగా జరుగుతుంది. ఎస్ఎమ్‌టి, ఎస్ఏపి ఇప్పటికే కేన్ పేమెంట్ విషయంలో ధర నిర్ణయించడం జరిగింది. ఎస్ఎమ్‌పి, ఎస్ఏపిలు కలుపుకుని రు.57.00 కోట్లు పేమెంట్ చేయవలసిన అవసరం ఉంది. దానికి ఎగైన్స్ట్ గా రు.65 కోట్ల విలువ గల షుగర్ స్టాక్స్ కూడా ఉన్నాయి. వాటిని ఒకేసారి అమ్ముకోవడానికి అవకాశం లేకపోవడం వల్ల కేంద్రప్రభుత్వం యొక్క అనుమతి కోరుతున్నాము. త్వరలో అనుమతి వచ్చే అవకాశం ఉంది. అది రానట్లయితే ఏ విధంగా కేన్ పేమెంట్స్ త్వరలో ఎలా చేయాలీ అన్న అంశం పైన గౌరవ సభ్యులు ఎలాంటి ఆందోళన వ్యక్తం చేస్తున్నారో అలాంటి ప్రతిస్పందన ప్రభుత్వ పరంగా ఉంది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకుని ఏ మాత్రం ఎవరికీ ఇబ్బందికరంగా ఉండని విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టి రైతులను ఆదుకుంటుంది. గౌరవ సభ్యులు ఆందోళన చెందిన అంశంలో తగిన విధంగా వారందరికీ సమాధానం పంపించడం జరుగుతుందీ అని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. శివన్నాయుడు:- ఇంతవరకూ ఏ నిర్ణయమూ తీసుకోలేదు. రేటాఫ్ కేన్ గురించి చెప్పలేదు.

(అంతరాయం)

చైర్మన్:- సభ్యులు చెప్పింది మంత్రి గారు నోట్ చేసుకున్నారు. సమధానం చెప్పారు. More than that, you cannot expect from the Government.

శ్రీ పి. జగన్‌మోహన్ రావు:- అధ్యక్షా, మేము రేటు అడిగాము. వారు ఎస్ఎమ్‌పి, ఎస్ఏపి చెప్పారు. మేము స్పెసిఫిక్‌గా టన్నుకు ఎంత రేటు పెడుతున్నారో ప్రకటించండి. డబ్బు ఎప్పటి లోగా చెల్లిస్తున్నారు? టైమ్ లిమిట్ చెబితే మంచిది. ఎందుకంటే గతంలో చాలా ఇబ్బంది పడ్డాము. అలాగే ఇంకో విషయం కూడా వారిని అడిగాను. ప్రభుత్వం నుంచి రివాల్వింగ్ ఫండ్ అడిగి ప్రభుత్వం నుంచి డబ్బు తీసుకువచ్చి పేమెంట్ చేయండి. ఈ చక్కెర అమ్మడం చాలా కష్టం. టైమ్ పడుతుంది.

నిబంధనలు ఉన్నాయి. చాలా ఇబ్బందికరంగా ఉంది. బయట నుంచీ వచ్చే చక్కెర మన దేశంలో తక్కువ రేటుకు అమ్మబడుతున్నది. దాని విషయంలో కొద్దిగా కష్టం అవుతుంది కాబట్టి మంత్రి గారు చొరవ తీసుకుని ఒక ప్రకటన చేస్తే మంచిది.

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి:- అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సుమారు రు.58 కోట్లు డ్యూస్ ఉన్నాయి. చక్కెర నిలువలు రు.150 కోట్ల వరకూ ఉన్నాయి. రైతుల కోసం ఇవన్నీ అమ్మే ప్రయత్నం చేయాలి. అసెంబ్లీ సమావేశాలు ఇంకో రోజులో అయిపోతాయి. మేము ఊళ్లకు వెళుతున్నాము. రైతులు మమ్ములను ఫూల్స్‌ని చేయకుండా ఫండ్స్ రిలీజ్ చేసి రైతులకు పేమెంట్ చేయాలని కోరుతున్నాను. ఈ రోజు షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం పేమెంట్ చేయకుండా జాప్యం చేస్తున్నది. ప్రభుత్వం దానిని ప్రైవేటైజేషన్ చేస్తున్నది. రేపు ప్రైవేటీకరణ అయిన తరువాత ప్రైవేట్ యాజమాన్యం పేమెంట్స్ ఇవ్వకపోతే దానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- అధ్యక్షా, ఈ అంశం గౌరవ సభ్యులు 304 ద్వారానో లేక ప్రత్యేక చర్చ ద్వారానో వచ్చి ఉంటే పూర్తి సంతృప్తికరంగా నేను సమధానం చెప్పడానికి అవకాశం ఉండేది. నేను ఆ విధంగా వస్తారని ఎక్స్‌పెక్ట్ చేశాను. దురదృష్టం వారు ఆ విధంగా రాలేదు. కనీసం స్పెషల్ మెన్షన్ ద్వారా అయినా ఈ అంశాన్ని లేవదీసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వివరంగా చెప్పడానికి ఇప్పుడు అవకాశం లేదు. ఏది ఏమయినప్పటికీ ఎస్ఎమ్‌పి, ఎస్ఏపి ధరలు నిర్ణయించి రైతుకు చెప్పబడింది. ఎస్ఎమ్‌పి క్రింద రు.50 కోట్లు ఎస్ఏపి క్రింద రు.7.00 కోట్లు మొత్తం రు.57.00 కోట్లు డ్యూస్ ఉన్నాయి. షుగర్ ఫ్యాక్టరీలో ఉన్న నిలువలు కూడా ఒకేసారి అమ్మడానికి వీలు లేదు. దానిని ఏ విధంగా బారో చేసి కానీ లేకపోతే దానిని ప్లెడ్జ్ చేసి కానీ అవసరం అనుకుంటే రైతుకు ఏ విధంగా పేమెంట్ చేయాలీ అన్న అంశం పైన గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు మీటింగులు పెట్టడం జరిగింది. ఫైనాన్స్ మినిస్టర్ గారు దీనిపైన ప్రతిస్పందించడం జరిగింది. ఈ రోజు బడ్జెట్‌లో పాస్ చేసుకోవడం జరుగుతున్నది. కనుక వీలయినంత వరకు రైతులకు పేమెంట్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రైవేటైజేషన్ జరిగినా రైతుల డ్యూస్ కానీ స్టాట్యూటరీ కానీ వీటి అన్నిటికీ ప్రభుత్వం ప్రిన్సిపుల్ ఎంప్లాయర్‌గా ఉన్నటువంటిది కాబట్టి బాధ్యత వహిస్తుంది. నైతికంగా, స్టాట్యూటరీగా రైతులకు డ్యూస్ అన్నీ కూడా పేమెంట్ చేసే బాధ్యత ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుందీ అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఈ సీజన్ నడపాలనే ఆలోచనతో తగు విధమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదీ అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారి వారి జిల్లాలలో ఉన్నటువంటి ఫాక్టరీల పూర్తి వివరాలు కానీ, డ్యూస్ కానీ ఎప్పటిలోగా ఇచ్చే అవకాశం ఉందో అన్న విషయాన్ని కూడా వారు కోరినట్లుగా వీలయినంత త్వరలో వారికి పంపించడం జరుగుతుందీ అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మ. 12.10

శ్రీ జె. బాబాజీరావు (గోపాలపురం) : అధ్యక్షా, మా నియోజకవర్గం మెట్ట ప్రాంతం . టొబేకో హోలిడేవల్ల , రైతాంగానికి ఆల్టర్‌నేటివ్ క్రాప్ లేకపోవడం వల్ల రైతాంగం యిబ్బందిపడుతోంది. ప్రస్తుతం వున్న పంట చెరకు పంట. చెరకు రైతులకు బకాయిలు చెల్లించవలసిన అవసరం ఎంతయినా వుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. దయచేసి సకాలంలో పేమెంట్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను. రెండవ విషయం విద్యుత్ బిల్లులు కట్టలేని పరిస్థితులు వున్నాయి. బిల్స్ పే చేయడం కోసం రెండు మూడు నెలలు వాయిదా యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి: అధ్యక్షా, చట్ట ప్రకారం పబ్లిక్, ప్రైవేట్, కోఆపరేటివ్ సెక్టార్స్‌కు చెల్లించడం కోసం రెగ్యులేటరీ అథారిటీ వుంది. వారిద్వారా యిప్పించేటట్లు సంబంధిత శాఖ వారికి ఆదేశాలు యివ్వడం జరుగుతుంది.

శ్రీ పై. టి . రాజా (తణుకు) : అధ్యక్షా, ఇది ఫారెస్ట్ మినిష్టర్‌కు సంబంధించిన అంశం . కొల్లేరు సరస్సుకు సంబంధించిన విషయం . కొల్లేటి సరస్సుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జీవోయంయస్ నం . 120 యిచ్చింది. ఆ జీవో ద్వారా కొల్లేటి ప్రాంతంలో చెరువులు తవ్వకుండా ఆపాలి. ఆ జీవోను అమలుజరుపుతారా, లేదా? ఆ జీవోను అమలు జరుపుతే రైతులు యిబ్బందులు పడతారు. అమలుజరుపుతామని పేపర్‌లో కూడా యిస్తున్నారు. ఆ జీవోను అమలుజరపకూడదనేది నా అభిప్రాయం కూడా. అంతే కాకుండా ఛానలైజ్ చేసి రైతులకు సహాయం చేయండి. ఛానలైజ్ చేయడానికి తప్పకుండా గవర్నమెంట్ పూనుకోవాలి. సర్కార్ కెనాల్‌కు సంబంధించి 1991లో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వుండగా శంఖుస్థాపన చేశారు. అంతేకాకుండా ఫైనాన్స్ మినిష్టర్ గారు వంతెన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. వంతెన కట్టించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ వంతెనను శ్రీనివాసుల్ రెడ్డిగారు, వెంకయ్య నాయుడు గారు కూడా చూశారు. కొల్లేరు విషయంలో చాలా మంది దళారులు గండ్లు కొట్టకుండా ఆపుతామని రైతుల దగ్గర పేద ప్రజానీకం దగ్గర డబ్బు వసూలు చేసి యిబ్బంది పెడుతున్నారు. గండి కొట్టకుండా, ఛానలైజ్ చేసి పేద ప్రజానీకానికి న్యాయం చేయాలి.

శ్రీ యం . వెంకటేశ్వరరావు: కొల్లేరు సరస్సు విషయం సభ్యులు చెప్పారు. ఈ యిస్యూ మరొకసారి పరిశీలన చేసి రైతాంగానికి యిబ్బంది లేకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. అంతే కాకుండా సంబంధిత మంత్రికి పాస్ ఆన్ చేస్తాము.

శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు (గుడివాడ) : అధ్యక్షా, మా మునిసిపాలిటీలో మంచినీటికి చాలా యిబ్బందిగా వుంది. ప్రతి సంవత్సరం మునిసిపాలిటీలకు, 41 స్లమ్స్‌కు ట్యాంకర్స్ ద్వారా మంచినీరు సరఫరా చేయడం జరుగుతోంది.జనాభా ఒక లక్షా 50 వేలు వుంది. గతంలో ప్రభుత్వం మంచినీటి స్కీమ్స్ శాంక్షన్ చేయడం జరిగింది. హడ్కో రు. 16 కోట్లు మునిసిపాలిటీకి శాంక్షన్ చేయడం జరిగింది. గుడివాడ స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీ అయినప్పటికీ రు. 4 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ కట్టే పరిస్థితిలో లేదు. మ్యాచింగ్ గ్రాంట్‌ను లోన్ క్రింద కన్వర్ట్ చేయగలుగుతే , ఈ ప్రాజెక్టును అమలుచేసి ప్రజలకు న్యాయం చేయాలని, తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్. యం.డి. ఫారూఖ్ : అధ్యక్షా, గౌరవసభ్యులు గుడివాడ మునిసిపాలిటీ మంచినీటి విషయం, హడ్కో స్కీం విషయం అడిగారు. దాని విషయంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులకు వ్రాతపూర్వకంగా తెలియజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. వి. బాలవర్ధన రావు (గన్నవరం) : అధ్యక్షా, మా గన్నవరం నియోజకవర్గంలోని మెట్ట ప్రాంతాలలో డ్రెయిన్స్ చాలా వున్నాయి. అందులో చీమల వాగు డ్రెయిన్ ముఖ్యమైంది. ఆ డ్రెయిన్ కొరకు రెండు సంవత్సరాల క్రితం రు. 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యివ్వడం కూడా జరిగింది. టెక్నికల్ శాంక్షన్ మాత్రం యివ్వలేదు. ఛీఫ్ ఇంజనీర్ ఈ మధ్య అక్కడ పర్యటించి హైడ్రాలిక్ పర్టిక్యులర్స్‌తో ప్రపోజల్ పంపడం జరిగింది. ఇంకా క్లియరెన్స్ సర్టిఫికేట్ రాలేదు. క్లియరెన్స్ సర్టిఫికేట్ వస్తే టెక్నికల్ శాంక్షన్ యివ్వడానికి అవకాశం ఏర్పడుతుంది. మెట్టప్రాంత రైతులు, ధనియాలు, పొగాకు మొదలైన పంటలు వేసుకుంటున్నారు. వర్షాలు పడ్డప్పుడు సరిగా డ్రెయిన్స్ లేనందున పంటలు మునిగిపోతున్నాయి. పంటలు మురిగి పోతున్నాయి. అందువల్ల క్లియరెన్స్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను. మండల కేంద్రంగా ఉంగుటూరు ఏర్పడిన తరువాత ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించలేదు. యంఆర్‌వో ఆఫీసు, యండివో ఆఫీసు, పోలీస్ స్టేషన్, యివన్నీ నిధులను మంజూరు చేసి ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఉంగుటూరులో దాదాపు 12 సంవత్సరాల క్రితం టిటిడి

కళ్యాణ మండపం కట్టారు. కానీ అందులో యింతవరకు శుభకార్యాలేవీ జరగలేదు. ఆ భవనం ఖాళీగా వుండడమే గాక , మెయిన్‌టెనెన్స్ లేక పడిపోయే పరిస్థితిలో వుంది. అందువల్ల యంఆర్‌వో ఆఫీస్, యండివో ఆఫీస్ మొదలగు వాటికి స్వంత భవనాలు ఏర్పాటు చేసే లోగా టిటిడి కళ్యాణమండపంలో ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ యం . వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు చెప్పిన డ్రైనేజ్ విషయంలో నోట్ చేసుకోవడం జరిగింది. మండల్ కాంప్లెక్స్ గురించి, ఎండోమెంట్స్ గురించి చెప్పారు. తగుచర్యల కోసం ఆయా మంత్రులకు పాస్ ఆన్ చేస్తాను.

శ్రీ యం . అనంతవర్మ (బాపట్ల) : అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన అంశం . బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలంలో ఆరగొండ కాల్వ చివరి భూములకు సంబంధించి ఛానలైజేషన్‌కు సంబంధించిన గ్రామాలయిన రెడ్డిపాలెం, పోలాయపాలెం, యాజలి, చందోలు, సంగుపాలెం, కోడూరు గ్రామాలకు సంబంధించి కాలువ చివరి భూములు కావడం వల్ల ప్రతి సంవత్సరం సకాలంలో నీరు అందక పంట నష్టం, ఆస్థి నష్టం జరిగి యిబ్బందిపడుతున్నారు. ఆరగొండ ఛానల్‌లో మరమ్మత్తులు చేబడితే రైతు సోదరులు కంట్రిబ్యూషన్‌తో ముందుకు వస్తామంటున్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ఈ కార్యక్రమం చేపట్టవలసిందిగా కోరుతున్నాను. కర్లపాలెం మండలానికి సంబంధించి గణపవరం డ్రెయిన్ వుంది. మొదట వెయ్యి ఎకరాలకు సంబంధించి యిది త్రవ్వడం జరిగింది. ఈనాడు 30 వేల ఎకరాలకు సంబంధించిన డ్రెయిన్ దీని గుండా ప్రవహించి సముద్రంలో కలుస్తోంది. దీనికి మరమ్మత్తులు చేపట్టవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బాపట్ల నియోజకవర్గానికి సంబంధించి జిల్లా పరిషత్, ఆర్ అండ్ బి రోడ్లు వున్నాయి. గణపవరం టు పెదపులుగువారి పాలెం, బాపట్ల టు పాండురంగాపురం రోడ్లను ఆర్ అండ్ బి టేకప్ చేయడం జరిగింది. ఈ రోడ్లు డ్యామేజ్ కావడం వల్ల ట్రాన్స్‌పోర్టేషన్‌కు, పబ్లిక్‌కు కూడా యిబ్బందికరంగా వుంది. ఈ రెండు రోడ్లకు మరమ్మత్తులను చేపట్టి ప్రజలకు ప్రయాణ వసతి సౌకర్యాలు కలిగించాలని మంత్రిగారిని కోరుతున్నాను. తెనాలి డ్రెయిన్‌కు సంబంధించి కర్లపాలెం, పెదవానిపాలెం రెండు మండలాలకు సంబంధించి దమ్ములవారిపాలెం గ్రామం వద్ద ఒక బ్రిడ్జ్ నిర్మాణంలో వుంది. మొదట రు. 24 లక్షల ఎస్టిమేట్‌తో దాన్ని చేపట్టారు. తరువాత రివైజ్డ్ ఎస్టిమేట్స్ వేయడం వల్ల రు. 38 లక్షలయింది. అదనంగా కావలసిన రు. 14 లక్షలు శాంక్షన్ చేసి బ్రిడ్జ నిర్మాణం పూర్తి చేస్తే రెండు మండలాలలోని 30 గ్రామాల ప్రజలకు ప్రయాణ వసతి కలుగుతుంది. బ్రిడ్జ నిర్మాణం పూర్తి చేయవలసిందిగా తమ ద్వారా పంచాయతీరాజ్ మంత్రిగారిని కోరుతున్నాను.
మ.12.20

శ్రీ ఎం . వేంకటేశ్వరరావు: అధ్యక్షా, బాపట్ల శాసనసభ్యులు వర్మగారు చెప్పిన కాలువ మరియు డ్రెయిన్ విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. ఆ విషయాల్ని పరిశీలించడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. పి. భాంజ్‌దేవ్ (సాలూరు) : అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌కు సంబంధించిన అంశం . సాలూరు మండలంలోని కుంభేరుగడ్డ వద్ద గత సంవత్సరం 9 లక్షల రూ.ల అంచనాతో ఒక చెక్‌డ్యామ్ నిర్మించడానికి టెండర్లను పిలవడం జరిగింది. అయితే నిధులు మంజూరు కానందున ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే ఈ చెక్‌డామ్ పూర్తయితే 70, 80 ఎకరాలకు నీరు అందుతుంది . కాబట్టి వెంటనే ఈ చెక్‌డామ్‌కు నిధులు విడుదల చేసి, పనులు ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ : అధ్యక్షా, గౌ.సభ్యులు సాలూరు మండలంలో ఒక చెక్‌డామ్ నిర్మాణానికి టెండర్లు కూడ పిలవడం జరిగింది, పనులు జరగలేదని చెప్పిన విషయాన్ని పరిశీలించి, వారికి తగు సమాధానాన్ని పంపగలనని తెలియచేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఇది గౌ.పంచాయిత్‌రాజ్‌శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం . శ్రీకాకుళం జిల్లాలో సంవత్సన్నర క్రితం స్పెషల్ ఆర్.ఆర్. ఎం . క్రింద చాల రోడ్లను మంజూరు చేయడం, టెండర్స్ పిలవడం జరిగింది. అయితే కొద్ది రోజులుగా నిధులు లేక పనులు ప్రారంభం కాలేదు. ఇప్పుడేమో అధికారులు నిధులు వచ్చాక వాటిని వెనక్కి మళ్లించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని కోరేది, స్పెషల్ ఆర్.ఆర్.ఎం. క్రింద మంజూరు చేయబడిన రోడ్ల నిర్మాణాలన్నింటిని పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస్‌రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు అచ్చన్నాయుడు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తప్పనిసరిగా పరిశీలించి, తగు చర్యలు తీసుకొంటాను.

جناب سید سجّاد- اسپیکر سر میں آپ کے ذریعہ حکومت کی توجہ چاہتا ہوں اور یہ ہوم منسٹر صاحب سے متعلق ہے- بھینسہ ٹاون میں پولیس انسپکٹر جنارد ھن کل انٹر میڈیٹ کے طلباء کے اوپر لا ٹھی چارج کیا اور ایک طالب علم کا سر کھول دیا گیا - آج پورا بھینسہ ٹاون بند ہے- اوراس کو آل پارٹیس کی تائید ہے- بھینسہ ٹاون میونسپل نگر کے چیرمین جابر احمد بھوک ہرتال پر ہیں- تو میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں آپ ہوں کے فوری انسپکٹر کا ٹرانسفر کریں اور انکوائری کا آڈر دیں- کیونکہ وہ انسپکٹر ظلم و زیادتی کر رہا ہے اور راتوں کو شریف عوام کے اوپر پولیس کی غنڈہ گردی ہو رہی ہے- اور یہ انسپکٹر کرپشن میں ملوث ہے- S.P اور ایڈیشنل S.P. رخصت پر ہیں- (--- شور ---- اسپیکر صاحب ایوان آڈر میں نہیں ہے) اسپیکر صاحب آج پھر بھینسہ ٹاون کے اندر پورا بھینسہ بند ہے- آج وہاں پر پولیس کا ظلم بڑھتا جارہا ہے- عوام کے اوپر ظلم بڑھتا جارہا ہے - ایک انٹر میڈیٹ کے ایک معصوم طالب علم جو امتحان دینے جارہا تھا اسکا سر کھول دیا گیا- C.I کا ظلم انتہا سے زیادہ بڑھ گیا ہے- وہاں کوئی پوچھنے والا نہیں ہے- میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ آپ فوراً انکوائری کا آرڈر دیں اور فوری انسپکٹر کا ٹرانسفر کریں-

جناب این فاروق- سجاد صاحب نے بھینسہ کا جو حادثہ پیش کئے ہیں میں اس کو نوٹ کرلیا ہوں- میں ہوم منسٹر صاحب کو جنارد ھن (انسپکٹر) کے بارے میں اطلاع کروں گا-

------ شور------

جناب این فاروق - ہوم منسٹر صاحب نہیں ہیں میں ان کو اطلاع کرونگا بولا نہ-

شری پریم سنگھ راتھوڑ- ادھیکش جی میں آپ کے دورا میونسپل ایڈمیسٹریشن منسٹر صاحب کا دھیان چاہوں گا- قریب ایک سال پہلے مہاراج گنج ودھان سبھا شیتر میں وہ خود آکر سرکاری Markets کا معائینہ کیے تھے- آج تک بھی Encroachment ہٹاتے بولے تھے لیکن نہیں ہٹائے - ادھیکش جی اسی طرح سے عثمانیہ دواخانہ کے سامنے پرانے سامان کے نام پر پورا Encroachment ہے- وہاں پر patients کو آنے کے لئے تکلیف ہو رہی ہے- محبوب گنج میں بھی آدھے سے زیادہ سڑک کو Encroachment میں گھیر لئے ہیں - ادھیکش جی میں چاہتا ہوں کہ قریب قریب آدھی روڈ وائینڈنگ کا کام ہو چکا ہے- گھوڑے کی قبر سے جمعرات بازار تک Encroachment کو پورا کرے ، اسی طریقے سے پرانے پل سے نئے پل تک وائینڈنگ کا کام پورا کیجئے- وہاں کے لوگ Co-operate کرنے کے لئے تیار ہیں- میں اس کے اوپر منتری جی کا جواب چاہتا ہوں-

این ایم فاروق- جو پریم سنگھ راتھوڑ صاحب بولے ہیں میں اسکو نوٹ کر لیا ہوں- میں پاس کوئی انفارمیشن نہیں ہے- وہ لکھ کر کے دے دو میں کمشنر صاحب سے جا کر بات کرونگا-

---

శ్రీ ధర్మాన ప్రసాదరావు (నరసన్నపేట) : అధ్యక్షా, ఇది షుగర్ మినిస్టర్‌కు సంబంధించిన అంశం . విశాఖపట్టణం జిల్లా అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి అంశం . ఈ ఫ్యాక్టరీని 1954 వ సం .లో ప్రారంభించారు. దీని మీద 12 వేల మంది రైతులు, సుమారు నాలుగైదు వేల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు అది బాగా పాతపడిపోయింది. సరైన రికవరీ రానందువల్ల రైతులు నష్టపోతున్నారు. కాబట్టి ఈ ఫ్యాక్టరీని మోడ్రనైజ్ చేయాలనే ప్రతిపాదన గతంలో వచ్చింది. దానికి కావలసిన 7 కోట్ల 47 లక్షల రూ.ల ఋణ ప్రతిపాదనను డి.సి.సి.బి. పాలకవర్గం పరిశీలించి, ఋణం ఇవ్వడానికి అంగీకరించింది. ఆప్కాబ్, డి.సి.సి.బి వంటి ఫైనాన్షియల్ ఏజెన్సీలు ఋణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపాయి. దాని తరువాత 7-10-2000 వ తేదీన ఆధునికీకరణ పనులకు శంఖుస్థాపన కూడ చేయడం జరిగింది. ఫేజ్డ్ మ్యానర్‌లో దీనియొక్క క్రషింగ్ కెపాసిటీని 2500 టన్నులకు పెంచాలని కూడ ప్రతిపాదించడం జరిగింది. ఋణ ఆమోదం పొందిన తరువాత షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం 52 లక్షల రూ.ల విలువ చేసే మెషినరీ కొనుగోలు కోసం చెల్లించారు. అన్ని ఫార్మాలిటీస్ పూర్తి అయిన తరువాత డిసిసిబి ఋణం మంజూరు చేయడాన్ని ఆపివేసింది. దీనికి కారణం స్థానిక శాసనసభ్యులకు మరియు డిసిసిబి పాలకవర్గానికి మధ్య ఉన్న మనస్పర్థలే . దానితో అటు రైతులు, ఇటు కార్మికులు ఆందోళన చెందుతున్నారు. అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రిగారు సంస్థల్ని కాపాడుకోవడానికి అన్ని పార్టీల సభ్యులు సహకరించాలని, ప్రభుత్వపు ఆస్థుల్ని, కోఆపరేటివ్ రంగంలో ఉన్న ఆస్థుల్ని కాపాడుకొనేందుకు పరస్పరం సహకరించుకోవాలని ఎన్నోసార్లు వారు సెలవిచ్చారు. కాబట్టి ఒకవేళ స్థానిక శాసనసభ్యులకు డిసిసిబి పాలకవర్గానికి మధ్య ఏవైన మనస్పర్థలుంటే, వాటిని వ్యక్తిగతంగానే తీసుకోవాలి కాని, 12 వేల మంది రైతుల ప్రయోజనాల్ని, అదే

విధంగా నాలుగైదు వేల కార్మికుల ప్రయోజనాల్ని నష్టపరిచే ప్రక్రియలో జోక్యం చేసుకోవడం ధర్మం కాదు. దయచేసి మంత్రిగారు శాసనసభ్యుల్ని, సబంధిత పాలకవర్గాన్ని పిలిపించుకొని, వాళ్ల అభిప్రాయాల్ని కూడ వినే అవకాశం ఇవ్వండి. షుగర్ మినిస్టర్ అలాగే కోఆపరేటివ్ మినిస్టర్ గారు కూడ దీనికి ఎటువంటి అభ్యంతరాలు చెప్పకుండా సమావేశం నిర్వహించి, ఋణం మంజూరులో ఏమైన అవరోధాలుంటే, వాటిని తొలగించి ఆ షుగర్ ఇండస్ట్రీని రక్షించవలసిందిగా కోరుతున్నాను. దీని మీద సీరియస్‌గా రియాక్టు కావాలి. ఎందుకంటే ఇంతకంటె ప్రయోజనకరమైన ముఖ్యమైన పని మంత్రిగారికి మరొకటి ఉండదు. కాబట్టి దయచేసి ఈ ఇష్యూలో సీరియస్‌గా ఆలోచించి, విశాలమైన ఆలోచనతో చర్యలు తీసుకోవాలి. రైతులు పంపించిన డిటేల్డ్ రిప్రజెంటేషన్‌ను మంత్రిగారికి పంపిస్తాను. దానిని పరిశీలించి, సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.
మ.12.30

శ్రీ దాడి వీరభద్రరావు :అధ్యక్షా, పిటిషన్స్ పేరుతో స్థానిక శాసన సభ్యులు మెన్షన్ చేయడం జరిగింది. తుమ్మపాల ఫ్యాక్టరీ విషయంలో దాని ఆధునికీకరణ విషయంలో లోను శాంక్షన్ విషయంలో మేనేజ్‌మెంటుకు స్థానిక శాసన సభ్యులకు కొన్ని అభిప్రాయభేదాలు వుండటం వల్ల లోన్ ఆగిపోయింది . దానిని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. అందుచేత మోడ్రనైజేషన్ – కమ్ – ఎక్స్‌పాన్షన్ కోసం రూ. 80 లక్షలు వసూలు చేసి యివ్వడం జరిగింది . ఆరోజు ఆయన కండిషనల్ లోన్ యిచ్చారు. షేర్ హోల్డర్స్ 2500 టన్నుల కెపాసిటీ ఉంటేనే దీనికి ఖర్చు పెడతాము, లేకపోతే లేదని ఆ నాటి జిల్లాకలెక్టరు నర్సింహా రావు పబ్లిక్ మీటింగులో చెప్పడం జరిగింది . తరువాత ఇక్కడి వాళ్లు డిసిసిపి వాళ్ల దగ్గరకు వెళ్లారు. వారు లోన్ యివ్వడానికి అంగీకరించారు. కానీ లోన్ యిచ్చేప్పుడు సెక్యూరిటీ అవసరం . ప్రాపర్ సెక్యూరిటీ చేయలేక పోతే డిసిసిపి యే కాదు, ఏ బ్యాంక్ అయినా లోన్ యివ్వదని, డిసిసిపి వారు రిజెక్ట్ చేశారు తప్ప రాజకీయ కారణాల వల్ల ఆపు చేయడం జరగలేదు. మేము దానికోసం సుముఖంగా వున్నాము. ఏవిధంగానూ వెనుకంజ వేసే ప్రసక్తి లేదు. ఈ రోజు అంటే కొత్త బాడీ వచ్చింది . నేను రెండు మూడు మాసాల నుంచి ఆధునికీకరణ కోసం రూ. 80 లక్షలు రైతుల దగ్గర నుంచి వసూలు చేసిన మాట నిజం . విపక్షం వారా నాడు మోడ్రనైజేషన్ అక్కరలేదు అన్నారు. షేర్స్ కలెక్టు చేద్దామని రైతులకు చెప్పారు. అంటే రైతు పిటిషన్స్‌లో వారు నా పేరు మెన్షన్ చేయడం దురదృష్టకరం . దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఎట్టి పరిస్థితులలో ఆధునికీకరణకు మేము వ్యతిరేకం కాదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. పెద్ది రెడ్డి :– అధ్యక్షా, సంతోషం . నా సమాధానం ఇరు పక్షాల వారికి సంతృప్తి కరంగా వుంటుంది. లేకపోతే మరల అడగండని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ధర్మాన ప్రసాద రావుగారు, వీరభద్ర రావు గారు చెప్పినట్లు ఈ ఫ్యాక్టరీ చాలా ఓల్డ్ ఫ్యాక్టరీ . దీనికి మోడ్రనైజేషన్ అవసరం వుంది. పాలక పక్షం గానీ, రాజకీయ వర్గాలు గానీ, శాసన సభ్యులు గానీ రైతులు గానీ అందరూ దీనిని కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం రియాక్టు కావాలని కోరుకుంటున్నాము. కావలసిన వాటా ధనం వసూలు చేయడం జరిగింది. లోన్ కాంపోనెంట్ కూడా డిసిసిపి బ్యాంకుతో తయారు చేయడం జరిగింది . ఇంటర్నేషనల్ అరేంజ్‌మెంట్ కొంత చేపట్టడం జరిగింది. ఇది నిజం . గౌరవ సభ్యులు చెప్పినట్లు పాలక పక్షాన్ని, గౌరవ సభ్యులను డిసిసిపి బ్యాంకుల వారిని కూర్చోపెట్టి కమీషనర్ సమావేశం ఏర్పాటు చేసి ఇంప్రూవ్‌మెంట్ కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపురం) :– స్పీకర్ మేడమ్, మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రి గారికి సంబంధించిన సబ్జెక్టు. 3 జిల్లాలకు సంబంధించినది . ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు సంబంధించిన మెట్టప్రాంతాలకు సంబంధించినది. వెలుగొండ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి దాదాపు 6 సంవత్సరాలు అయింది. ఈ ప్రాజెక్టు క్రింద సాగులోని 40 లక్షల ఎకరాలు వస్తుంది. దాదాపు రూ. 1500 కోట్ల ప్రాజెక్టు యిది. ఇంతవరకు 6 సంవత్సరాలు పూర్తి అయినా దానిపైన రూ. 10 కోట్లు కూడా ఖర్చు పెట్ట లేదు. మరి శంకుస్థాపన వరకు మాత్రమే మిగిలిపోతున్నది. కానీ ఈ

ప్రాజెక్టు నిర్మాణం మాత్రం నత్తనడక నడుస్తున్నది. ఈ మధ్యనే మాకు తెలిసింది, ఉదయగిరి డివిజను, కనిగిరి డివిజను సర్వే లేకుండానే ఎత్తి వేస్తామని ప్రభుత్వం ఆలోచిస్తున్నటు కనపడుతున్నది. ప్రభుత్వం ఇప్పటికయినా ముఖ్యమంత్రి గారితో శంకుస్థాపన చేసిన ఈ బడ్జెటులో ఈ ప్రాజెక్టుకు రూ. 5 లక్షలు కేటాయించారు. ఈ మెట్ట ప్రాంతాలు, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు వరం లాంటిది ఈ వెలుగొండ ప్రాజెక్టు. ప్రభుత్వం ఎక్కువ నిధులను కేటాయించి ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరితంగా పూర్తి చేయడానికి ముందుకు రావాలని నా ఆకాంక్ష..

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు :– గౌరవ సభ్యులు కొండా రెడ్డి గారు చెప్పినట్లు వెలుగొండ ప్రాజెక్టు విషయంలో పాజిటివ్ గా సెంట్రల్ సర్వే చేయడం జరిగింది . దానికి టెండర్స్ కూడా పిలవడం జరిగింది . ఆవిధంగా ప్రోగ్రెస్ వుంది. ఏదైతే గ్యాప్ లింక్ వర్క్స్ అని వారు చెప్పారో వాటిని పరిశీలన చేసి ఎట్టి విధంగానూ విఘాతం కలుగకుండా పనులు జరగడానికి తిరిగి సర్వే టెండర్స్ పిలిచి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జలీల్ ఖాన్ (విజయవాడ–పడమర ) :– అధ్యక్షా, తమద్వారా మంత్రి గారిని ఒక ప్రశ్న అడగదలచుకున్నాను. నా నియోజక వర్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా వుంది . ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. చెత్తతో కాల్వలు నిండి నీరంతా రోడ్ల మీద ప్రవహిస్తున్నది. గతంలో కార్పొరేషన్ ఎన్నికలకు ముందు గౌరవ ముఖ్య మంత్రి గారు విజయవాడ వచ్చినపుడు విజయవాడ నగరాన్ని హైదరాబాదు నగరంలా తీర్చిదిద్దుతామని వాగ్దానం చేశారు. అలాగే అండర్ గ్రౌండ్ సమస్యను తప్పని సరిగా పరిష్కరిస్తామని చెప్పారు. సమీక్షా సమావేశాలలో అక్కడ ఇన్‌చార్జ్‌గా విజయ రామారావు గారు మా నియోజక వర్గానికి వచ్చారు. వడ్డే శోభనాద్రీశ్వర రావు , మునిసిపల్ మంత్రిగారు అంతా చెప్పారు. ఈ రోజు వరకు అండర్ గ్రౌండ్ సమస్య పరిష్కారం కనిపించడం లేదు. రాబోయే వర్షాకాలంలో కాల్వలు నిండి రోడ్లు మురికితో నిండే ప్రమాదం వుంది. ఇప్పటికే మలేరియాతో ప్రజలు బాధపడుతున్నారు. దోమల బాధ చాలా ఎక్కువగా వుంది. స్వర్ణాంధ్ర అంటున్నారు. విజన్ 2020 అంటూ మాట్లాడుతున్నారు. మరి కనీసం అండర్ గ్రౌండ్ సమస్య కూడా తీర్చలేని పరిస్థితులు వున్నాయి. దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రి గారు ఇక్కడ లేరు. మునిసిపల్ మంత్రి గారు ఈ విషయాన్ని మీ ద్వారా గమనించి దీనికి సమాధానం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి.ఫరూక్ :– అధ్యక్షా, జలీల్‌ఖాన్ గారు విజయవాడ పట్టణంలోని అండర్ గ్రౌండు డ్రైనేజీ సమస్య గూర్చి తెలిపారు. సమస్యను గూర్చి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాస్ (మిర్యాలగూడ) :– అధ్యక్షా, నల్గొండ జిల్లాలో ఎఫ్‌సిఐకి సంబంధించిన లెవీ సేకరణ గురించి తెలియజేస్తున్నాను. ఖరీఫ్ పంట మొదలయింది. నాగం జనార్ధనరెడ్డి గారు, వి.శోభనాద్రీశ్వర రావు గారు అందరూ మార్కెటు యార్డులకు వచ్చి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనమని మేము ఎఫ్‌సిఐ వారిని అక్కడికి పంపిస్తున్నామన్నారు. కానీ నల్గొండ టార్గెట్ 8 లక్షల టన్నులు అయినప్పటికీ ఇంతవరకు అయిదున్నర లక్షల టార్గెట్ మాత్రమే ఎఫ్‌సిఐ వారు సేకరించారు. మిగిలిన వాటిని ఎప్పుడు సేకరిస్తారు? ఎఫ్‌సిఐ సేకరిస్తుందా లేదా అన్నది తెలియచేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. రాబోయే రబీ సీజనులో రెండు లక్షల హెక్టార్లలో ధాన్యం కల్టివేట్ చేయడం జరిగింది. మరి ఆ ధాన్యాన్ని ఎఫ్‌సిఐ వారు కొనుగోలు చేస్తారా? సివిల్ సప్లైస్ వారు కొనుగోలు చేసి, మిల్లర్స్ ద్వారా కొనుగోలు చేసి ఎఫ్‌సిఐ వారు సేకరించే విధంగా ఏర్పాట్లు చేస్తారా ? దాన్ని గురించి ముఖ్య మంత్రి గారు మిర్యాలగూడా వచ్చినపుడు హామీ యిచ్చారు. సంబంధిత మంత్రి గారు తగు విధంగా జాగ్రత్తలు తీసుకుని , మామీద నమ్మకం వున్న మిల్లర్లు కొన్న ధాన్యాన్ని తప్పనిసరిగా ఎఫ్‌సిఐ కి పంపించవలసిందిగా మంత్రి గారు ప్రణాళిక చేసి రాబోయే రోజులలో మార్కెట్ యార్డ్‌లకు వచ్చే ధాన్యం ,మరియు ఎఫ్‌సిఐ దగ్గర గల స్థలం విషయం , వేరే రాష్ట్రాలకు పోయే స్థలం అనేది మొత్తం వివరంగా ఒక ప్రణాళికను చేసి మమ్మల్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు : అధ్యక్షా, మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో ధాన్యం, బియ్యం కొనుగోలుపై ఉన్న పరిస్థితి గురించి చాలా వివరంగా చెప్పారు . అదేవిధంగా వచ్చే రబీ సీజన్లో ధాన్యం, బియ్యం కొనుగోలుకు సంబంధించి ఏ చర్యలు తీసుకోవాలో చాలా స్పష్టంగా అంకెలతో సహా చెప్పారు . నల్గొండ జిల్లాలో ఖరీఫ్ అదేవిధంగా జరిగింది . రబీ రాబోతున్నది . గౌరవసభ్యులు చెప్పిన విషయం గురించి ప్రభుత్వం తప్పనిసరిగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు, బియ్యం సేకరణకు కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను .

శ్రీ వై . టి. రాజా : చాలా సంతోషం అధ్యక్షా, శాసనసభ్యునిగా ఎన్నికయినప్పటి నుండి నోరు మూసుకునే కూర్చున్నాను . మాట్లాడిన వారికే ఇసున్నారు మాట్లాడని వాళ్లం మూల పడివున్నాము . ఆఖరుకు అవకాశం ఇచ్చారు.. ధన్యవాదాలు . మా నియోజకవర్గంలో కోపరేటివ్ సొస్తెటీలలో సీడ్ ప్రాసెసింగ్ ప్లాంటు ఉంది . సుమారు 70 నుండి 90 లక్షల వరకు సీడ్ ప్రతి సంవత్సరం ప్రాసెస్ చేస్తారు . ఇది చాలా పాప్యులర్ సీడ్గా ఉంది . దీనికి మార్కెటింగ్ సెస్ విధిస్తున్నారు . ఈసీడ్ ఎ పి సీడ్ కార్పొరేషన్ కంటే ఎక్కువధర ఇచ్చి కొంటున్నా రు . ప్రాసెస్ చేసిన తరువాత వారికంటే తక్కువ ధరకు అమ్ముతున్నారు . ఎ పి సీడ్ కార్పొరేషన్కు సెస్ విధించడంలేదు . కోపరేటివ్ సొసైటీలకు విధించిన కారణంగా అనవసరంగా లాభాలు వచ్చే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి వచ్చింది . వస్తున్న లాభాలు కూడా తగ్గిపోయే పరిస్థితి ఉంది . మన రాష్ట్రంలో లాభం వచ్చే సొసైటిలు చాలా తక్కువగా వున్నాయి . డివిడెండ్ కూడా షేర్హోల్డర్లకు పంచడం జరుగుతోంది . ఈ మార్కెటింగ్ సెస్ రు 80 వేలు ఎత్తివేయాలని కోరుతున్నాను . ప్రతి ఒక్కరినీ అడిగాము . అయినా సమాధానం లేదు . దయచేసి దీనికి సంబంధిత మంత్రివర్యులు పరిశీలించి సెస్ లేకుండా చేయాలని కోరుతున్నాను . రెండవది మాకు ఏరియా హాస్పిటల్ ఉంది సుమారు రు 6 కోట్ల ఖర్చుతో కట్టారు . దానికి చాలాకాలం నుండి సర్జన్ లేరు . వచ్చినవారినందరినీ ప్రైవేటు హాస్పిటల్కు పంపవలసి వస్తున్నది . సర్జనకోసం ఏ శాఖలో అడిగినా, దీనికి ఆర్థిక శాఖ మంత్రిగారి అనుమతి కావాలని అన్నారు . ఖాళీగా ఉన్న పోస్టును ట్రాన్స్ఫర్ చేయడానికి ఈ సమస్య ఉంది . ఆర్థికమంత్రిగారు దయతో ఇది ముఖ్యమైన సమస్య అయినందున పర్మిషన్ ఇవ్వాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను .

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు : గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం తణుకు కోపరేటివ్ సొసైటీ సీడ్ ప్రాసెస్ యూనిట్ గురించి అడిగారు . ఇది చాలా చక్కగా పనిచేస్తున్నది . రాష్ట్రంలో సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు పెట్టి మంచి సీడ్ వేస్తున్నారు . ఎపి స్టేట్ సీడ్ కార్పొరేషన్కు సెస్ పడడంలేదు . దీనికి వేస్తున్నారు . తప్పకుండా పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని మీద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ పి . పుల్లారావు (చిలకలూరిపేట) : అధ్యక్షా, చిలకలూరిపేట పట్టణ మంచినీటి స్కీము మొదటిదశ, రెండవదశ పూర్తయింది . మూడవదశ క్రింద ఇప్పటివరకు పనులు చేపట్టని కారణంగా ఇప్పటివరకు ఖర్చుచేసిన రు 10 కోట్లకు ప్రయోజనం లేకుండా ఉంది . ఒక లక్ష జనాభా కలిగిన చిలకలూరిపేట పట్టణానికి సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మాణం చేపట్టాలని సంబంధిత శాఖ మంత్రిగారిని కోరుతున్నాను . అదేవిధంగా చిలకలూరిపేట నియోజకవర్గంలోని కమ్మవారిపాలెం, కనపర్రు, కార్చాల, వేలూరు, కావూరు గ్రామాలలో ఫ్లోరైడ్ కలిసిన నీళ్ల వలన ప్రజలు అనే క వ్యాధులకు గురౌతున్నారు . 2 గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని చేపట్టాలని తమద్వారా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను . అదేవిధంగా నా నియోజకవర్గంలోని కొండవీడును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకుగాను గతంలో రు 20 లక్షలు కేటాయించినా పనులు మొదలుపెట్టలేదు . కొండవీడును మంచి పర్యాటక

కేంద్రంగా చేసేందుకు పర్యాటక శాఖ మంత్రిగారు రు 26 లక్షలు కేటాయించి త్వరగా పనులు పూర్తి చేయించాలని తమద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎస్ ఎం డి ఫరూక్ : అధ్యక్షా, ఇక్కడ ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పవలసిన అవసరం వచ్చింది . పునానరావుగారు చిలకలూరిపేట సమ్మర్ స్టోరేజిట్యాంకు గురించి చెప్పారు . నోట్ చేసుకున్నాను . అదేవిధంగా పర్యాటక, పంచాయతిరాజ్ శాఖ గురించి చెప్పారు . వాటిని సంబంధితి శా ఖ మంత్రివర్యులకు తెలియజేస్తాను .

శ్రీ గొట్టిపాటి నరసింహారావు (మార్టూరు) : అధ్యక్షా, ఇది రోడ్లు భవనాలు శాఖకు సంబంధించిన విషయం . 1999 సెప్టెంబరులో కురిసిన భారీవర్షాల కారణంగా 5వ నెంబరు జాతీయ రహదారిపై చిలకలూరిపేట ఓగేరు వాగు పైన వంతెన కూలిపోవడం జరిగింది . ఆ సమయంలో మార్టూరు, అద్దంకి నియోజకవర్గాల ద్వారా ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయడం జరిగింది . ఆ సమయంలో హెవీ ట్రాఫిక్ కారణంగా దాదాపు 150 కిలోమీటర్ల పొడవునా రోడ్లన్నీ ధ్వంసం అయినాయి . ఎంతోకాలంగా అభివృద్ధి చెందినరోడ్లపైన బ్లాక్‌సాయిల్ బయటపడింది . గతంలో ఈ విషయం సంబంధిత అధికారులకు, మంత్రివర్యులకు, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని రావడం జరిగింది . దీనికి వెంటనే నిధులు మంజూరుచేయిరిచవలసిందిగా కోరుతూ, ఓగేరు వాగుపై వున్న వంతెనను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను .

శ్రీ ఎస్. విజయ రామారావు : అధ్యక్షా, ఓగేరు వంతెన జూన్ లోపల పూర్తవుతుంది . నేను ఇంతకుముందే ఈ ప్రశ్నకు జవాబు చెప్పాను . చిలకలూరిపేట నేషనల్ హైవే పైన ఉన్న వంతెన జూన్ లోపల తయారవుతుంది . అది కాక ఓగేరుపైన ఇంకొక వంతెన గురించి గౌరవసభ్యులు అడుగుతున్నారు . ట్రాఫిక్‌ను డైవర్ట్ చేసినందున రోడ్ పాడయినాయని తెలిపారు . దీనిపై యాక్షన్ ఇనీషియేట్ చేశాము . వంతెన కూడా పూర్తి అవుతుంది .

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు (జగ్గంపేట) : అధ్యక్షా, అధ్యక్షా, ఎట్టకేలకు ఈ శాసనసభ సమావేశాలలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా నా కృతజ్ఞతలు తెలియజేస్తూ మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన విషయం ప్రస్తావించబోతున్నాను . తూర్పుగోదావరి జిల్లాలోని మెట్టప్రాంతానికి సంబంధించింది . కరువుప్రాంతం తూర్పుగోదావరి జిల్లాలో కూడా ఉందని ఈ సభకు తెలియజేస్తూ, మా ప్రాంతానికి సూరంపాలెం రిజర్వాయరును శాంక్షన్ చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను . రెండవ ఫేజులో కూడా మెట్టప్రాంతం సస్యశ్యామలంగా వండడానికి అవకాశం కల్పించే భూపతిపాలెం రిజర్వాయరు శాంక్షన్ ఇచ్చి పనులు చేపట్టిన రోజే సూరం పాలెం రిజర్వాయరుకు సార్థకత వస్తుంది . మెట్టప్రాంతం దీనివలన సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉంది .

మ.12.50

ఈ భూపతిపాలెం రిజర్వాయర్‌కు సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ కూడా వచ్చినట్లుగా ప్రభుత్వం చెప్పడం జరిగింది. కాబట్టి ఈ బడ్జెట్‌లోనే దీనికి ప్రాధాన్యతనిచ్చి ఈ ప్రాజెక్ట్‌ను ఈ సంవత్సర కాలంలోనే మొదలు పెట్టే విధంగా కార్యక్రమాన్ని తీసుకోవలసిందిగా గౌరవ మంత్రిగారికి మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా భూపతిపాలెం ప్రాజెక్ట్‌కు క్లియరెన్స్ పూర్తయింది. ఫండింగ్ ఏజన్సీ ద్వారా చేస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఇప్పటికే ప్రయత్నం చేస్తున్నాము. వీలైనంతవరకు ఎ.ఐ.బి.పి. ద్వారా గాని,

జపాన్ బాంకు ద్వారా కాని మేము ఫండింగ్ కోసం ప్రయత్నిస్తున్నాము. సాధ్యమైనంత తొందరగా వారు కూడా ముందుకు వచ్చే అవకాశాలు వున్నాయి కాబట్టి త్వరలోనే వీటిపై చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.త్రిమూర్తులు (రామచంద్రాపురం) ః అధ్యక్షా, మా రామచంద్రాపురం నియోజక వర్గంలో బుచ్చిరెడ్డి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాల ఒకటుంది. దీనికి సంబంధించిన వివరాలతో కూడిన ఒక ఫైల్‌ను నేను అగ్రికల్చర్ మినిస్టర్ గారికి మొన్ననే అందజేయడం జరిగింది. సుమారు 100 ఎకరాల భూమిని బుచ్చిరెడ్డి పేర్రాజు పంతులు అనే మహనీయుడు 1906లో, అంటే 95 సంవత్సరాల క్రితం అగ్రికల్చర్ కళాశాల ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకంటే, చాలా సందర్భాలలో మనకు మిగులుగా వున్న దానిని దానం చేయడం సహజంగా జరుగుతూ వుంటుంది. కాని, బుచ్చిరెడ్డి పేర్రాజు పంతులు గారికి నలుగురైదుగురు పిల్లలు, పెద్ద కుటుంబం వున్నప్పటికీ కూడా ఆయనకు వున్న యావదాస్థి ఆ ప్రాంతం రైతాంగానికి ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో అక్కడ ఒక అగ్రికల్చర్ కళాశాలను కాని, పాలిటెక్నిక్ కళాశాలను కాని ఏర్పాటు చేసేందుకు తన యావదాస్థిని వ్రాసినప్పటికీ, ఇప్పటికి సుమారుగా 95 సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా దాని మీద ఏ ప్రభుత్వాలూ కూడా ఎటువంటి చర్యలూ చేపట్టలేదు.

ఆ విషయం గురించి అగ్రికల్చర్ మినిస్టర్ గారితో మాట్లాడడం జరిగింది. సెక్రటరీ గారితో మాట్లాడి, సంబంధిత ఫైల్‌ను వారికి హాండోవర్ చేయడం జరిగింది. తొందరలోనే ఆ ప్రాంతానికి ఉపయోగపడే ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టాలని కూడా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే అగ్రికల్చర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలను కట్టడానికి కొంత కంట్రిబ్యూషన్ కావాలని చెప్పారు. అక్కడ వున్న 100 ఎకరాల భూమి చాలా విలువైన భూమి. కాబట్టి ఒక కమిటీని వేసి అందులో కొంత భూమిని అమ్మేసి, దీనికి సంబంధించిన కంట్రిబ్యూషన్ క్రింద తీసుకుని, కొంత ప్రభుత్వ నిధులను వెచ్చించి, ఆ కార్యక్రమం అక్కడ పూర్తి చేసినట్లయితే, ఆ మహనీయుడు ఏ ఉద్దేశ్యంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టారో, దానికి సార్ధకత చేకూరుతుంది, అది ఆ ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందని మీకు తెలియజేస్తున్నాను.

రెండో విషయం ఇరిగేషన్ మినిస్టర్ గారికి సంబంధించింది. ఇరిగేషన్ కెనాల్స్ మీద వంతెనలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ వంతెనలను కట్టడానికి అయ్యే ఖర్చు రు.40.00 లక్షలు అయితే, వాటికి సంబంధించిన అప్రోచెస్ కట్టడానికి రు.70, 80 లక్షలు ఖర్చయ్యే ఎస్టిమేట్లను తయారుచేస్తున్నారు. అందుకు కారణం, పూర్వం ఎప్పుడో నావిగేషన్ కెనాల్స్ వుండేవి. ఆ నావిగేషన్ సిస్టమ్ వుంటుందనే ఉద్దేశ్యంతో కెనాల్స్ మీద అప్రోచెస్‌ను చాలా హైట్ తీసుకెళ్లే పరిస్థితి వస్తోంది. అందువల్ల ప్రభుత్వ ధనం వృధా అయ్యే పరిస్థితి వస్తోంది.

ఆ నావిగేషన్ రూల్స్‌ను సడలించవలసిన పరిస్థితి వుంది. ఎందుచేతనంటే, పూర్వం ఎప్పుడో నావిగేషన్ కెనాల్స్ ద్వారా తెరచాప పడవలు వెళ్లే పరిస్థితులు వుండేవి. ఈనాడు మెకనైజ్డ్ బోట్స్ వచ్చాయి. తెరచాప పడవలు వెళ్లే పరిస్థితి లేదు. అందుచేత రూల్స్‌ను సడలించి, వంతెనకు సరిపడా హైట్ వుంచే విధంగా ఆర్డర్స్‌ను ఇవ్వవలసిందిగా ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ మధ్యనే బుచ్చిరెడ్డి పేర్రాజు పంతులు గారు అందించిన సహకారం గురించి చెప్పారు. దానికి సంబంధించిన డాక్యుమెంట్లను కూడా ఇచ్చారు. వారు చేసిన ఆ సహకారాన్ని తప్పనిసరిగా ఆ ప్రాంతంలోని వ్యవసాయ, వ్యవసాయానుబంధంగా వుండే వ్యాపకాల అభివృద్ధికి, అట్లాగే ప్రజల అభివృద్ధికి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి అనుకూలమైన మంచి సంస్థను అందులో ఏర్పాటు చేయడానికి మొన్న ఈ మధ్యనే వైస్ ఛాన్సలర్ గారిని, సెక్రటరీ గారిని పిలిచి మాట్లాడాము. గౌరవ సభ్యులు డాక్యుమెంట్స్ కూడా ఇచ్చారు. దానికి కావలసిన కార్యక్రమాన్ని

తీసుకుంటున్నాము. తప్పనిసరిగా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా బుచ్చిరెడ్డి పేర్రాజు పంతులు గారి ఆశయ సాఫల్యం చేసే విధంగా తొందరలోనే కార్యక్రమాన్ని తీసుకుంటాము.

శ్రీ బి.పార్థసారథి రెడ్డి (పాణ్యం) : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం, మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ శాఖకు సంబంధించింది. పాణ్యం నియోజక వర్గంలో, 1993వ సంవత్సరంలో ఎస్.ఆర్.బి.సి. ప్రాజక్ట్‌కు లాండ్ అక్విజిషన్ క్రింద బనగానపల్లి మండలంలో నందవరం, టంగుటూరు, జిల్లెళ్ల, తిమ్మాపురం, వితలాపురం గ్రామాలలో రైతుల భూములను రోడ్డు వేయడానికి తీసుకోవడం జరిగింది. కాని 1993 నుంచి నేటి వరకు ప్రభుత్వం ఆ రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదు. ఈ విషయాన్ని చాలా సందర్భాలలో సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కాని, ఇంత వరకు రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు. సంబంధిత ఆఫీసును కూడా ఈ సంవత్సరం జూలై నెలలో తీసివేయడం జరుగుతుందని తెలిసింది. కాబట్టి రైతులకు వెంటనే చెల్లించవలసిన నష్టపరిహారాన్ని చెల్లించి వారిని ఆదుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు : ఎస్.ఆర్.బి.సి. ప్రాజక్ట్ క్రింద రోడ్డు వేయడం గురించి గౌరవ సభ్యులు చెప్పారు. సంబంధిత వివరాలను తెప్పించుకుని, సరియైన చర్యలను తీసుకుంటామని వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి.రమేష్‌కుమార్ రెడ్డి (లక్కిరెడ్డిపల్లి) : అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన ఇస్యూ. నా నియోజక వర్గంలో పాపాగ్ని నదిపై వెలుగల్లు వద్ద ఒక ప్రాజక్ట్‌ను నిర్మించాలని దాదాపు 30 సంవత్సరాల క్రితం సర్వే చేసి ప్రపోజల్స్‌ను గవర్నమెంట్‌కు పంపించడం జరిగింది. 1993లో దీనికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఆ సంవత్సరం దాదాపు రు.50.00 లక్షల బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. ఆ తరువాత 6 సంవత్సరాలు గడచిపోయాయి. ఇంతకు ముందు ఆ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన అనేక మంది శాసన సభ్యులు కూడా చెప్పడం జరిగింది. ఇది జిల్లాకు సంబంధించిన ముఖ్యమైన మీడియం ఇరిగేషన్ ప్రాజక్ట్. బహుశ, రాయలసీమలోనే ఇది మిగిలిపోయిన ప్రాజక్ట్ అయి వుంటుందని గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

దాదాపు 18 గ్రామాలకు ఈ ప్రాజక్ట్ వల్ల సాగునీరు రావడంతోపాటు అక్కడ డ్రింకింగ్ వాటర్ సమస్య కూడా పరిష్కారమవుతుందనే ఉద్దేశ్యంతో ఈ ప్రాజక్ట్‌కు రూపకల్పన చేసారు. గతంలో సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ రానందువల్ల చాలా కాలం పెండింగ్‌లో వుంది. రాష్ట్ర ప్రభుత్వం బయట నుంచి ఎటువంటి నిధులనూ తీసుకొచ్చి దీనికి కేటాయించలేకపోయింది. ఇటీవలనే సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ రావడం జరిగింది. ఎ.ఐ.బి.పి.లో దీనిని ప్రాజెక్ట్ చేసామని సంబంధిత శాఖ మంత్రిగారూ, సెక్రటరీలు చెప్పారు. ఇటీవల జపాన్ నుంచి ఒక బృందం రావడం, దానిని చూడడం జరిగింది. ప్రభుత్వం క్రాస్ సబ్సిడీ అయినా ఇచ్చి ఈ ప్రాజక్ట్‌ను సత్వరమే టేకప్ చేయాలని కోరుతున్నాను. 5 సంవత్సరాల క్రితమే అక్కడ రెసిడెన్షియల్ క్వార్టర్స్‌ను, ఆఫీసు బిల్డింగ్‌ను కట్టడం జరిగింది. ఇంతవరకు బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రు.5 లక్షలు, రు.10 లక్షలు కేటాయించి, కేవలం ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్‌నే ఖర్చు పెట్టడం జరుగుతోంది.

దీని పైన ప్రత్యేక శ్రద్ధను వహించి శాశ్వత కరువు ప్రాంతమైన లక్కిరెడ్డిపల్లి నియోజక వర్గానికి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. అక్కడి ప్రజలందరూ కూడా ముక్త కంఠంతో ఈ ప్రాజక్ట్ కావాలని అడుగుతున్నారు. ప్రభుత్వం అక్కడ వెలుగల్లు ప్రాజక్ట్‌ను తక్షణమే మంజూరు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.వెంకటేశ్వర రావు ః గౌరవ సభ్యులే అన్ని వివరాలూ చెప్పారు. ప్రాజక్ట్ కాస్ట్ ఎక్కువైనా, ప్రత్యేకంగా ఆ ప్రాంతంలో వుండే కరువు పరిస్థితుల దృష్ట్యా, వయబిలిటీ తక్కువైనా కూడా ఆ ప్రాజక్ట్ నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో ఫండింగ్ ఏజన్సీల కొరకు చూస్తున్నాము. క్లియరెన్స్ వచ్చింది కాబట్టి తప్పకుండా ఆ ప్రాజక్ట్ను గ్రౌండ్ చేయడానికి అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుంది.

మ. 1.00

SRI YOUNIS SULTAN: Chairman sir, this matter relates to the Hon'ble Minister for Municipal Administration. In Khammam town there is a tank known as Danvaigudem. The sand in this particular tank has not been lifted for the last ten years and the value of the sand is estimated to be more Rs.15-00 lakhs. Unfortunately, the Municipal Commissioner Mr.Harikrishna has colluded with the contractors and tried to lift the sand for Rs.1-00 lakh. This was highlighted in the newspapers and based upon that the District Collector had asked the officials of R & B , Irrigation departments to verify the facts, who have evaluated that its seigniorage itself is more than Rs.3.50 lakhs. Unfotunately, he again colluded with the contractors, recalled the tenders without the authorization from the municipality and he has finalised it for Rs.25000-00. This was highlighted again, the Collector had asked the R.D.O. to enquire into the matter. The R.D.O., has indicted that non authorized sand was lifted nearly to the tune of five hundred tractors.

The contractors were put behind the bars and the Municipal Commissioner is saying that he is unaware of the facts. But every body knows that the Commissioner has colluded with the contractors. The criminal cases were filed against the contractors but no action has been taken against the Commissioner. The Hon'ble Chief Minister several times announced that there is need for vigilence in the municipalities. Unfortunately, nothing is being done against this Commissioner. I request that the Government should come forward for an enquiry against him. During the last Assembly also I have given a petition complaining about his corruption but no action has been taken so far.

The second aspect relates to the Minister for Higher Education. Last Friday there was a B.Com., examination in Osmania University, where there has been a printing mistake in one of the main questions of English examination paper. This question is compulsory question carrying thirty marks. However, there is no mistake in the Telugu version of the question paper. Due to this the poor students are going to suffer because the marks are going to be deducted. The Minister for Higher Education should come forward and announce that the English medium students should be given thirty grace marks.

Lastly, I would like to bring the matter to the notice of this august House which concerns all the M.L.As., of this House. Recently, the I.G. (Intelligence) has given a circular in respect of gunmen. The circular states that the gunmen would be rotated / changed for every two months. This will cause lot of inconvenience to us. We cannot select our choice of gunmen and we cannot know as to what type of I.Q., they have. The Hon'ble Minister for Home should withdraw this circular forthwith because we should have option of selecting the gunmen so that they will be useful to us. Infact if we have gunmen of our choice we can understand him but if they were changed for every two months we cannot know as to what type of people are behind them. I do not say that they are incompetent but atleast we should have option of selecting the gunmen.

శ్రీ కడియం శ్రీహరిః గౌరవ సభ్యులు మూడు డిపార్ట్మెంట్స్కి సంబంధించి రైజ్ చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైయ్యర్ ఎడ్యుకేషన్, హోమ్ డిపార్ట్మెంట్స్కి సంబంధించిన మంత్రులకు ఆ విషయం తెలియచేసి తదుపరి చర్యలు తీసుకునే విధంగా చేస్తాను.

( గౌరవసభ్యులు డా. జి. కుతూహలమ్మ మాట్లాడడానికి నిలబడి ఉన్నారు. మైక్ ఇవ్వలేదు)

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా ఇది హోమ్ మినిస్టర్కి సంబంధించింది....

డా. జి. కుతూహలమ్మ (వెపంజరి) ః అధ్యక్షా, ధన్యవాదాలు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌అని 10 సంవత్సరాల నుండి చెబుతూనే ఉన్నారు. సభలో ఈ విషయాన్ని మీరు గుర్తించారు. 33 శాతం రిజర్వేషన్‌ని పురస్కరించుకొని నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నా నియోజకవర్గం వెపంజరిలో ఉన్న ప్రజల కోర్కెలను, ఇక్కడ సమస్యలుగా తీసుకువచ్చి పరిష్కారం చెప్పించదలచుకున్నాను. ఆ ఉద్దేశ్యంతోనే మాట్లాడుతూ ఉంటాము. ఆర్‌టిసి డిపార్ట్‌మెంట్‌లో ఒక స్లోగన్ ఉంది. ' చెయ్యి ఎత్తితే బస్సు నిలపాలని ' ఉంది. ఆ విధంగా భవిష్యత్తులో కనీసం 33 శాతం రిజర్వేషన్ రేపటి నుండి మొదలు పెట్టాలని చెబుతున్నాను. మహిళలను సెపరేట్ విభాగంగా పరిగణించి మేము చెయ్యి ఎత్తితే మాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రథమంగా మిమ్ములను కోరుతున్నాను.

ఇక నేను నా సమస్యకు వస్తాను. ఇప్పటివరకూ నీటి గురించి, చక్కెర గురించి మాట్లాడారు. నేను పాల గురించి మాట్లాడుతున్నాను. ఆనిమల్ హజ్బెండ్రీ శాఖామాత్యులకు సంబంధించింది. అయినా కూడా మా జిల్లా వార్తలు రాష్ట్రముఖ్యమంత్రికి తెలియనిది ఏమీ లేదు. చిత్తూరు జిల్లా డైరీ మన రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంటుంది. చిత్తూరు జిల్లాలో ప్రారంభించి 30 సంవత్సరాలు అయ్యింది. అప్పుడు 12,000 లీటర్లతో మొదలుపెట్టి 2,70,000 లీటర్లతో అతి వైభవంగా ఉంది. గత రెండు మూడు సంవత్సరాలబట్టి చూసినట్లయితే, 20 నుండి 50 లీటర్ల వరకే వచ్చింది. ప్రైవేట్ డైరీలు వచ్చిన తరువాత ఇది పడిపోయింది. మా చిత్తూరు జిల్లాలో రెండు ఉన్నాయి. చిత్తూరు డైరీ , షుగర్ ఫ్యాక్టరీ . అక్కడికి జీవనాధారం ఏమీ లేదు. మాకు ఏ ప్రాజెక్ట్‌లు లేవు. అందువల్ల దీనియొక్క పరిమితిని గుర్తించి ఈ చిత్తూరు డైరీలో ఉండే షుమారు లక్ష కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాను.

ఈ లక్ష కుటుంబాలు దీని మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారు. అంతా కూడా సన్నకారు, మధ్యతరగతి రైతులు. ఇందులో 50 శాతం అంటే 50,000 మంది స్త్రీలు ఉన్నారు. చిత్తూరు జిల్లాలో రెండు వేల మహిళా సంఘాలు ఉన్నాయి. నా నియోజక వర్గంలో 700 మహిళా సంఘాలు ఉన్నాయి. ఈకుటుంబాలన్నింటిని స్త్రీలు పోషిస్తున్నారు. డ్వాక్రా, డిఆర్‌డిఏ లోన్స్ తీసుకొని చేస్తున్నారు.

మ. 1.10

సుమారు ఆరు నెలల నుండి రెండు కోట్ల రూపాయల పాల బిల్స్ పెండింగ్ ఉన్నాయి. అక్కడ 650 మంది సిబ్బంది వివిధ క్యాడర్స్‌లో పనిచేస్తున్నారు. వారికి 5 నెలల నుండి జీతాలు లేవు. నేను డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో రైతుల తరఫున చెప్పడం జరిగింది. రూ. 12 కోట్లను ప్రభుత్వం వెంటనే ఇస్తేనే ఆ డెయిరీని రక్షించగల్గుతాము. లేకపోతే ఆ డెయిరీ మూతపడే పరిస్థితి ఉంటుందని తెలియజేస్తున్నాను. అందులో ఎక్సెస్ సిబ్బంది పనిచేస్తున్నారని అంటున్నారు. వారిని ఆనిమల్ హజ్బెండరీ కో, ట్రాన్స్‌కోకో వారి వారి అర్హతలను బట్టి వివిధ శాఖలకు పంపించాలని కోరుతున్నాను. వారిని పర్మనెంట్ ఉద్యోగులుగా పరిగణించడం లేదు. ఫెడరేషన్‌కి సంబంధించిందని వారిని ఇరకాటంలో పెడుతున్నారు. ఉద్యోగస్థులు నలిగిపోతున్నారు.

ఛైర్మన్ :- కూర్చోండి. మీరేదో ఆసుపత్రికి వెళతామని అన్నారు. వెళ్లండి. మీరే ఇంతిత సేపు మాట్లాడి ఇతరుల ఛాన్స్‌ని ఎగ్జాస్ట్ చేయకండి.

డా.జి. కుతూహలమ్మ :- అధ్యక్షా, ఇది ముఖ్యమైన సమస్య. మా నియోజకవర్గంలో రూ. 9 లక్షల పాల బకాయిలు ఉన్నాయి. ఒక్కో పంచాయితీలో రూ.20 వేల నుంచి 30 వేల బకాయిలు ఉన్నాయి. రూ. 12 కోట్లను ప్రభుత్వం ఇస్తేనే ఈ డెయిరీ నిలుస్తుంది. ఉద్యోగుల్లో భయాందోళనలు నెలకొని ఉన్నాయి. వెంటనే రూ. 12 కోట్లను ప్రభుత్వం ఇవ్వాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) :- అధ్యక్షా, నేను నా నియోజకవర్గానికే పరిమితం కాక రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. అధ్యక్షా, ప్రభుత్వ ఉద్యోగులను పునర్వ్యవస్థీకరించడానికి కార్పోరేషన్‌లను మూసేస్తారని సమారు ఒకటిన్నర లక్షల మంది ఉద్యోగులు సర్‌ప్లస్‌గా ప్రకటిస్తారని వార్తలు వస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ శాఖల పునర్వ్యవస్థీకరణ తప్పదని ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఇందుకనుగుణంగా విజన్-2020 ఇండికేటర్స్ పేరుతో ప్రభుత్వ శాఖల పనితీరు సిబ్బంది అవసరాల గురించి ముఖ్యమంత్రి గారు సమీక్షలలో చెప్పిన విషయాలు తెలిసినవే. ఈ విషయంలో ప్రభుత్వ ఉద్యోగుల్లో భయాందోళనలు నెలకొని ఉన్నాయి. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నేడు అభద్రతా భావానికి లోనౌతున్నారు. మా శాఖ ఉంటుందా ? ఉండదా ? మా కార్పోరేషన్ ఉంటుందా ? ఉండదా? అన్న ఆలోచనతో ఉద్యోగులు విధులను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారు. ప్రభుత్వం వివరాలు సేకరించడంతో ఉద్యోగుల్లో ఆందోళన ఎక్కువయ్యింది. ఉద్యోగులను సర్‌ప్లస్ గా ప్రకటిస్తే వారి భవిష్యత్తు ఏమిటి ? కేంద్రంలో చేసిన మాదిరిగా రాష్ట్రములో కూడా స్వచ్ఛంద పదవీ విరమణ ప్రకటిస్తారా? శాఖ పునర్వ్యవస్థీకరణ, కార్పోరేషన్‌ల రద్దు వలన ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతినకుండా చూస్తారా ? ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో ప్రకటన చేయాలని కోరుతున్నాను. ఉద్యోగుల్లో అభద్రతా భావము లేకుండా ముఖ్యమంత్రి గారు స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను. పునర్వ్యవస్థీకరణ జరిపే ముందు ఆయా ఉద్యోగ సంఘాలతో విధిగా చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- గౌరవ సభ్యరాలు చెప్పింది నోట్ చేసుకొన్నాను. We are trying to convert redundancy into productivity. No body is going to be displaced or removed from employment. We are trying to develop a competitive evaluation of work. అంతకుమించేమి లేదు. వారితో చర్చిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట) :- అధ్యక్షా, ఇది హోమ్ శాఖ మంత్రి గారికి సంబంధించింది. గత సమావేశాల్లో ఇదే అంశమై నేను ఒక పిటీషన్‌ని హోం శాఖ మంత్రి గార్కి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ నిధులు, అధికార దుర్వినియోగం ఏ విధంగా జరుగుతోందనేది చెప్పడానికి ఇది ఒక మచ్చు తునక అని తెలియజేస్తున్నాను. మా జిల్లాలో 62 మందికి పోలీసు శాఖ వారు సెక్యూరిటీని కల్పించారు. నెలకు ఒక గన్‌మెన్ నిమిత్తం ఒక లక్షా 15 వేల రూపాయలు ప్రభుత్వం జీత భత్యాల క్రింద చెల్లిస్తున్నారు. ఆ విధంగా మా జిల్లాలో 62 మందికి గన్‌మెన్‌లను ఇవ్వడం జరుగుతోంది. మా జిల్లాలో అవసరమున్న వ్యక్తుల కంటే అవసరం లేని వ్యక్తులకు గన్‌మెన్‌లను ప్రొవైడ్ చేయడం జరిగింది. మీరు ఆ లిస్ట్‌ని ఒకసారి పరిశీలిస్తే, గన్‌మెన్‌లు ఉన్నవారు వార్డు మెంబర్లుకారు, సర్పంచులు కారు, జడ్‌పిటిసి మెంబర్స్ కారు, ఎమ్.పి.టి.సి మెంబర్స్ కారు. ఏ పదవి లేకుండా ఉట్టిగా ఉన్న వారికి ఇస్తున్నారు. వాస్తవంగా టార్గెట్‌గా ఉన్న కాంగ్రేస్ పార్టీ వారికి గన్‌మెన్‌లను ప్రొవైడ్ చేయకుండా అధికార పార్టీకి చెందిన ఏ పదవి లేని వారికి గన్‌మెన్‌లను ప్రొవైడ్ చేయడం జరిగింది. నేను ఎవరిపైనో అలిగేషన్ చేస్తున్నానని కాదు. ఈ విధంగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగ మౌతుంటే నేను గత శాసనసభ సమావేశాల్లో హో మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చినా ఇంత వరకు చర్య తీసుకోలేదు.

ఛైర్మన్ :- దయచేసి కూర్చోండి. సమయం లేదు.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. వారి నియోజకవర్గంలో 62 మందికి గన్‌మెన్‌లను ప్రొవైడ్ చేయడం జరిగిందని చెప్పారు. ఆ విషయాన్ని హోం మంత్రి గారి దృష్టికి తీసుకు వెళుతాను.

( అంతరాయం )

శ్రీమతి కొండా సురేఖ :- అధ్యక్షా, నన్ను చెప్పనీయండి. నాకు మైక్ ఇవ్వకపోతే నేను ఇలానే నిలబడతాను.

ఛైర్మన్ :- మైక్ ఇస్తే దానికే కరుచుకుపోతే ఎట్లా ? కూర్చోండి.

( అంతరాయం )

మ.1.20

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్) ః-అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాను ముఖ్యమంత్రి గారు ఆదర్శ జిల్లాగా ప్రకటించారు. అయితే జిల్లా పూర్తిగా ఇపుడు అంధకారంలో ఉండిపోయింది. జిల్లాలో డ్రాట్ తీవ్రంగా ఉంది.

శ్రీమతి కొండా సురేఖ ః- అధ్యక్షా, నేనింకా పూర్తి చేయనేలేదు.

CHAIRMAN: You are not able to adjust yourself. I will not give you opportunity.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి ః- అధ్యక్షా, ...

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ) ః- అధ్యక్షా, ఈరోజు మన భారత దేశంలో హిందూసాంప్రదాయం ప్రకారం ఉన్న దేవాలయాలలో...

శ్రీ ఎన్. దివాకరరావు ః- ఆమె కివ్వండి అధ్యక్షా.

CHAIRMAN: No, I will not give her mike. She has already taken ten minutes. Please resume your seats.

శ్రీ డి. నాగేందర్ ః- అధ్యక్షా. ప్రొటెస్టు తెలియజేస్తాం అధ్యక్షా.

ఛైర్మన్ ః- ఆమె మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోతే మీరు ప్రొటెస్టు చేయడం ఏమిటి?

శ్రీమతి బి. శోభానాగిరెడ్డిః- ఆ దేవాలయాలను కట్టిస్తున్న శిల్ప కళాకారులను చాలా నిర్లక్ష్యం చేస్తున్నాం మనం. ముఖ్యంగా ఈ కళాకారుల విషయంలో ..

ఛైర్మన్ ః- (శ్రీమతి కొండా సురేఖను ఉద్దేశించి) మీరు కూర్చోండి. You have wasted lot of time.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డిః- ఈ కళాకారుల విషయంలో మన రాష్ట్రానికి చాలా ప్రత్యేకత ఉంది.

CHAIRMAN: I am going to adjourn the House at 1.30 p.m. Please resume your seat, I have given you ample time.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి:– గతంలో మా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని కళాకారులు విదేశాలకు వెళ్లి దేవాలయాలు నిర్మించిన ఘనత కూడా ఈ నియోజకవర్గానికి ఉంది. అటువంటి శిల్పులు ఈనాడు చాలా దయనీయ స్థితిలో ఉన్నారు. గతంలో కూడా రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు, వారు ఆళ్లగడ్డ నియోజకవర్గానికి వచ్చినపుడు అక్కడ ఉన్న శిల్పకళాకారులను సందర్శించి, వారు తయారుచేసిన శిల్పాలను చూసి, మెచ్చుకోవడమే కాక అక్కడ పనిచేస్తున్న ఆచార్యులను తెలుగు విశ్వవిద్యాలయంలో స్థపతులుగా నియమించడం కూడా జరిగింది. అంతేకాకుండా అక్కడ చేసిన విగ్రహాలను రామారావు గారు ఇక్కడకు తీసుకురావడం జరిగింది. అంతే కాకుండా మన ముఖ్యమంత్రి గారు కూడా పోయిన సంవత్సరం ఆళ్లగడ్డకు వచ్చినపుడు ఈ శిల్పకళాకారులను కలిసి, వారికి ఒక ట్రైనింగ్ స్కూలును ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వడం జరిగింది. దానిని కూడా ఇప్పటి వరకూ ఏర్పాటు చేయడం జరగలేదు. అదేకాకుండా ఈ రోజు వారు చాలా దయనీయ స్థితిలో ఉన్నారు. వారు ముద్దనూరు, మల్లివేముల మొదలగు ప్రాంతాల నుంచి రాయిని తెచ్చుకోవాలి. దానికి రాయల్టీ కూడా చాలా ఎక్కువ పడుతోంది. ఆ రాయల్టీని మినహాయిస్తే వారికి చాలా సహాయం చేసినవారమవుతాము.

అంతే కాకుండా వారు తయారు చేసిన శిల్పాలను ప్రభుత్వం తరపున లేపాక్షి ఎంపోరియాలో అమ్మే ఏర్పాటు, అవకాశం కల్పించాలని కోరుతున్నాను. దానితో బాటు రాష్ట్రప్రభుత్వం సిజిఎఫ్ ద్వారా కోట్ల రూపాయలు దేవాలయాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నది. వాటి పునర్నిర్మాణానికి ఈ రాష్ట్రంలో ఉన్న శిల్పులకే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి కూడా ఇస్తున్నారు. ఆ విధంగా కాకుండా ఈ రాష్ట్రంలోని వారికే ఆ అవకాశాన్నిచ్చే విధంగా ఒక ఆర్డరు పాస్ చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి :– అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఇప్పుడు ఆ ఆదర్శ జిల్లా అంధకారంలో ఉంది. అక్కడ దాదాపు 8 మాసాల నుంచి వర్షాలు లేక జిల్లా పూర్తిగా డ్రాట్‌గా తయారైతే, కేవలం 29 మండలాలనే డ్రాట్ ఎఫెక్టెడ్‌గా డిక్లేర్ చేశారు. ఇంకా చాలా మండలలాల్లో పంటలు పండక, వర్షాలు లేక ఎండిపోయి, దీన స్థితిలో రైతు కుటుంబాలున్నాయి. వాటిని రీసర్వే చేయించి, ప్రభుత్వం కరువు మండలాలుగా డిక్లేర్ చేయాలని మీ ద్వారా రెవెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా కాటన్ క్రాప్ పూర్తిగా దెబ్బ తిని ముధోల్, ఆదిలాబాద్, ఖానాపూర్ ప్రాంతాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులకు నష్టపరిహారంగా ఎకరానికి ఒక వెయ్యి రూపాయలు ఇచ్చేలా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అలాగే వాటర్ లెవెల్ పూర్తిగా పడిపోయింది. వర్షాలు లేవు. నీళ్ల బోర్లు ఎండిపోయాయి, బావులలో నీరు లేదు. పశువులకు కూడా నీరివ్వలేని దుస్థితి నెలకొంది. చెరువులు ఎండిపోయాయి. కాబట్టి ఆదిలాబాదు జిల్లాకు రూ.5 కోట్లు మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి :– అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఇప్పుడు ఆ ఆదర్శ జిల్లా అంధకారంలో ఉంది. అక్కడ దాదాపు 8 మాసాల నుంచి వర్షాలు లేక జిల్లా పూర్తిగా డ్రాట్‌గా తయారైతే, కేవలం 29 మండలాలనే డ్రాట్ ఎఫెక్టెడ్‌గా డిక్లేర్ చేశారు. ఇంకా చాలా మండలలాల్లో పంటలు పండక, వర్షాలు లేక ఎండిపోయి, దీన స్థితిలో రైతు కుటుంబాలున్నాయి. వాటిని రీసర్వే చేయించి, ప్రభుత్వం కరువు మండలాలుగా డిక్లేర్ చేయాలని మీ ద్వారా రెవెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా కాటన్ క్రాప్ పూర్తిగా దెబ్బ తిని ముధోల్, ఆదిలాబాద్,

ఖానాపూర్ ప్రాంతాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులకు నష్టపరిహారంగా ఎకరానికి ఒక వెయ్యి రూపాయలు ఇచ్చేలా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అలాగే వాటర్ లెవెల్ పూర్తిగా పడిపోయింది. వర్షాలు లేవు. నీళ్ల బోర్లు ఎండిపోయాయి, బావులలో నీరు లేదు. పశువులకు కూడా నీరివ్వలేని దుస్థితి నెలకొంది. చెరువులు ఎండిపోయాయి. కాబట్టి ఆదిలాబాదు జిల్లాకు రూ.5 కోట్లు మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి :- అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఇప్పుడు ఆ ఆదర్శ జిల్లా అంధకారంలో ఉంది. అక్కడ దాదాపు 8 మాసాల నుంచి వర్షాలు లేక జిల్లా పూర్తిగా డ్రాట్‌గా తయారైతే, కేవలం 29 మండలాలనే డ్రాట్ ఎఫెక్టెడ్‌గా డిక్లేర్ చేశారు. ఇంకా చాలా మండలలాల్లో పంటలు పండక, వర్షాలు లేక ఎండిపోయి, దీన స్థితిలో రైతు కుటుంబాలున్నాయి. వాటిని రీసర్వే చేయించి, ప్రభుత్వం కరువు మండలాలుగా డిక్లేర్ చేయాలని మీ ద్వారా రెవెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా కాటన్ క్రాప్ పూర్తిగా దెబ్బ తిని ముధోల్, ఆదిలాబాద్, ఖానాపూర్ ప్రాంతాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులకు నష్టపరిహారంగా ఎకరానికి ఒక వెయ్యి రూపాయలు ఇచ్చేలా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అలాగే వాటర్ లెవెల్ పూర్తిగా పడిపోయింది. వర్షాలు లేవు. నీళ్ల బోర్లు ఎండిపోయాయి, బావులలో నీరు లేదు. పశువులకు కూడా నీరివ్వలేని దుస్థితి నెలకొంది. చెరువులు ఎండిపోయాయి. కాబట్టి ఆదిలాబాదు జిల్లాకు రూ.5 కోట్లు మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

మునిసిపాలిటీలలో కూడా నీరు లేని పరిస్థితి ఉంది. నిర్మల్ మునిసిపాలిటీలో నీళ్లు లేవు. ఎండలు విపరీతంగా ఉండటం వల్ల నీటి కొరత తీవ్రంగా ఉంది. కాబట్టి ఈ నీటి కొరతను తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతున్నాను.

అలాగే క్రాప్ ఇన్సూరెన్సు గతంలో కట్టిన వారికి కూడా సరిగ్గా రావడం లేదు. క్రాప్ ఇన్సూరెన్సు చేసిన వారికి డబ్బు వచ్చేలా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తర్వాత, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సుకు చెక్ పవర్ కట్ చేశారు. పే అండ్ ఎకౌంట్సు వారు ఇవ్వడం లేదు. దీని వల్ల చాలా ఇబ్బందులెదురవుతున్నాయి. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని ఈ రెండు మూడు మాసాలు రిలాక్సేషను ఇవాలని కోరుతున్నాను. సి.ఇ. రూ.14 కోట్ల విషయంలో ఎన్‌ఓసి ఇచ్చినప్పటికీ ప్రాజెక్టు ఆఫీసరు క్లియర్ చేయడం లేదు.

ము.1-30

డబ్బులు పేమెంటు ఆపడం జరిగింది , అన్యాయం జరిగింది. అదిలాబాద్ జిల్లాలో చాలా మటుకు చెరువులు పూర్తి అయినా డబ్బులు పేమెంటు చేయడం లేదు. అదిలాబాదు జిల్లా చాలా వెనుకబడిన జిల్లా కాబట్టి ఇవి తప్పకుండా ప్రకటించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు రెండు విషయాలు చెప్పారు. ఒకటి అగ్రికల్చర్ మంత్రిగారికి సంబంధించినది. ఆ మంత్రిగారు కూడా ఉన్నారు. నేను నోట్ చేసుకొని వారికి పంపడం జరుగుతుంది. రెండవది చెరువు ల పేమెంటు విషయం చెప్పారు. దానిని నోట్ చేసుకున్నాను. త్వరగా చేయించడానికి మేము చర్యలు తీసుకొంటాము.

శ్రీ బి.సారయ్య:అధ్యక్షా, ఉత్తర తెలంగాణా జిల్లాలకు సంబందించినది ఒకే ఒక పరిశ్రమ అజంజాహిమిల్లు సమస్య ఇది పరిశ్రమల మంత్రిగారికి , ముఖ్యమంత్రిగారికి సంబంధించినది. కేంద్ర ప్రభుత్వం సరైన విధంగా స్పందించకుండా కేసు వాయిదా పెట్టడం జరిగింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సరైన రీతిలో ప్రతిపాదనలు పంపకపోవడం మూలనా 6 మాసాలైన పెండింగ్ ఉన్న విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ కేసు పెండింగ్ ఉన్న విషయం ఏమైన అబ్జక్షన్సు ఉంటే 28 వ

తారీఖుకు పంపమని కోరడం జరిగింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారికి తెలంగాణా లెజిస్లేచర్ ఫోరంమ్ పక్షాన విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది. ఈ సమస్య అట్లానే మిగిలి పోయింది. ఈ స్కీమ్ ప్రకారం టెక్స్టైల్ కార్పొరేషన్ ఎపికెకెఎంఎస్‌లో ఉన్న 16 మిల్లు , 12 మిల్లు కావాలనే ఆలోచన ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అజంజాహి మిల్లు వరంగల్ , నిర్మల్‌లో ఉన్న మరొక మిల్లు మూసి వేయాలని కేంద్ర ప్రభుత్వం ఫైలు పంపించింది. ముఖ్యమంత్రిగారు వరంగల్ వచ్చినప్పుడు వరంగల్ నుంచి హైద్రాబాదు వరకు ఇండస్ట్రీస్ కారిడార్‌గా మారుస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ సభ్యులు సారయ్యగారు వరంగల్ జిల్లా అజంజాహి మిల్లు గురించి లేవనెత్తారు. ఎన్‌టిసి వారు నిర్ణయం చేయలేదు. నిర్ణయం తీసుకొన్నారని చెప్పారు. దాని పైన వారి విజ్ఞప్తి మేరకు మా అందరి వి జ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రిగారు స్వయంగా కేంద్ర టెక్స్టైల్ మంత్రిగారికి, ఫైనాన్సు మంత్రిగారికి లేఖ వ్రాశారు. 28వ తేదీన జరిగే సమావేశానికి వరంగల్, హనుమకొండకు సంబందించిన లోకసభ సభ్యులు హాజరుఅయి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయడానికి వెళ్లడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పరంగా కేంద్ర ప్రభుత్వానికి ఎన్‌టిసి వాళ్ల నిర్ణయాన్ని అజంజాహి ఆస్తులను అమ్మివేయాలనే నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ లేఖ వ్రాశారు. ఆ యొక్క ఆస్థులను అమ్మివేయకుండా తీసుకోవ లసిన అన్ని చర్యలు తీసుకొంటామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.మోహన్‌రావు (పాతపట్నం) : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం నియోజకవర్గంలో మిళయాపుట్ట మండలంలో పెదపద్మాపురం గ్రామంలో 1991లో ఎత్తిపోతల పథకం ప్రారంభమైనది. 1994లో ఆ పథకం ప్రారంభించడం జరిగింది. ఈ రోజు వరకు ఒక్క చుక్క నీరు కూడ రాలేదు. అదే విధంగా హీరమండలంలో రుగడలో ఇంకో ఎత్తిపోతల పథకం ప్రారంభమైనది. ఈ రెండు పథకాలు కూడా ప్రారంభమైన అప్పటి నుంచి ఈ రోజు వరకు ఒక్క చుక్క నీటి బొట్టు కూడ రావడం లేదు. అధికారుల దృష్టికి ప్రభుత్వ దృష్టికి చాలా సార్లు తీసుకురావడం జరిగింది. రైతుల ఇచ్చిన కంట్రిబ్యూషన్ గురించి కోర్టుకు వెళితే కోర్టు కూడా డిక్రి ఇచ్చారు. రైతులు ఒక్క పైసా కట్టే పరిస్థితి లేదు. రైతులకు నీరు ఇచ్చే ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు: అధ్యక్షా, లిఫ్టు స్కీమ్ విషయంలో నోటు చేసుకోవడం జరిగింది. సంబందించిన లిఫ్టింగ్ లో ఉన్నటువంటి పనులు చేయడానికి అలాగే గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కారం చేయడానికి అన్నీ చర్యలు తీసుకొంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ: అధ్యక్షా, మా కుటుంబానికి సంబంధించిన విషయం . మాభర్తగారి మీద 1990లో దాడి జరిగింది. ఇప్పటికి ఆయన శరీరంలో బులెట్సు ఉన్నాయి. ఆ రోజు నుంచి కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు సెక్యూరిటీ కల్పించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సెక్యూరిటీ కాన్సిల్ చేస్తే కోర్టు ద్వారా ఆన్ పేమెంటు కన్‌వెన్షన్ తీసుకున్నాము. ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించడమే కాకుండా వారి కుటుంబాలకు కూడా రక్షణ కల్పించేబాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందా? లేదా? అవసరం లేని వాళ్లకి రక్షణ కల్పిస్తూ అవసరం ఉన్న కాంగ్రేస్ ప్రతినిధులకు రక్షణ కల్పించలేకపోవడం చాలా బాధాకరం . ఈ విషయంలో హోం మంత్రిగారు వెంటనె స్పందించి తగు చర్యలు తీసుకొని అనవసరమైన వారికి గన్‌మెన్‌లు క్యాన్సిల్ చేసి టార్గెట్ అయిన వారు ఏ పార్టీకి సంబందించిన వారైనా సరే, అదే విధంగా ప్రజాప్రతినిధుల కుటుంబాలలో ఎవరికైనా ప్రాణభయం ఉన్న వారందరికి తప్పకుండా రక్షణ కల్పించాలని మీ ద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకొన్నాను. ఎవరికి అనవసరంగా గన్‌మెన్‌లు ప్రొవైడ్ చేయడం లేదు. Whatever information she has got, she may send to me. దానికి కమిటీ ఉంటుంది . ఆ కమిటీ చూసిన తరువాతనే చేస్తావుంటారు.

మ.1.40

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (పెందుర్తి) : అధ్యక్షా, జంటనగరాల్లో మంచినీటి సమస్యగురించి సభ్యులు ప్రస్తావించారు. జంటనగరాల తరువాత అధిక ప్రాముఖ్యత కలిగిన నగరం విశాఖ నగరం. ఈ నగరానికి సంబంధించిన మంచినీటి సమస్యను గురించి సభదృష్టికి , ఇరిగేషన్ మినిష్టర్ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏలేరు కెనాల్‌నుండి విశాఖ నగరపాలక సంస్థకు 16 ఎమ్.జి.డి.ల మంచినీరు పంపిణీచేయటం జరుగుతోంది. అక్కడి ఆయకట్టు క్రింద ఉన్న రైతాంగం ఈనీటిని సరఫరా చేసిన విషయంలో అడ్డుపడిన విషయం తెలిసిందే. గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమంటే రిజర్వాయర్‌లో నీటిమట్టం తగ్గటంవలన విశాఖ నగర ప్రజలకు రాబోయే సమ్మర్‌లో నీటి ఎద్దడి విపరీతంగా ఉంటుంది. కనుక దయచేసి 16 ఎమ్.జి.డి.ల వాటర్‌ను ఏలేరు కెనాల్‌నుండి కంటిన్యూ చేసేట్లు చూడమని గౌరవమంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎస్. పాలకొండరాయుడు (రాయచోటి) : అధ్యక్షా, నేను చెప్పబోయే విషయం పంచాయితీరాజ్ మినిష్టర్‌గారికి సంబంధించినది. కడప జిల్లాలోని రాయచోటి కాన్‌స్టిట్యుయెన్సీలో గత 5, 6 సంవత్సరాలనుండి వర్షాభావంవల్ల భూగర్భ జలాలు ఇంకిపోయి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. ఇంటీరియర్ విలేజస్‌లో మహిళలు 5, 6 కిలోమీటర్లు వెళ్లి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉన్నది. ఇప్పటివరకు అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఇంతకుమునుపు వేసిన బోర్లు ఎండిపోయాయి. క్రొత్తగా బోర్లు వేయాలంటే 500, 600 అడుగులు లోతు త్రవ్వవలసిన పరిస్థితి ఉన్నది. ఇప్పటివరకు ఏ చర్యా తీసుకోలేదు. రాయచోటి పట్టణంలోఒక బిందె నీరు రూ.2 పెట్టి కొనేటువంటి పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితి నవరించాలంటే అక్కడ క్రొత్తగా చెక్‌డ్యాంలు, పెర్‌క్యులేషన్ ట్యాంకులు కట్టాలి. రాయచోటి – రాయవరం వాటర్ స్కీమ్ ఒక సంవత్సర కాలం ముందే పూర్తయినప్పటికీ వర్క్సు సరిగా చేయనందువల్ల పైప్స్ పగిలిపోవటంవల్ల అది పూర్తిగా ఉపయోగపడటంలేదు. క్రొత్తగా చెక్‌డ్యాంలు, పెర్‌క్యులేషన్ ట్యాంకులు కట్టి రాయచోటి ప్రజల నీటి ఇబ్బందులు తొలగించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇంతకుమునుపు జిల్లా ఇన్‌ఛార్జ్ మినిష్టర్‌గారు దీనిని పరిశీలించటం జరిగింది. వారి ఆదేశాల మేరకు అప్పటికప్పుడు టెంపరరీగా ప్రాబ్లం సాల్వ్ చేశారు. ఏదైనా శాశ్వత పరిష్కారం చేయాలని మీద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన అన్ని విషయాలు నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా పరిశీలించి చర్యలు తీసుకుంటాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, నేను మాట్లాడే విషయం విద్యుత్ మంత్రిగారికి సంబంధించినది. ప్రభుత్వం 9 గంటలపాటు కరెంట్ ఇస్తామని చెప్పినప్పటికీ గ్రామాల్లో అది అమలుకావటంలేదు. నర్సాపూర్ కాన్‌స్టిట్యుయెన్సీలో ఇది అసలు అమలుకావటంలేదు. ఒకొక్కరోజు 4, 5 గంటలు మాత్రమే కరెంట్ సప్లై చేస్తున్నారు. ఇదేమిటని రైతులు వెళ్లి అడిగితే ఇన్‌కమింగ్ లేదని, బ్రేక్‌డౌన్ అయినదని అధికారులు నిర్లక్ష్యమైన సమాధానాలు చెబుతున్నారు. మాది భూగర్భ జలాల మీద ఆధారపడిన వ్యవసాయం. కరెంట్ ఉంటేనేగాని పంటలు పండవు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేసుకుంటున్నప్పటికీ రైతులకు పంటలు పండక, లాభం లేకుండా ఉన్నది. విద్యుత్ సరఫరా సక్రమంగా లేనందువల్ల త్రాగునీటికి కూడా ఇబ్బంది ఏర్పడుతోంది. కనుక కరెంట్ సక్రమంగా 9 గంటలపాటు రైతులకు, గ్రామస్తులకు ఉపయోగకరంగా ఉంటుంది. త్రాగునీటి సమస్య కూడా

పోతుంది. ప్రస్తుతం ఎగ్జామ్స్ టైమ్. విద్యుత్ సరఫరా సక్రమంగా లేనందువల్ల విద్యార్థులు ఎగ్జామ్స్‌కు సరిగా ప్రిపేర్‌కాలేకపోతున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) : అధ్యక్షా, నేను చెప్పబోయేది కూడా ఎనర్జీ మినిష్టర్‌గారికి సంబంధించినదే. సింగరేణి కాలరీస్‌లో రూ.3 కోట్లు విలువైన సర్ఫేస్ ల్యాండ్ మైనింగ్ వర్క్‌కు ఈమధ్య కాలంలో టెండర్స్ పిలవకుండా నామినేషన్ బేసిస్ మీద ఇచ్చారు. ఈ విషయంలో ఇంతకుముందు సి.ఎల్.పి. లీడర్‌గారు ముఖ్యమంత్రిగారికి ఒక లెటర్ వ్రాశారు. పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీలో ఈ ఇస్యూ ప్రస్తావనకు వచ్చినప్పుడు ఎమ్.డి.గారు పరిశీలించి టెండర్స్ త్వరలో పిలుస్తామని చెప్పటం జరిగింది. ఇది ఇంపార్టెంట్ వర్క్. రూ.3 కోట్లకు సంబంధించిన వర్క్‌క టెండర్స్ పిలవకుండా నామినేషన్ బేసిస్ మీద ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా ఇచ్చిన అధికారులపైన యాక్షన్ తీసుకుంటారా? ఈ రాష్ట్రంలో దగ్గరదగ్గర 40 లక్షలమంది నిరుద్యోగులు ఉన్నారు. వివిధ ప్రభుత్వశాఖల్లో దాదాపు మూడున్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలు కాంట్రాక్ట్ సిస్టమ్ మీద ఇస్తామని ఈ మధ్యకాలంలో ప్రభుత్వంచెప్పి ఒక్కొక్కటి ఎబాలిష్ చేస్తున్నారు. కాలేజ్ సర్వీస్ కమిషన్‌ను ఎబాలిష్ చేశారు. ముందు ముందు ఏది ఎబాలిష్ చేస్తారో తెలియదు. కాంట్రాక్ట్ సిస్టమ్ మీద లెక్చరర్స్‌ను తీసుకుంటున్నారు. దీనివల్ల ఎంత ప్రమాదకరమైన పరిస్థితి వస్తుందంటే కాంట్రాక్ట్ సిస్టమ్‌పై వచ్చిన లెక్చరర్ తనకు ఏదైనా బెటర్ పోస్ట్ వస్తే విద్యార్థులను మధ్యలో వదిలిపెట్టి వెళ్లిపోతే వారి భవిష్యత్ ఏమిట నేది ఆలోచించాలి. డాక్టర్స్‌ను కూడా కాంట్రాక్ట్ సిస్టమ్ మీద తీసుకుంటున్నారు. పర్మనెంట్‌గా ఉన్న డాక్టర్లే ఫారిన్ కంట్రీస్‌కు అవకాశం వస్తే వెళుతున్నారు. ఈవిధంగా కాంట్రాక్ట్ సిస్టమ్ మీద తీసుకున్న డాక్టర్లు పేషంట్‌ను ట్రీట్‌మెంట్ మధ్యలో ఆపేసి మంచి అవకాశం ఏదైనా వస్తే వెళ్లిపోవటానికి వీలుంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒక మాట చెబుతున్నారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ తప్ప జనరల్ ఎడ్యుకేషన్ అయిన బి.ఎ., బి.కామ్., మొదలగు డిగ్రీలు చదివే విద్యార్థులకు భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉన్నది. ఈవిధంగా జనరల్ ఎడ్యుకేషన్ పూర్తిచేసి టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు పోలేని వారి భవిష్యత్తుగురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది? వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న మూడున్నర లక్షల ఖాళీలను ఎప్పటిలోగా భర్తీచేస్తారు? జనరల్ ఎడ్యుకేషన్ భవిష్యత్తును ఏమి చేయబోతున్నారో చెప్పాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, సునీతా లక్ష్మారెడ్డిగారు మాట్లాడుతూ 9 గంటల పవర్ సప్లైగురించి అడిగారు. అంతేకాకుండా నైట్ టైమ్ పవర్ కట్ లేకుండా కూడా చేయాలని కోరారు. పవర్ మన రాష్ట్రంలో అందుబాటులో లేకపోయినప్పటికీ చత్తీస్‌గఢ్, ఈస్టర్న్ గ్రిడ్, ఒరిస్సా వంటి ఇతర ప్రాంతాలనుండి పవర్ కొనుగోలుచేసి ఆంధ్రరాష్ట్రంలో రైతులకు ఉచితంగా 9 గంటలు పవర్ సప్లై చేసేందుకు ప్రయత్నంచేస్తున్నాము. ఎఫెక్టివ్‌గా పవర్ సప్లైచేస్తున్నాము. జనరేషన్ స్టేషన్లు బ్రేక్ డౌన్ అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా ఒకటో అర రోజులు ప్రాబ్లమ్ ఉంటుంది తప్ప ఎట్టి పరిస్థితుల్లో మిగిలిన రోజుల్లో 9 గంటలు పవర్ స్టేబుల్‌గా సప్లైచేస్తున్నాము. ఎక్కడైనా ప్రత్యేకించి ప్రాబ్లమ్ ఉన్నదని చెబితే వెరిఫై చేస్తాము.

మ.1-50

అదేవిధంగా గౌ.సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి గారు రాత్రి పూట విద్యార్థులకు చదువుకునేందుకు ఇబ్బంది లేకుండా చూడమని కోరారు. రాత్రి సమయంలో విద్యార్థులకు చదువుకునేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంట్ సప్లై చేస్తామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌ.సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారు సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన విషయం అడిగారు. దానిపై తప్పనిసరిగా ఎంక్వైరీ చేయించి వారికి ఆ విషయాన్ని తెలియజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి కె.విజయమ్మ (బద్వేలు) : అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రివర్యులకు సంబంధించింది. స్వర్గీయ ఎన్టీ రామారావు గారు కడప జిల్లా బ్రహ్మంగారి మఠం ప్రాంతానికి తెలుగుగంగ ప్రాజెక్ట్ ద్వారా త్రాగునీరు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల పరిధిలోని బ్రహ్మంసాగర్ కాలువ ఎడమ కాలువ క్రింద సుమారు లక్షా 50 వేల ఎకరాల బీడు, బంజరు భూములకు సాగునీటి వసతి కల్పించడానికి ప్రతిపాదనలు ఆమోదింపచేసియున్నారు. అలాగే మా బద్వేలు నియోజకవర్గ ప్రజలు కేవలం వ్యవసాయం మీదనే ఆధారపడిన బీద రైతులు. వారు బాగా వెనుకబడిన వారు. ఇక్కడ కె.సి. కెనాల్ లాంటి కాలువలు లేవు. కేవలం చెరువులపైన, వర్షాలపైన ఆధారపడి ఉన్నారు. ఇక్కడ వర్షాలు లేక కరువుకాటకాలతో ప్రజలు విలవిల లాడుతూ ఉన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టువల్ల మా బద్వేలు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని మా ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే గత నాలుగు సంవత్సరాల నుండి బద్వేలు, పోరుమామిళ్ల బ్రహ్మంసాగర్ డివిజన్లలో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. అంతే కాక ఈ పోరుమామిళ్ల, బద్వేలు డివిజన్లను ఎత్తివేస్తున్నారని పేపర్లలో వచ్చింది. అది ఎంతవరకు వాస్తవమో నాకు తెలియదు. దయయుంచి ఈ డివిజన్లను ఎత్తివేయకుండా అలాగే ఉంచాలని మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే ఎక్కువ నిధులు కేటాయించి2003 సంవత్సరం నాటికి ఈ కుడి, ఎడమ కాలువలను పూర్తి చేయడం ద్వారా లక్షా 50 వేల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించాలని, మా బద్వేల్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని, ఆ ప్రాంత ప్రజల తరఫున మంత్రివర్యులను కోరుతున్నాను. అదేవిధంగా మా తండ్రి గారు స్వర్గీయవీరా రెడ్డి గారి చిరకాల కోరికను గుర్తించి తెలుగు గంగను మా బద్వేలు నియోజక వర్గానికి అందించి మా తండ్రి గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మీ ద్వారా మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు: అధ్యక్షా, గౌ.సభ్యురాలు చెప్పిన విషయాలను పరిశీలించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తాము. అలాగే బద్వేలుకు సంబంధించిన స్ట్రక్చర్స్ పనులన్నింటకి టెండర్స్ పిలుస్తున్నాము. ఆ పనులన్నీ ముమ్మరంగా జరుగుతున్నాయి. వారి తండ్రి గారి కోరిక తీర్చడానికి ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) :అధ్యక్షా, మన రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది లంబాడాలు నివసిస్తున్నారు. వీరంతా ఊరికి 1 నుండి 5 కిలోమీటర్ల దూరంలో వున్నటువంటి తండాలలో నివసిస్తున్నారు. మనకు స్వరాజ్యం వచ్చి 53 సంవత్సరాలు ముగిసినప్పటికీ ఇంతవరకు ఈ లంబాడి తండాలలో మంచినీటి సౌకర్యం, రోడ్లు, వీధి దీపాలు, పాఠశాలలు లాంటి కనీస సౌకర్యాలు లేవు. ప్రభుత్వం గిరిజనులకు ఎంతో సేవ చేస్తున్నామని చెప్పుకుంటున్నది తప్ప ఆచరణలో అవి కనపడడం లేదు.ప్లెయిన్ ఏరియాలలోని గిరిజనుల మీద ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిసున్నది. బడ్జెట్‌లో వీరి కోసం ఎంతో డబ్బు కేటాయించినప్పటికీ ఈ తండాలకు ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టడం లేదు. కాబట్టి తండాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కల్పించడానికి నబార్డ్‌లో కాని, హైఫాడ్‌లో కాని స్కీమ్స్ తీసుకొని అన్ని తండాలకు ఈ కనీస సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలి ఈ తండాలు మన రాష్ట్రంలో దాదాపు 5 వేల నుండి ఆరు వేల వరకున్నాయి. అలాగే 500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయతి క్రింద ఏర్పాటు చేయాలి. త్వరలో పంచాయతి ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ప్రభుత్వం ఎన్నికలకు ముందే నోటిఫికేషన్ ఇష్యూ చేసి గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలి. ఒక్కొక్క తండాలో వంద నుండిరెండు వేల వరకు జనాభా ఉంది. కాబట్టి ఇటువంటి లంబాడా తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయవలసిన అవసరముంది. గ్రామ పంచాయతీలకు వచ్చే డబ్బును ఎక్కువగా గ్రామాలలోనే ఖర్చు పెడుతున్నారు కాని తండాలలో ఖర్చు పెట్టడం లేదు. కాబట్టి తండాలలో కూడా ఆ డబ్బును ఖర్చు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

శ్రీ వై.వీరాంజనేయులు (సత్తెనపల్లి) : మేడమ్ స్పీకర్, మా సత్తెనపల్లి నియోజకవర్గంలో గోరంట్ల మేజర్ పంచాయతీకి సంబంధించి దాదాపు నాలుగు గ్రామాల్లో,ఆదేవిధంగా మా నైబరింగ్ నియోజకవర్గమైన పెదకూరపాడు నియోజకవర్గంలోని నాలుగు గ్రామాల్లో దాదాపు 4,500 ఎకరాలకు సంబంధించిన టేలెండ్ ప్రాంతాలకు నీరు రాకుండా ఇబ్బందులు పడుతూ

ఉండడంతో దానికి ఎద్దువాగు మీద చెక్ డ్యామ్ నిర్మించాలన్న ఆలోచనతో ఒక డైవర్షన్ ఛానల్ నిర్మించాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి గారికి రిక్వెస్ట్ చేస్తే ఆయన అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి అక్కడి రైతులు కూడా దాదాపు 30 లక్షల రూపాయలటన్ కాంట్రిబ్యూషన్ చేయడానికి ముందుకొచ్చారు. దానికి సంబంధించి హైడ్రాలిక్ క్లియరెన్స్ కూడా ఐపోయింది.అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కోసం ప్రభుత్వం దగ్గర ఉంది. దీనికి సంబంధించి ఇరిగేషన్ మినిస్టర్ గారు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః మేడమ్ స్పీకర్, గౌ.సభ్యులు రెడ్యానాయక్ గారు చెప్పిన విషయంపై తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావుః అధ్యక్షా, గౌ.సభ్యులు వీరాంజనేయులు గారు సత్తెనపల్లి నియోజకవర్గంలోని చెక్‌డ్యామ్ నిర్మాణం గురించి చెప్పారు. దానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXXIII** - అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమం
అభ్యర్థన నెం. **XXX** - సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం. **XXXV** - మహిళ, శిశు సంక్షేమం
అభ్యర్థన నెం. **XXXI** - గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం. **XXXIV** - వికలాంగుల సంక్షేమం
అభ్యర్థన నెం. **XXXII** - వెనుకబడిన సంక్షేమం
అభ్యర్థన నెం. **LI** – శాస్త్ర, సాంకేతిక విజ్ఞాం పర్యావరణములు
అభ్యర్థన నెం. **XLVIII** – చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం. **XLIX** – విద్యుచ్ఛక్తి, అభివృద్ధి
అభ్యర్థన నెం. **XLIV** – పెద్దతరహా నీటిపారుదల, మురుగు నీటిపారుదల, వరద నియంత్రణ
అభ్యర్థన నెం. **XLVII** – మధ్య తరహా నీటిపారుదల
అభ్యర్థన నెం. **V** – రెవిన్యూ జిల్లా పరిపాలన
అభ్యర్థన నెం. **VI** – స్టాంపులు, రిజిస్ట్రేషన్
అభ్యర్థన నెం. **XXXVI** – ప్రకృతి వైపరిత్యాల కారణంగా సహాయం
అభ్యర్థన నెం. **LIII** – ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు
అభ్యర్థన నెం. **VIII** – వాణిజ్య పన్నుల నిర్వహణ
అభ్యర్థన నెం. **VII** – ఆబ్కారీ పరిపాలన
అభ్యర్థన నెం. **XXXVII** – మత సంబంధగదేవాదాయముల నిర్వహణ
అభ్యర్థన నెం. **XVI** – ఇంటర్మీడియట్ విద్య
అభ్యర్థన నెం. **XVII** – కళాశాల విద్య
అభ్యర్థన నెం. **XVIII** – ఉన్నత విద్య

అభ్యర్థన నెం. **XX** – క్రీడలు, కళలు, సంస్కృతి

అభ్యర్థన నెం. **XV** – పాఠశాల విద్య

అభ్యర్థన నెం. **XIX** – సాంకేతిక విద్య

అభ్యర్థన నెం. **XII** – హోం శాఖ

అభ్యర్థన నెం. **XIII** – జైళ్ల నిర్వహణ

అభ్యర్థన నెం. **X** – విత్తపాలన

అభ్యర్థన నెం. **III** – న్యాయపాలన

అభ్యర్థన నెం. **XXIV** – ప్రజారోగ్యం

అభ్యర్థన నెం. **XXVI** – పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం. **XXVII** – పురపాలన

అభ్యర్థన నెం. **XLIV** – పంచాయత్ రాజ్

అభ్యర్థన నెం. **XLV** – గ్రామీణాభివృద్ధి

అభ్యర్థన నెం. **XXV** – గృహనిర్మాణం

అభ్యర్థన నెం. **XXI** – వైద్యం, ఆరోగ్యం

అభ్యర్థన నెం. **XXII** – ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం

అభ్యర్థన నెం. **XXIII** – వైద్య విద్య

అభ్యర్థన నెం. **L** – పరిశ్రమలు

అభ్యర్థన నెం. **LVI** –ప్రభుత్వ రంగ సంస్థలు

అభ్యర్థన నెం. **XXIX** – కార్మిక , ఉపాధికల్పన

అభ్యర్థన నెం. **II** – గవర్నరు, మంత్రి మండలి

అభ్యర్థన నెం. **IV** – ఎన్నికలు

అభ్యర్థన నెం. **XI** – ప్రధాన పరిపాలన

అభ్యర్థన నెం. **LV** – ఇనఫర్మేషన్ టెక్నాలజీ

అభ్యర్థన నెం. **I** – రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. **XXVIII** – సమాచారం, ప్రచారం

అభ్యర్థన నెం. **LII** – టూరిజం

MADAM SPEAKER: In accordnce with sub-rule (3) of Rule 133 of Rules of Procedure and Conduct of Business, I shall now put all the outstanding Demands for Grants including Cut-motions to vote.

I shall now put the Cut-motions to Vote.

The question is:

"That Cut-motion Nos. 90 to 849 are before the House."

The Cut-motions were lost.



(PAUSE)

The Cut-motions were lost.

MADAM SPEAKER: Now, I put the Demands for Grants to vote. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.34,39,56,000 under Demand No.XXXIII - Minority Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.597,87,50,000 under Demand No. XXX - Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.313,22,02,000 under Demand No. XXXV - Woman and Child Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 320,85,62,000 under Demand No.XXXI - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 21,76,95,000 under Demand No. XXXIV - Disabled Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.292,74,73,000 under Demand No. XXXII - Backward Clsses Welfare"

"That the Government be granted a sum not exceeding Rs. 365,53,63,000 under Demand No. V - Revenue and District Administration"

"That the Government be granted a sum not exceeding Rs.42,08,001 under Demand No. VI - Stamps and Registration"

"That the Government be granted a sum not exceeding Rs.208,46,15,000 under Demand No. XXXVI - Relief on account of Natural calamities."

"That the Government be granted a sum not exceeding Rs.318,02,28,000 under Dmand No. LIII - Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.184,14,04,000 under Demand No.VIII - Commercial Taxes Administration"

"That the Government be granted a sum not exceeding Rs.99,14,55,000 under Dmand No.VII - Excise Administration"

"That the Government be granted a sum not exceeding Rs.16,39,65,000 under Demand No.XXXVII - Administration of Religious Endowments"

"That the Government be granted a sum not exceeding Rs.4,61,22,000 under Demand No.LI - Science, Technology and Environment"

"That the Government be granted a sum not exceeding Rs.261,47,51,000 under Demand No. XLVIII - Minor Irrigation"

"That the Government be granted a sum not exceeding Rs. 2850,06,01,000 under Demand No.XLIX - Power Development"

"That the Government be granted a sum not exceeding Rs.2815,61,76,000 under Demand No.XLVI - Major Irrigation, Drainage and Flood Control"

"That the Government be granted a sum not exceeding Rs.287,72,84,000 under Demand No. XLVII - Medium Irrigation"

"That the Government be granted a sum not exceeding Rs.249,95,98,000 under Demand No.XVI - Intermediate Education"

"That the Government be granted a sum not exceeding Rs.393,94,79,000 under Demand No.XVII - Collegiate Education"

"That the Government be granted a sum not exceeding Rs.230,11,15,000 under Demand No. XVIII - Higher Eduation"

"That the Government be granted a sum not exceeding Rs.149,20,27,000 under Demand No. XX - Sports, Art and Culture"

"That the Government be granted a sum not exceeding Rs.3112,99,73,000 under Demand No. XV - Shool Education"

"That the Government be granted a sum not exceeding Rs.97,14,10,000 under Demand No.XIX - Technical Education"

"That the Government be granted a sum not exceeding Rs.1228,10,21,000 under Demand No. XII - Home Department"emand No

"That the Government be granted a sum not exceeding Rs.73,26,50,000 under Demand No. XIII - Jails Administration"

"That the Government be granted a sum not exceeding Rs.2812,52,51,000 under Demand No. X - Fiscal Administration"

"That the Government be granted a sum not exceeding Rs.156,06,84,000 under Demand No. III - Administration of Justice"

"That the Government be granted a sum not exceeding Rs.156,89,17,000 under Demand No. XXIV - Public Health"

"That the Government be granted a sum not exceeding Rs.450,07,56,000 under Demand No. XXVI - Urban Development"

"That the Government be granted a sum not exceeding Rs.190,27,05,000 under Demand No. XXVII - Municipal Administration"

"That the Government be granted a sum not exceeding Rs.2007,26,12,000 under Demand No. XLIV - Panchayat Raj"

"That the Government be granted a sum not exceeding Rs.310,65,60,000 under Demand No. XLV - Rural Developlment"

"That the Government be granted a sum not exceeding Rs.523,56,68,000 under Demand No. XXV - Housing"

"That the Government be granted a sum not exceeding Rs.360,70,38,000 under Demand No. XXI - Medical and Health"

"That the Government be granted a sum not exceeding Rs.851,40,26,000 under Demand No. XXII - Primary Health and Family Welfare"

"That the Government be granted a sum not exceeding Rs.259,96,88,000 under Demand No. XXIII - Medical Education"

"That the Government be granted a sum not exceeding Rs.261,93,38,000 under Demand No. L - Industries"

"That the Government be granted a sum not exceeding Rs.64,58,92,000 under Demand No. LVI - Public Enterprises"

"That the Government be granted a sum not exceeding Rs.76,09,11,000 under Demand No. XXIX - Labour and Employment"

"That the Government be granted a sum not exceeding Rs.25,30,39,000 under Demand No. IX - Transport Administration"

"That the Government be granted a sum not exceeding Rs.1549,87,62,000 under Demand No. XIV - Roads, Buildings and Ports"

"That the Government be granted a sum not exceeding Rs.8,87,48,000 under Demand No. II - Governor and Council of Ministers"

That the Government be granted a sum not exceeding Rs.5,86,60,000 under Demand No. IV - Elections"

"That the Government be granted a sum not exceeding Rs.84,32,16,000 under Demand No. XI - General Administration"

"That the Government be granted a sum not exceeding Rs.69,88,43,000 under Demand No. LV - Information Technology and Communications"

"That the Government be granted a sum not exceeding Rs.23,50,13,000 under Demand No. I - State Legislture"

"That the Government be granted a sum not exceeding Rs.59,07,87,000 under Demand No. XXVIII - Information and Publicity"

"That the Government be granted a sum not exceeding Rs.41,78,36,000 under Demand No. LII - Tourism"

(PAUSE)

The Motion was adopted and the Demands were granted.

## 2000 – 2001 సంవత్సరమునకు వ్యయవు అనుబంధ అంచనాలు

MADAM SPEAKER: I request the Minister for Finance to move the Motion for Supplementary Estimates of Expenditure for 2000-01.

SRI Y. RAMAKRISHNUDU : Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.460,22,39,000/- for further expenditure in the year 2000-01 as per the Heads of Demands shown in the Notice, dated 27th March, 2001." (Annexure - 1)

MADAM SPEAKER: Motion moved. Now discussion on the Supplementary Estimates of Expenditure.

మ. 2. 00

డా.ఎం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ డిమాండ్స్‌లో పేజీ నెం .29, ఐటెమ్ నెం .9 క్రింద ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన మొత్తంలో ఆపద్బంధు స్కీములో ఇన్సూరెన్స్‌కు రూ.3.99 కోట్లు అంటే సుమారుగా రూ.4కోట్లు ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలకు వాడవలసిన అమౌంటును ఇన్సూరెన్స్‌కు వాడకూడదు. యాక్సిడెంట్స్ అన్నవి ప్రకృతి వైపరీత్యాలు కాదు కదా, అటువంటపుడు ఎలా ఖర్చు చేశారు? ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం నుంచి 75 శాతం వస్తే దానికి మ్యాచింగ్ గ్రాంటు క్రింద స్టేట్ గవర్నమెంటు 25శాతం ఇస్తుంది. ఒరిస్సాలో 1999 సంవత్సరంలో సైక్లోన్ వచ్చినపుడు రూ.19కోట్లు ఖర్చు పెట్టిన దాని గురించి ఐటెమ్ నెం .17 క్రింద చూపించారు. మన దగ్గర అవసరం వచ్చినపుడు ఖర్చు చేయలేకపోతున్నాం కాని వేరే రాష్ట్రాలకు సంబంధించి మాత్రం ఖర్చు చేయడం జరుగుతోంది. ఆపదలో వున్న వారిని ఆదుకోవడంలో తప్పులేదు. మన రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న వారిని కూడా ఆదులోవాలి. 1999 సంవత్సరంలో మాజిల్లాలో ప్రకృతి వైపరీత్యాల వల్ల బీటిల్‌వైన్ గార్డెన్స్ విపరీతంగా దెబ్బతిన్నాయి. ఈవిషయం గురించి సంబంధిత అధికార యంత్రాంగానికి, మండల రెవెన్యూ ఆఫీసు వాళ్లకు చెప్పాం .

మ. 2.10

మేము బీటిల్ వైన్ గార్డెన్స్ దెబ్బతిన్నాయని, నష్టపరిహారం కావాలని అడిగితే , హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు వచ్చి చూసి రిపోర్ట్ పంపించారు. ఆ రిపోర్టు దాదాపు సంవత్సరం పాటు కలెక్టర్ ఆఫీసులోనే పెట్టుకున్నారు. కానీ సంవత్సరం గడిచింది కాబట్టి యిప్పుడు యివ్వరట. తరువాత, కలెక్టర్ పంపించారు, బాగానే వుంది. రెవిన్యూ రిలీఫ్ కమిషనర్ గారికి వస్తే , ఆయన ' మీ దగ్గర రిలీఫ్ గ్రాంట్స్ వుంటే వాడుకోండి ' అన్నారు. ఫైనాన్స్ సెక్రటరీ గారికి పంపుతే , అంతకుముందు రిలీజ్ చేసిన ఫండ్స్ వాడుకోవడానికి అభ్యంతరం ఏమిటో తెలియదు గాని, అందుకు అంగీకరించలేదు. ఈ రాష్ట్రంలో వుండే ప్రజలను ఆదుకోకుండా , ఇతర రాష్ట్రాల వారిని ఆదుకోవడం కోసం ఎక్సెస్ ఫండ్స్ కొరకు ఫైనాన్స్ సెక్రటరీ ఎట్లా సంతకం పెట్టారు, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్న వారికి సహాయం చేయడం లేదు. కానీ 1999 సంవత్సరంలో లేటయిందని, యివ్వడానికి వీలులేదని అన్న ఫైనాన్స్ సెక్రటరీ , గ్రాంట్స్ లేనప్పుడు ఎక్సెస్‌గ్రాంట్స్ ఎలా యిచ్చారు? కలెక్టర్ గారి దగ్గర నిధులు వున్నప్పుడు, రిలీఫ్ కమిషనర్ వాడుకోమన్నప్పుడు, ఫైనాన్స్ సెక్రటరీకి ఏమిటి సంబంధం? సంవత్సరం దాటిపోయి లేట్ కావడంలో తప్పు ఎవరిది? రెవిన్యూ యంత్రాంగం తప్పు, కలెక్టర్ తప్పు. లేట్ అయినందుకు, రెడ్‌టేపిజానికి బాధ్యులైన వారి మీద చర్య ఎందుకు తీసుకోలేదు? ఇది గుడ్డి ప్రభుత్వమో, మంచి ప్రభుత్వమో అర్థం కాదు. ఈ యంత్రాంగం దగ్గరకు చెప్పులు అరిగేలా తిరగవలసి వుంటుంది. పన్నులు కడుతూ, జీతాలు యిస్తూ, వీరి చుట్టూ తిరగాలి. మినిమం కామన్‌సెన్స్ అయినా లేదు. సంవత్సరం లేటయిందంటే, కారణం జిల్లా యంత్రాంగం రిపోర్ట్ పంపడం లేటయింది. అందుకని ఆపన్నులను ఆదుకోకుండా వుంటారా? వేరే రాష్ట్రంకోసం ఎక్సెస్ గ్రాంట్ ఎందుకు తెచ్చారు? ఈ రాష్ట్రంలోని బాధితులకు ఎక్సెస్ గ్రాంట్ ఎందుకు యివ్వలేదు? అదే విధంగా వేస్ అండ్

మీన్స్ క్రింద వోవర్ డ్రాఫ్ట్ రెగ్యులరైజ్ చేయండని యిచ్చారు. వేస్ అండ్ మీన్స్ వాడుకోవడానికి హక్కు వుంది. అప్పులు తేవడం, పెట్టడం, అప్పుల కోసం వాడుకోవడం అవసరమే. ముద్ద ముద్దకు నీరు త్రాగే అవసరం ఈ ప్రభుత్వానికి వుంది. అప్పులు తెచ్చింది వేస్ అండ్ మీన్స్‌కు, వోవర్ డ్రాఫ్ట్‌కు కడుతున్నారు. ఈ రాష్ట్రం తెచ్చిన అప్పులతో చాలా స్కీమ్స్ వస్తున్నాయి. నాబార్డ్, హడ్కో క్రింద కొన్ని స్కీములు వస్తున్నాయి.

SRI Y.RAMAKRISHNUDU: It is only excess expenditure and that is permitted by the Constitution. We are introducing it. If he has got any slight objection, he can raise. But he should not go into other aspects like debt and other things. Tomorrow anyway, he is likely to speak. I will also answer to his points.

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, తమరు మా రెస్క్యూకి రావాలి. అప్పులు తెచ్చిన తరువాత వస్తున్న ఈ స్కీములకు సంబంధించి కొన్ని తేడాలు వస్తున్నాయి. మేము మాత్రం శాసనసభ్యులము కామా? మేము వేరే రాష్ట్రానికి చెందిన వారమా? మమ్ములను ప్రజలు ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోలేదా? నాబార్డ్ స్కీమ్స్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ స్కీమ్స్, తెలుగుదేశం శాసనసభ్యులుప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో ఒక రకంగా, మేము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో మరొక రకంగా అమలవుతున్నాయి. ఇది వివక్ష కాదా? పన్నులు అన్ని ప్రాంతాల ప్రజలు చెల్లిస్తున్నారు. ప్రతి పౌరుడు పన్ను చెల్లించవలసిందే. ఆపన్నుల నుండే కదా అప్పులు చెల్లించాలి? ఈ విధంగా వివక్ష ఎందుకు చూపుతున్నారు? కాంగ్రెస్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని ప్రజలపై సగం పన్ను మాత్రమే వేయండి. ఇళ్లు వచ్చినా, రోడ్లు వచ్చినా, ఆర్ అండ్ బి పనులు చేపట్టినా, పియంఆర్‌పై పనులు వచ్చినా అర్థం అంటున్నారు. మా నియోజకవర్గాల్లో అర్థ పన్ను, తెలుగుదేశం నియోజకవర్గాల్లో పూర్తి పన్ను వసూలు చేసుకోమనండి. ఈ వివక్షకు సంబంధించి తమరు మా రెస్క్యూకి రావాలి. ఇది న్యాయమా అని అడుగుతున్నాను. శాసనసభ్యుల మధ్య డిస్క్రిమినేషన్ చూపుతున్నారు. టెంపుల్ కమిటీస్ విషయంలో కూడా ఇదే వివక్ష వుంది. కాన్‌స్టిట్యూషన్‌లో ఎక్కడయినా వుందా అని అడుగుతున్నాను. ఒక్క ఓటు ఎక్కువ వచ్చి గెలిచినా ప్రజాప్రతినిధే అవుతాడు. అందుకని ఒక్క ఓటు తేడాతో ఓడిపోయాడు కాబట్టి ఓడిన వ్యక్తికి కూడా భాగం యివ్వమంటారా?ఎఇడిపి ఫండ్స్ విషయంలో కూడా తెలుగుదేశం నియోజకవర్గాల్లో ఖర్చు చేసి , కాంగ్రెస్ నియోజకవర్గాల్లో ఖర్చు చేయకపోవడం అంటే అటువంటి ప్రభుత్వం ప్రజాస్వామిక ప్రభుత్వం కాదు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఇవన్నీ పక్షపాతంతో కూడిన విషయాలు.

SRI Y.RAMAKRISHNUDU: What is the relevance in this? We have got party meeting at 3.00 p.m. But we have no objection to sit. But where is the relevance? We are asking the permission of the House for the excess expenditure. But what is this? There must be some relevance.

డా. యం . వి. మైసూరారెడ్డి: అన్నీ పాస్ చేసుకోండి,వద్దనలేదు.

SRI Y.RAMAKRISHNUDU: Under debt, the Government is entitled to have excess expenditure. After having excess expenditure, we have to come to the House for sanction. Therefore, we have come to the House for sanction. We are requesting that sanction should be given. This is post facto approval. What is this? He is asking so many questions. He is asking about ACDS Programme. He is also discussing some other issues. He is discussing about the Constituency. What is this?

డా. యం . వి. మైసూరారెడ్డి: సమాధానం యివ్వరు, చర్చ జరగనివ్వరు. ఇది ఏమిటండీ? రెండు నిముషాలు వినే ఓపిక లేకపోతే ఎలా?

మేడమ్ స్పీకర్: చైర్‌తో కోఆపరేట్ చేయండి.

డా. యం . వి. మైసూరారెడ్డి: విజన్ 2020 డాక్యుమెంట్ తయారు చేసుకునే వారికి అడిషనల్ గ్రాంట్స్ ఎందుకు?

( ఇంటరప్షన్స్ )

మీ పాండిత్యమే నాయనా, ఇందులో నా పాండిత్యం ఏమీ లేదు. మీరు యిచ్చిన కాగితాలే. గత ఇ25 సంవత్సరాల కాలంలో రెవిన్యూ రిసీట్స్ రు. 12350 కోట్లు కాగా, 1995-96 నుండి 1999-2000 సంవత్సరం వరకు , ఐదు సంవత్సరాల్లో రు. 67 వేల కోట్లు రెవిన్యూ రిసీట్స్ వసూలు చేశారు. 2000-2001 సంవత్సరంలో రు. 19000 కోట్లు వసూలు చేశారు అధ్యక్షా. 25 సంవత్సరాల్లో రు. 12,350 కోట్లు వసూలు చేస్తే ఒక్క సంవత్సరంలో రు. 19,000 కోట్లు వసూలు చేశారు అధ్యక్షా. అభివృద్ధి కార్యక్రమాలు మాత్రం పూజ్యం . అప్పు అందరం కడతాము కాబట్టి తమరు మా రెస్క్యూకి వచ్చి వివక్ష లేకుండా,ఆ మాదిరిగా డైరెక్షన్ యిప్పించవలసిందిగా స్పీకర్ గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మనం మూడు రకాలుగా శాంక్షన్ చేసుకుంటున్నాము. ఒకటి రాబోయే సంవత్సరానికి ఎక్స్‌పెండిచర్. రెండు, గడచిన సంవత్సరంలో ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ వుంటే దాన్ని మన ముందుకు తీసుకురావడం, మూడు, ఖర్చు పెట్టిన తరువాత ర్యాటిఫికేషన్‌కొరకు మనముందుకు తీసుకురావడం . ప్లాన్ చేసుకుంటున్నప్పుడు డీవియేషన్, వేరియేషన్ ఎందుకు వస్తున్నాయి? కొన్నిటిలో వేరియేషన్ తప్పదు. రెండు, మూడు పాయింట్స్ తమ దృష్టికి తీసుకువస్తాను. ఎలక్షన్స్‌కు సంబంధించి రు. 9 కోట్లు ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ అన్నారు. గత సంవత్సర కాలంలో ఎలక్షన్స్ కాలేదు. ఎక్స్‌ట్రా ఎందుకు వచ్చింది? విలేజ్ అండ్ స్మాల్ యిండస్ట్రీస్ విషయంలో ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ వచ్చింది. రు. 12 కోట్లు ఎక్సెస్ వుంది. మైన్స్ అండ్ మినరల్స్‌లో రు. 64 కోట్లు ఎక్కువ కావాలంటున్నారు. మైన్స్ అండ్ మినరల్స్‌కు వున్నట్లుండి ఖర్చు వచ్చిపడదు. ప్లాన్‌లోనే వచ్చి వుండాలి. బడ్జెట్ ప్రపోజల్ చేసుకునేటప్పుడే మనం ఎందుకు చర్చించలేకపోయాము? సడన్‌గా ఈ ఎక్స్‌పెండిచర్ రావడానికి కారణాలు ఏమిటో మంత్రిగారు చెప్పాలి.

మ. 2. 20

గత ఏడెనిమిది సంవత్సరాల్లో ఖర్చు చేసిన ఎక్స్‌పెండిచర్ మా ముందుకు వచ్చింది. అసెంబ్లీలో నేను ఈ యిస్యూ రెయిజ్ చేశాను. 1990 -91 ఎక్స్‌పెండిచర్ ర్యాటిఫై చేయడం కొరకు పబ్లిక్ ఎకౌంట్స్ ద్వారా చేయలేదు కనుక క్లియర్ చేశాము, వస్తాయని అన్నారు. లేటెస్ట్‌గా 96-97 వరకు యిచ్చారు. 1997-98 వి ఎప్పుడు యిస్తారు? 1998-99 వి ఎప్పుడు యిస్తారు? ఇప్పటికన్నా వాటిని తీసుకువస్తే బాగుంటుందని సజెస్ట్ చేస్తున్నాను. కనీసం పది సంవత్సరాల క్రిందవైనా యిప్పుడు తీసుకువచ్చినందుకు సంతోషం . ఇప్పుడైనా మిగతా వాటిని తీసుకువస్తే మంచిది. ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించి పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ మీద భారంవుంటుంది. గవర్నమెంట్ మీద వుంటుంది ఆఫీసర్స్ ఫైల్స్ మాయం చేసి ఎక్కడో పోయిందని చెబుతారనే అభిప్రాయం పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీకి రాదని ఎస్యూరెన్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. మిగతావి వెంటనే తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ గ్రాంట్స్‌కు సంబంధించి గతంలో ఖర్చు చేసిన దానికి ర్యాటిఫికేషన్ కొరకు మాముందుకు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వానికి నేను తెలియజేసేది ఏమంటే , సరియగు అంచనాలు లేకుండా, తరువాత సప్లిమెంటరీస్ అంటున్నారు. కొన్ని అంచనాలు తగ్గించి ఖర్చు చేస్తున్నారు. కొన్ని అంచనాలకు మించి ఖర్చు చేస్తున్నారు. అంచనాలకు సంబంధించి సరియగు ప్లాన్ లేకుండా వుంటోంది. ఈ విషయం ఆలోచించకపోవడం దురదృష్టకరం . ఇప్పుడు

మైసూరారెడ్డిగారు చెప్పినట్లుగా మీరు ఖర్చు చేసేటప్పుడు మమ్ములను కూడా పరిగణనలోకి తీసుకోండి. లేనట్లయితే రాజ్యాంగాన్ని మీకు మీరుగా అవహేళన చేసినట్లు అవుతుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒకసారి బడ్జెట్ ఎస్టిమేట్ చేసిన తరువాత , బడ్జెట్ శాసనసభలో ప్రవేశపెట్టిన తరువాత, శాంక్షన్స్ తీసుకోవడం జరుగుతుంది. శాంక్షన్స్ తరువాత ఎస్టిమేట్స్, ఎస్టిమేట్స్ రెండు రకాలుగా వుంటాయి. శాంక్షన్ తరువాత ప్రయారిటీస్‌ను బట్టి ఎక్కువ, తక్కువ ఖర్చు జరుగుతుంది. అది కూడా పర్మిట్ అవుతుంది. ఎప్పుడయినా ప్రయారిటీస్ మారినప్పుడు , రిఅప్రాప్రియేషన్ చేసినప్పుడు , ఇటువంటి పరిస్థితుల్లో మనకు ప్రొవిజన్స్ వున్నాయి. రాజ్యాంగంలో ప్రొవిజన్స్ పెట్టడం జరిగింది. బడ్జెట్ మ్యాన్యువల్‌లో కూడా వుంది. ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ వర్కవుట్ కావడానికి అవకాశం వుంది. ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ గాని, సప్లిమెంటరీ గ్రాంట్స్ గాని పిఏసికి వెడతాయి. ఎజి ఆడిట్, ఆ తరువాత పిఏసికి, అక్కడి నుండి రావడం కొంత లేటవుతుంది. పిఏసి శాసనసభ కమిటీ. పియుసిలో కూడా ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ గురించి రీజనబుల్ అవునా కాదా అనేది ఎగ్జామిన్ చేస్తారు. వారు కన్విన్స్ అవుతే గవర్నమెంట్‌కు రిపోర్టు పంపుతారు. ఇంత ప్రొసీజర్ జరిగిన తరువాత అది ఎట్లా, ఇది ఎట్లా అంటే ఎట్లా? పిఏసిలో గవర్నమెంట్ తరఫున ఎక్స్‌ప్లెయిన్ చేస్తారు. వారు శాటిస్‌ఫై అయిన తరువాతే మన దగ్గరకు వస్తుంది. We are questioning the recommendations made by our Committes.

ఇదంతా రొటీన్ ప్రొసీజర్‌లో జరిగేదే. ఎస్టిమేట్స్‌లో ఇంత తేడా ఎందుకు వుంటుందంటే , ఎస్టిమేట్స్ మారడమే కాకుండా ఫైనాన్షియల్ యియర్‌లో గవర్నమెంట్ ప్రయారిటీస్ మారుతూ వుంటాయి. వాటిని ఆల్టర్ చేసుకోవడానికి, రిఅప్రాప్రియేట్ చేసుకోవడానికి అవకాశం వుంది. ఎక్కువ డిస్కస్ చేయవలసిన అవసరం లేదు.

MADAM SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs.460,22,39,000/- for further expenditure in the year 2000-2001 as per the Heads of Demands shown in the Notice, dated 27th March, 2001."

(PAUSE)

The motion was adopted and the Supplementary Estimates of expenditure for 2000-2001 were granted.

## 1990 – 91 నుండి 1996 –97 సంవత్సరాలకు అధిక వ్యయపు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SRI Y.RAMAKRISHNUDU, Minister for Finance: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.14,61,47,563/- for the excess expenditure in the year 1990-91 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.101,25,49,794/- for the excess expenditure in the year 1991-92 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.72,34,37,730/- for the excess expenditure in the year 1992-93 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.180,69,88,197/- for the excess expenditure in the year 1993-94 as per the Heads of Demands shown in the Notice dated14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.389,93,17,434/- for the excess expenditure in the year 1994-95 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.236,23,06,862/- for the excess expenditure in the year 1995-96 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.290,99,10,090/- for the excess expenditure in the year 1996-97 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001."(Annexure-2)

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.14,61,47,563/- for the excess expenditure in the year 1990-91 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.101,25,49,794/- for the excess expenditure in the year 1991-92 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.72,34,37,730/- for the excess expenditure in the year 1992-93 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.180,69,88,197/- for the excess expenditure in the year 1993-94 as per the Heads of Demands shown in the Notice dated14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.389,93,17,434/- for the excess expenditure in the year 1994-95 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.236,23,06,862/- for the excess expenditure in the year 1995-96 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001.

"That the Government be granted a sum not exceeding Rs.290,99,10,090/- for the excess expenditure in the year 1996-97 as per the Heads of Demands shown in the Notice dated 14-2-2001."

(PAUSE)

The motions were adopted and the Demands for Grants for excess expenditure for the years 1990-91, 1991-92, 1992-93, 1993-94, 1994-95, 1995-96 and 1996-97 were granted.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 2.31 p.m. to meet again at 8.30 A.M.on Saturday, the 31st of March, 2001.)